తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

21 Glorious years

epaper.vaartha.com WWW.VAARTHA.COM హైదరాబాద్ సిటీ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

10-8-2017 గురువారం సంపుటి :23 సంచిక : 190 పేజీలు :12 వెల : 5.00





నీటి పారుదల శాఖ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము

శ్రీరాం సాగర్‌కు పునరుజ్జీవం 16 లక్షల ఎకరాలకు పచ్చని పంటల వరం

తెలంగాణ వర ప్రదాయిని అయిన శ్రీరాం సాగర్ ప్రాజెక్టును గత పాలకులు వట్టిపోయేలా చేశారు. చివరి ఆయకట్టు దాకా నీరందిన చరిత్ర లేనే లేదు. పంట పండింది లేదు. కడుపు నిండింది లేదు. ప్రాజెక్టు ఉండీ లేని సమానమైంది. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు దార్శనికతతో భవిష్యత్ అవసరాలు తీర్చే విధంగా శ్రీరాంసాగర్ కు తిరిగి పునరుజ్జీవనం ఇచ్చే సృజనాత్మక పథకానికి ఆకృతినిచ్చారు.

గౌరవ ముఖ్యమంత్రి

శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు

గారి చేతుల మీదుగా లక్షలాది మంది రైతుల ఆనందోత్సాహాల నడుమ...

నేడే శ్రీరాం సాగర్ ప్రాజెక్టు పునరుజ్జీవ పథకం శంఖుస్థాపన

స్థలం: ఎస్.ఆర్.ఎస్.పి., పోచంపాడు గ్రామం, నిజామాబాద్ జిల్లా

తేది: 10 ఆగస్టు 2017, **సమయం:** ఉదయం 11 గంటలు,

బహిరంగ సభ: మధ్యాహ్నం 12 గంటలు

గోదావరి, కృష్ణా పరీవాహక ప్రాంతంలో ప్రతీ నీటి బొట్టును ఒడిసిపట్టి తెలంగాణ నేలను తడిపేలా ప్రభుత్వం అనేక ప్రాజెక్టులను నిర్మిస్తున్నది. గత పాలకులు తెలంగాణను వంచిస్తూ లోపభూయిష్టంగా చేసిన డిజైన్లను మార్చి తెలంగాణ అవసరాలకు తగినట్టు రీ డిజైన్ చేసిండు మన ముఖ్యమంత్రి కేసీఆర్.

ఎస్.ఆర్.ఎస్.పి. పునరుజ్జీవన పథకం

- ప్రధాన గోదావరిలో ఎగువ రాష్ట్రమైన మహారాష్ట్ర నుంచి ఒక్క చుక్క నీరు రాకున్నా సరే.. శ్రీరాం సాగర్ ప్రాజెక్టు, కాలువలు నిత్యం జలకళ ఉట్టిపడేలా రూ.2వేల కోట్లతో ఎస్.ఆర్.ఎస్.పి. పునరుజ్జీవం పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.
- ప్రాణహిత ద్వారా గోదావరికి వచ్చి చేరుతున్న నీటిని మేడిగడ్డ నుంచి తోడి రివర్స్ పంపింగ్ ద్వారా శ్రీరాం సాగర్ ప్రాజెక్టులోకి మళ్లిస్తారు. మేడిగడ్డ నుంచి గోదావరి నీటిని ఎల్లంపల్లి, ఎస్.ఆర్.ఎస్.పి. వరద కాలువ, మిడ్ మానేరు, లోయర్ మానేరుకు తరలిస్తారు.
- వరదకాలువను జలాశయంగా మారుస్తారు. అన్ని కాలువల ప్రవాహ సామర్థ్యాన్ని పెంచుతారు. ఎస్.ఆర్.ఎస్.పి. కాలువల్లో నిరంతరం నీరు పారేలా, అన్ని చెరువులను నింపేలా పథకం.

తీరుతున్నది మన రైతుల నీటి కల - తెలంగాణ నేలంతా ఇక అపూర్వ జలకళ

ఏడు జిల్లాలకు వర ప్రదాయిని

కాళేశ్వరం ఎత్తిపోతల పథకం: పాత కరీంనగర్, వరంగల్,మెదక్, నల్గొండ, నిజామాబాద్, ఆదిలాబాద్, రంగారెడ్డి జిల్లాల్లోని 18 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడంతో పాటు... శ్రీరాంసాగర్, నిజాంసాగర్, సింగూరు జలాశయాల కింద ఉన్న మరో 18 లక్షల ఎకరాలను స్థిరీకరించడం... దారి పొడుగున ఉన్న వందలాది గ్రామాలకు , హైదరాబాద్ నగరానికి మంచినీరు అందించే బృహత్తర ప్రాజెక్టు కాళేశ్వరం ఎత్తిపోతల పథకం. వచ్చే ఏడాది నుంచే కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి పంట పొలాలకు గోదావరి నీరు అందుతుంది.

వలసలు ఆపే కల్పతరువు

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలు: మహబూబ్ నగర్, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల్లోని 12.30 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే పథకం.

శరవేగంగా పూర్తవుతున్న

ఆన్ గోయింగ్ ప్రాజెక్టులు : పాలమూరు జిల్లాలోని కల్వకుర్తి, బీమా, నెట్టెంపాడు, కోయిల్ సాగర్ ఎత్తిపోతల పథకాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి శరవేగంగా పూర్తి చేయడం వల్ల 8లక్షల ఎకరాలకు సాగునీరు అందించే వెసులుబాటు కలిగింది.

నల్గొండ ఫ్లోరైడ్ బాధలు తీర్చి బతుకునిచ్చే

డిండి ఎత్తిపోతలు: పాత నల్గొండ జిల్లాలోని ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలైన దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాల్లో 3.41 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే ప్రాజెక్టు.

ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేసే

సీతారామ ప్రాజెక్టు : పాత ఖమ్మం జిల్లాలో 3.87 లక్షల ఎకరాలకు కొత్త ఆయకట్టుకు, 6.44 లక్షల ఎకరాల స్థిరీకరణకు ఉద్దేశించిన పథకం.

ఆదిలాబాద్ పొలాలకు ప్రాణం పోసే

ప్రాణహిత ఎత్తిపోతల పథకం : ఆదిలాబాద్ జిల్లాలో రెండు లక్షల ఎకరాలకు ప్రాణహిత నది నుంచి సాగునీరు అందించే పథకం

తుపాకుల గూడెం బ్యారేజితో

దేవాదులకు నిరంతర నీరు: గోదావరి నదిపై తుపాకుల గూడెం వద్ద బ్యారేజి నిర్మించడం వల్ల దేవాదుల ఎత్తిపోతల పథకం పరిధిలోని ఉమ్మడి వరంగల్ జిల్లాలో 6.5 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు

పాలేరు బతుకులు పండించే

భక్త రామదాసు ఎత్తిపోతల పథకం : రికార్డు స్థాయిలో 11 నెలల్లోనే పూర్తయి కరువు పీడిత పాలేరు నియోజకవర్గంలో 59వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్న పథకం.

మిషన్ కాకతీయతో

మారిన పల్లె వాతావరణం

సమైక్య పాలనలో శిథిలమైన 46వేల చెరువులను పునరుద్ధరించే కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా జోరుగా సాగుతున్నది. చెరువుల్లో నీటి నిల్వ సామర్థ్యం పెరగడంతో రాష్ట్ర వ్యాప్తంగా భూగర్భజలమట్టం పెరిగింది. పూడిక మట్టి పోసుకోవడంతో పొలాల్లో భూసారం పెరిగింది. చెరువుల్లో జలకళ ఉట్టి పడడంతో పల్లెల వాతావరణమే మారిపోయింది. చేపల పెంపకానికీ ఉపయోగపడింది. రెండు దశల్లో అమలు అయిన మిషన్ కాకతీయ ఫలితంగా గత ఖరీఫ్, రబీ పంట కాలంలో రికార్డు స్థాయిలో చెరువుల కింద 15 లక్షల ఎకరాలకు సాగు నీరు అందింది.



గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారితో నీటి పారుదల శాఖామాత్యులు, శ్రీ టి.హరీష్‌రావు గారు

సాగునీటి రంగంలో మూడేళ్లలో సాధించిన మరిన్ని విజయాలు

- ఎస్.ఆర్.ఎస్.పి. స్టేజ్ 2 పనులు పూర్తి చేయడం ద్వారా 4 లక్షల ఎకరాలకు సాగునీరు
- నాగార్జున సాగర్ లో లెవల్ కెనాల్ పనులు పూర్తి చేయడం ద్వారా 50 వేల ఎకరాలకు సాగునీరు
- ఉదయ సముద్రం పనులు పూర్తి చేయడంతో లక్ష ఎకరాలకు సాగునీరు
- దేవాదుల ప్రాజెక్టు పెండింగ్ పనులు పూర్తి చేయడం ద్వారా లక్షా 50 వేల ఎకరాలకు సాగునీరు
- శ్రీపాద సాగర్-ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయడం ద్వారా 1.78 లక్షల ఎకరాలకు కొత్తగా సాగునీరు
- కడెం పథకం కింద 30వేల ఎకరాలు, మంథని ఎత్తిపోతల పథకం కింద 7వేల ఎకరాలు స్థిరీకరణ.
- లోయర్ పెన్ గంగ ద్వారా 37వేల ఎకరాలకు, చనాఖా-కొరాట బ్యారేజి నిర్మాణం ద్వారా 13,500 ఎకరాలకు సాగునీరు
- సింగూరు ప్రాజెక్టు కాల్వల నిర్మాణం ద్వారా 40వేల ఎకరాలకు సాగునీరు
- మధ్య తరహా నీటి పారుదల ప్రాజెక్టులైన నీల్వాయి, ర్యాలి వాగు, గొల్లవాగు, పెద్ద వాగు, కొమురంభీమ్, మత్తడి వాగు, గడ్డెన్న-సుద్దవాగు, కిన్నెరసాని కెనాల్, పాలెం వాగు, నిర్మాణాలు శరవేగంగా పూర్తి చేయడం ద్వారా దాదాపు లక్షా 50వేల ఎకరాలకు సాగునీరు అందే పరిస్థితులు ఏర్పడినాయి.

కోటికి పైగా ఎకరాలకు నిరంతరం సాగునీరు-ఇక ఏ రైతు కంట పొంగదు కన్నీరు



బుధవారం రాష్ట్రపతి భవన్‌లో నిర్వహించిన 'ఎట్ హోం' కార్యక్రమంలో పలువురు స్వాతంత్ర్యయోధులతో రాష్ట్రపతి కోవింద్

ఇ-పాలనతో ముందడుగు

ఈ దిశగా కేంద్రం అడుగులు

రిపోర్టును సమర్పించాం: యుఐడిఎఐ ఛైర్మన్ జెఎస్

కోనేటి రంగయ్య / హైదరాబాద్

అనేక దేశాల్లో అమలు జరుగుతున్న ఇ- పాలన ఆయా దేశాల ప్రగతికి ఎంతో దోహదం చేస్తున్నదని కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన యుఐడిఎఐ ఛైర్మన్ జె సత్యనారాయణ (జెఎస్) పేర్కొన్నారు. మనదేశంలోనూ ఇ- పాలన సమర్థంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక కమిటీని నియమించిందని, తనతోపాటు 30 మంది నిపుణులు చేసిన కసరత్తు పూర్తి అయిందని ఆయన వివరించారు. ఈ రిపోర్టును తాము కేంద్ర ప్రభుత్వ ఐటి కార్యదర్శికి సమర్పించామన్నారు. ప్రజలకు సత్వర సేవలందించే ఇ- పాలన విషయంలో 2016 నాటికి మన దేశం కేవలం 0.4637 ఇండెక్స్‌ను కలిగి ఉందని ఇది ఇతర ప్రపంచ దేశాలతో పరిశీలిస్తే ఎంతో ఎంతో తక్కువని కొన్ని దేశాలు పది పాయింట్ల ఇండెక్స్‌తో ఎంతో ప్రగతి సాధించాయని సత్యనారాయణ సచివాలయంలో 'వార్త'తో మాట్లాడుతూ తెలిపారు. కేంద్రం కూడా తమ రిపోర్టును నోటిఫై చేసిందని, దీనిపై దేశ వ్యాప్తంగా నిపుణుల అభిప్రాయాలను ఆహ్వానించి, 45 రోజుల వరకు అవకాశం ఇస్తుందన్నారు. వచ్చిన సలహాలు, సూచనలను కూడా క్రోఢీకరించి ఈ రిపోర్టును కేంద్రం అమలు చేస్తుందని ఆయన వెల్లడించారు. సింగపూరు, కెనడా, అమెరికా, ఆస్ట్రేలియా తదితర దేశాల్లో అమలు జరుగుతున్న ఇ-పాలనా తీరుతెన్నులను ప్రగతికి అవి ఎలా ఉపయోగపడుతున్నాయో సమగ్రంగా పరిశీలించి తాము ఈరిపోర్టులను రూపొందించామని యూనిక్యూ ఇడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా (యుఐడిఎఐ) ఛైర్మన్ సత్యనారాయణ వివరించారు.

ఆధునిక యుగంలో అంతా ఇ-పాలన దిశగా అంతర్జాతీయంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయి. ఈ మేరకు గ్లోబల్ సగటు ఇండెక్స్ పదిఉండగా భారత దేశం 2003 సంవత్సరంలో కేవలం 0.3730 ఉండటంవిశేషం. టెక్నాలజీలో భారీ మార్పులు జరుగుతున్నప్పటికీ మన దేశంలో 2016 వరకు కూడా ఈ ఇండెక్స్‌లో సాధించిన ప్రగతి అంతంత మాత్రమే. అంటే గ్లోబర్ సగటు పది శాతం ఇండెక్స్‌పాయింట్స్ ఉండగా భారత్ 0.4637 కే పరిమితం కావడం గమనార్హం. దీంతో ఇండియా కూడా ఇ-పాలనలో మరింత ముందుకు వెళ్లాలని భావించి కేంద్ర ప్రభుత్వం సత్యనారాయణ ఛైర్మన్‌గా ప్రత్యేక కమిటీని నియమించింది.



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారుగా ఉన్న సత్యనారాయణ ఈ రాష్ట్రంలో అమలు జరుగుతున్న ఇ-ప్రగతి కార్యక్రమాలకు సంబంధించిన ఇస్తున్న సలహాలు, సూచనలు పరిగణలోకి తీసుకున్న కేంద్రం ఆయనకు ఈ బాధ్యతలు అప్పగించింది.ఎపిలో ఇప్పటికే పేపర్‌లెస్ ఫైళ్ల విధానం ఎక్కువ శాతం అమలు జరుగుతున్నది. రాజధాని ని విజయవాడకు తరలించిన తర్వాత ఎపిలో ఈ విధానాన్ని మరింత వేగంగా అమలు చేశారు. తాము అందించిన రిపోర్టును కేంద్రం అమలు చేస్తే ఎన్నో సత్ఫలితాలు సాధించవచ్చని ఆయన వివరించారు. డూప్లికేషన్స్ తగ్గిపోతాయన్నారు, కేంద్ర ప్ర భుత్వంలోని అన్ని శాఖలకు తోడు అన్ని రాష్ట్రాలు కీలకమైన ప్రభుత్వ రంగ సంస్థలు ఇ-పాలనను అమలు చేయవచ్చని ఆయన అన్నారు. ప్రధానంగా ఎనిమిది రిఫరెన్స్ మోడల్స్‌ను తమ కమిటీ సిఫారసు చేసిందన్నారు.

నవ భారతం

≫ కదిలారో, ఆ స్ఫూర్తిని మళ్లీ కొనసాగించాల్సిన తరుణం ఆసన్నమైందని వ్యాఖ్యానించారు మోడీ.

తీర్మానం ఆమోదం :

క్విట్ ఇండియా మూమెంట్ 75వ వార్షికోత్సవం సందర్భంగా నాడు లక్షలాది మంది భారతీయుల వీరోచిత పోరాటాన్ని త్యాగాలను బుధవారం రాజ్యసభ గుర్తు చేసుకుంది. క్విట్ ఇండియా పోరాట స్ఫూర్తితో స్వీయ ఆధార, లౌకిక, ప్రజాస్వామ్య భారత దేశాన్ని మరింత మహోన్నతంగా నిర్మించేందుకు ఏకబిగిన కృషి చేస్తామంటూ ప్రతిజ్ఞ చేస్తూ ఈ మేరకు పౌరుల్ని సైతం భాగస్వాములను చేయాలని తీర్మానాన్ని ఆమోదించింది. ఈ సందర్భంగా రాజ్యసభ ఛైర్మన్, ఉపరాష్ట్రపతి హమీద్ అన్సారీ మాట్లాడుతూ, మహాత్మాగాంధీ 75ఏళ్ల క్రితం బ్రిటీష్ వారిని ఈ దేశంనుంచి వెళ్లగొట్టేలా ప్రారంభించిన క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో 'డూ ఆర్ డై' నినాదం నేటికీ స్ఫూర్తిగా నిలుస్తోందని అన్నారు. నాడు బ్రిటీష్ ప్రభుత్వాన్ని కూకటి వేళ్లతో పెకలించేందుకు ఎన్ని అవాంతరాలు సృష్టించినా విద్యార్థులు, కార్మికులు, ప్రజలు ప్రభుత్వంపై పోరాడిన అహింసా విధానం నేటికీ ఈ సమాజానికి అనుసరణీయమని అన్నారు. ఇప్పటికే నవభారత నిర్మాణానికి లోక్‌సభ ఆమోదించిన తీర్మానాన్ని రాజ్యసభ ఆమోదించాలని కోరారు. తదుపరి సభ ఈ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదిస్తున్నట్లు ప్రకటించారు.

వారం - వర్జ్యం

10-8-2017 గురువారం

హేవళంబి నామ సంవత్సరం దక్షిణాయనం
శ్రావణమాసం కృష్ణపక్షం
తదియ రా. 11.34
పూర్వాభాద్ర పూర్తి
రా. మ. 1.30-3.00
దు. ఉ. 9.59-10.50
వ. మ. 12.19-1.58

ఎస్సారెస్పీ గెస్ట్‌హౌజ్‌లో సిఎం కెసిఆర్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు9: ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు గెస్ట్‌హౌజ్‌కు బుధవారం సాయంత్రం చేరుకుని అక్కడే బస చేశారు. ముఖ్యమంత్రికి మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి వేణుగోపాలాచారి తదితరులు స్వాగతం పలికారు. గురువారం ఉదయం పోచంపాడులో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పునరుజ్జీవ పథకం, ఆధునీకరణ పనులకు సిఎం కెసిఆర్ శంకుస్థాపన చేస్తారు.ఆ తర్వాత అక్కడే జరిగే భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడారు.

పాయింట్లు ఇలా..

≫ వాడుకోవచ్చు. అయితే జరిమానా పాయింట్లపై వాహన దారుల్లో వున్న అయోమయానికి సిటీ ట్రాఫిక్ చీఫ్ డాక్టర్ రవీందర్ తెరదించారు. దీనిపై ఆయన ప్రభాత వార్తతో మాట్లాడుతూ వాహనదారులు కచ్చితంగా నియమాలను పాటించిన పక్షంలో ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. హెల్మెట్లు లేకుండా వెళ్లే ద్విచక్ర వాహనదారులు ఒకసారి పట్టుబడితే ఆరోజుకు ఒకసారి మాత్రమే జరిమానా విధిస్తామని, ఇదే సమయంలో ఒక జరిమానా పాయింట్ మాత్రమే నమోదు చేస్తామని ఆయన తెలిపారు. హెల్మెట్ లేకుండా ఒక చోట కెమెరాలో చిక్కి లేదా పోలీసులకు పట్టుబడి జరిమానాకు గురైన తరువాత మరో చోట కెమెరాకు దొరికిపోయినా, ఇతర చోట్ల ట్రాఫిక్ సిబ్బంది పట్టుకున్నా అంతకు ముందు విధించిన జరిమానా చలాన్‌ను చూపిస్తే సరిపోతుందని ఆయన తెలిపారు. సీటు బెల్టు విషయంలోనూ ఇదే నిబంధన వర్తిస్తుందని ఆయన వివరించారు.

అయితే నూతన నిబంధనలు అమల్లోకి వచ్చిన తరువాత ద్విచక్ర వాహనదారుల్లో హెల్మెట్ల వాడకం 90 శాతం వరకు పెరిగిందని, సీటు బెల్టుల వాడకం కూడా చాలా వరకు పెరిగిందని, ఇవన్నీ వాహనదారులకు మేలు చేసేవేనని ఆయన తెలిపారు. దీంతోపాటు ఇతర తప్పిదాల విషయంలోనూ ప్రతి రోజు ఒకసారి మాత్రమే జరిమానా పాయింట్లు విధిస్తామని, అయితే ఒకే వ్యక్తి ఒకేరోజు పలుమార్లు పలురకాల తప్పులు చేసిన పక్షంలో అతనినుంచి జరిమానాను వసూలు చేస్తామని ఆయన వెల్లడించారు.

కాగా పోలీసు, రవాణా శాఖ ఎంపిక చేసిన 17 తప్పిదాలలో రాంగ్‌సైడ్ పార్కింగ్, ఓవర్ లోడింగ్, రోడ్డు పక్కన అనధికారికంగా నిలిపే వాహనాల విషయంలో కేవలం జరిమానాలు మాత్రమే వసూలు చేయాలని, ఈ తరహా తప్పిదాలకు పాల్పడే వాహనదారులకు జరిమానా పాయింట్లు విధించరాదని రవాణా శాఖ తాజాగా నిర్ణయించింది. దీంతో పాటు జీబ్రాలైన్ క్రాసింగ్, బీమా, కాలుష్య నివారణ, పరిమితికి మించి కొంత మేర వేగంతో వెళ్లే వాహనాలకు కూడా జరిమానాల వసూళ్లకే పరిమితంచేసి, జరిమానా పాయింట్ల నుంచి మినహాయింపు ఇవ్వాలని రవాణాశాఖ నిర్ణయించింది. సవరించిన తప్పిదాల విషయంలోఇప్పటికే జరిమానా పాయింట్లు పడ్డ వాహనదారులకు వాటిని తొలగించాలని కూడా రవాణాశాఖ నిర్ణయించింది. ఇదే సమయంలో ఆటోవాలాలు ముందరి భాగంలో ప్యాసింజర్లను కూర్చోపెట్టడం, సరుకు రవాణా వాహనంలో అనధికారికంగా ప్యాసింజర్లను తరలించడం, మితిమీరిన వేగంతో వెళ్లే వాహనాలు, సెల్‌ఫోన్లు మాట్లాడుతూ వాహనాలు నడపడం, ప్రమాదకరంగావెళ్లడం, సిగ్నల్ జంప్ చేయడం, లేన్ క్రాస్ చేయడం, మద్యం తాగి వాహనాలు నడిపే అన్ని రకాల వాహనదారులు, రేసింగ్‌లకు పాల్పడే వారు పాడైన వాహనాలు నడపడం, రోడ్‌సేఫ్టీ నిబంధనలను ఉల్లంఘించడం, ఎలాంటి పత్రాలు లేని వాహనాలు, ప్రజలకు ఇబ్బంది కలిగించే వాహనాలు, చోరీ కేసుల్లో వుండే వాహనాలను నడిపే వారి విషయంలో కఠినంగా వుండాలని రవాణా శాఖ నిర్ణయించింది.

ఉప రాష్ట్రపతి పదవికి వన్నె తెచ్చేలా పనిచేస్తా

రాజ్యసభలో అర్థవంతమైన చర్చ జరిగేలా సభను నడిపిస్తా: వెంకయ్య నాయుడు



హైదరాబాద్, ఆగష్టు 9 ప్రభాతవార్త: ఉప రాష్ట్రపతి పదవికి వన్నె తెచ్చెలా పనిచేస్తానని..రాజ్యసభలో అర్థవంతమైన చర్చ జరిగేలా సభను నడిపిస్తానని..దీనికోసం సర్వేపల్లి రాధకృష్ణన్, హిదయతుల్లా, జాకీర్ హుస్సేన్‌లు సభను నడిపిన తీరును అధ్యయనం చేస్తున్నట్లు ఉప రాష్ట్రపతిగా ఎన్నికైన ముప్పవరపు వెంకయ్యనాయుడు తెలిపారు. ఉపరాష్ట్రపతి పదవి చేపడుతున్నందున ఇకనుంచి తానురాజకీయాలకు దూరంగ ఉంటానని, ఇక తాను రాజకీయాల గురించి మాట్లాడకూడదని ఆయన పేర్కొన్నారు. అయితే ఉపరాష్ట్రపతి పదవిలో ఉన్నా ప్రజల అభివృద్ధి, దేశానికి అవసరమైన విషయాల్లో మాట్లాకూడదని రాజ్యాంగంలో ఎక్కడా లేదన్నారు. హైదరాబాద్ సోమాజీగూడలోని ఒక హోటల్‌లో బుధవారం ఉదయం పత్రికా ప్రతినిధులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు విలేకరులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఉప రాష్ట్రపతి ప్రమాణ స్వీకారానికి ముందు ఇదే తన చివరి పాత్రికేయ సమావేశమని చెప్పారు. ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా తనను ప్రతిపాదించగానే ఉద్వేగానికి గురయ్యాననీ..20 ఏళ్లుగా ఎంపీగా పనిచేసిన వ్యక్తి ఉప రాష్ట్రపతి కావడం దేశ చరిత్రలో ఇదే తొలిసారి అని ఆయన వ్యాఖ్యానించారు. ఇకపై పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉండాలంటే బాధగా ఉందన్నారు. ఇకపై రాజకీయాలు మాట్లాడనని..ప్రజా జీవితంలో దేశానికి అవసరమైన విషయాలపైనే మాట్లాడుతానని స్పష్టం చేశారు. దేశాభివృద్దే అజెండాగా ఉంటామని, తాను ఇప్పటి వరకు దేశంలోని 623 జిల్లాల్లో పర్యటించాలని ఆయన పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల్లోని అన్ని జిల్లాల్లో కనీసం 20 సార్లు అయినా పర్యటించానని, రాజకీయ నేతలు ప్రజల్లో ఉంటేనే రాణిస్తారని వెంకయ్యనాయుడు వెల్లడించారు.

ప్రజాసంక్షేమం కోసం ఉపరాష్ట్రపతి హోదాలోనూ పనిచేసే అంశంపై అవగాహన కుదుర్చుకంటానని వెంకయ్యనాయుడు చెప్పారు. ఇందుకు రాజ్యాంగ నియామకాలను, నిబంధనలను అధ్యయనం చేస్తున్నట్లు తెలిపారు ఏపదవిలో ఉన్నా అభివృద్దే ఏజెండాగా పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు. దేశానికి సాతంత్ర్యం వచ్చి 60ఏళ్లు గడుస్తున్నా దేశంలో ఇంకా పేదరికం, నిరక్షరాస్యత, కుల, మహిళా వివక్ష, పర్యావరణ నష్టం తదితర సమస్యలు ఉండటం బాధకలిగిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయంగా పెంచి పెద్దచేసిన తల్లిలాంటి పార్టీని వదిలిపెట్టాల్సి రావటం, బిజెపి కేంద్ర కార్యాలయానికి దూరమవుతున్నానన్న బాధ కలిగిందన్నారు. ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించాక అరగంటలోనే పార్టీ పదవులకు రాజీనామా చేశానని, కేంద్రమంత్రి పదవికి మాత్రం రాజీనామా చేసే విషయంలో ఓటే వేశాకే మంత్రి పదవికి రాజీనామా చేయాలని పార్టీ అధ్యక్షులు అమిత్‌షా సూచించినందుకే కొద్దిరోజులు ఆగానని చెప్పారు. ఏదిఏమైనా ఉపరాష్ట్రపతిగా తన ఎంపిక పార్టీకి నష్టమే అయినా దేశానికి, వ్యవస్థకు న్యాయం చేస్తుందని వెంకయ్యనాయుడు వ్యాఖ్యానించారు. రాష్ట్రపతి అభ్యర్థిగా వెంకయ్యనాయుడు కానీ, సుష్మాస్వరాజ్‌నైనా నిలబెడితే బేషరతుగా మద్దతిస్తామని శరద్‌పవార్, మమతాబెనర్జీ ప్రకటించినా రాష్ట్రపతి అభ్యర్థు పేరు ముందే ప్రకటించలేదన్నారు. రాష్ట్రపతి అభ్యర్థి పేరు ముందేచెబితే ప్రతిపక్షాలతో చర్చించాల్సిన అవసరం ఏముంటుందని, అందుకు ఎన్డీఏ రాష్ట్రపతి అభ్యర్థి పేరు ముందుకు ప్రకటించలేదని ఆయన గుర్తుచేశారు. ఉపరాష్ట్రపతిగా, రాజ్యసభ ఛైర్మన్‌గా, సభాపతిగా ప్రతిపక్షాలకు మాట్లాడే అవకాశమిస్తూ..అధికారపక్షానికి అనువైన వాతావరణం కలిగిస్తానని చెప్పారు. అయితే సభా నిర్వహణలో సూచనలు, సలహాలు మాత్రమే ఇస్తానని ఏది మాట్లాడాలో రాజకీయపక్షాల ఇష్టానికే వదిలేస్తానని స్పష్టం చేశారు. తన ఉన్నతితో మీడియా కూడా భాగస్వామినేని, తన 45 ఏళ్ల రాజకీయ జీవితంలో విలేకరులు, మీడియా ఉన్నతిలో భాగస్వాములయ్యారని వెంకయ్య కృతజ్ఞతలు తెలిపారు. తన రాజకీయ జీవితంలో కేవలం నాదేండ్ల భాస్కర్‌రావును మాత్రమే పూర్తిగా దూరం పెట్టానని చెప్పారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల ప్రచారం సందర్భంగా సిపిఐ నేత నారాయణ కూడా మెసేజ్ పెట్టి అభినందించారని తెలిపారు.

గ్రామీణ మాండలికంలో మాట్లాడుతూ తాను చెప్పాలనుకున్నది ప్రజలకు స్పష్టంగా చెప్పటంలో సిఎం కేసిఆర్‌ది అందవేసిన చెయ్యి అని వెంకయ్యనాయుడు కొనియాడారు. రాజకీయ నేతలకు కమ్యూనికేషన్స్ స్కిల్స్ చాలా ముఖ్యమన్నారు. జనానికి అర్థమయ్యే రీతిలో సరళమైన భాషలో మాట్లాడితేనే ప్రజలకు విషయం అర్థం అవుతుందన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేతలు చిదంబరం, మణిశంకర్‌అయ్యర్‌ల భాష కొంతమందికే అర్థమవుతుందని అభిప్రాయపడ్డారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అసెంబ్లీలో ప్రాసలతో మాట్లాడేవాడినని, పార్టీలకతీతంగా ఎమ్మెల్యేలు ఆస్వాదించేవారని ఆయన గుర్తుచేశారు. మానవతా దృక్పథంతోనే పరిచేస్తేనే ఒనేతగా ప్రజల్లో గుర్తింపు వసు_ందన్నారు. నాయకత్వాన్ని ప్రజలు స్వీకరిస్తారని, ఇవన్నీ తన అనుభవాలన్నారు. పర్యటించడం, అందరిని కలవడం, వినటం, రాజకీయనేతకు ఉండాల్సిన ప్రాథమిక లక్షణాలని తెలిపారు. హైదరాబాద్‌తో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని తెలిపారు. ఇక్కడ ఎంతోమంది పాతమిత్రులు ఉన్నారనీ, వారిని కలవటం వల్ల కలిగే సంతోషం అనిర్వచనీయమని పేర్కొన్నారు. రాజకీయాల్లో ఇంటి నుంచి ఒక్కపైసా తేలేదని, ఇంటికి ఒక్క రూపాయి కూడా తీసుకెళ్లలేదని వెంకయ్యనాయుడు తనదైన శైలిలో ప్రాసయుక్తంగా చెప్పారు. రాజకీయాల్లో వారసత్వం ఆరోగ్యం కాదన్నారు.

కావాల్సింది వారసత్వం నేతలు కాదని..జనసత్వం ఉన్న నేతలు కావాలన్నారు.రాజకీయాల్లో ఎదిగిరావాలేకానీ, ఎగిరి రాకూడదన్నారు. జనసంఘ్, కమ్యూనిస్టుల్లో భార్యభర్తలు ఎంతోమంది నిస్వార్థంగా పార్టీ కోసం పని చేస్తున్నారనీ కొనియాడారు. తన కుమారుడు, కుమార్తె రాజకీయాల్లోకి రావటమనేది పూర్తిగా వాళ్ల సొంత నిర్ణయం ప్రకారమే జరుగుతుందని వెంకయ్య తేల్చిచెప్పారు. ఇందులో తన ప్రమేయం ఉండబోదని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కె. లక్ష్మణ్, పార్టీ శాసనసభ పక్ష నాయకుడు జి. కిషన్‌రెడ్డి, శాసనమండలిలో పక్ష నాయకుడు ఎన్. రాంచందర్‌రావు, ఎమెమ్మెల్యేలు, నాయకులు ఇంద్రసేనారెడ్డి, సుభాష్, సుధాకర్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

మెట్రోరైలు

≫ ఎదురు చూస్తు న్నామని, ఆ తరువాత తేది ప్రకటించనున్నట్లు తెలిపారు.

బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ, ఐటిఐఆర్, ఎయిమ్స్, ఐఐఎంలకు కేంద్రం సహకరించడం లేదని, ఇలా అయితే రాష్ట్రంలో బిజెపి ఎలా బలపడుతుందన్నారు. నేరళ్ల ఘటన దురదుష్టకరమని, విచారణ తరువాత పోలీసులపై చర్యలు ఉంటాయన్నారు. ఇసుక మాఫియాను అరికట్టిన ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు. ఆవేశంలో లారీని తగుల బెట్టారన్నారు. ఆదాయం పెరగడమే అందుకు కారణమన్నారు. ప్రజలపై దాడులు చేయాలని పోలీసులకు ఏ ప్రభుత్వం చెప్పదన్నారు. హిమన్స్ మోటార్స్‌తో తనకు ఎలాంటి సంబంధం లేదని, ఏడు సంవత్సరాల క్రితమే కార్యకాపాలు ఆపేసినట్లు, హిమన్స్‌మోటర్స్ తనదంటూ విమర్శలు చేయడం దారుణమన్నారు. హిమన్స్‌మోటార్స్ అనేది ట్రాక్టర్ల కొనుగోలు కంపెనీ అని, ఇన్నోవా కార్లకు, బైక్‌లకు ఏం సంబంధం అన్నారు. హిమన్స్ మోటార్స్ సాంకేతికంగా మాత్రమే మూసివేయలేదని, దాని కార్యకలాపాలను 2011లోనే బంద్ అయ్యాయని వెల్లడించారు.

రాజకీయాల్లోకి ఎందుకు వచ్చానా? అని ఒక్కోసారి బాధకలుగుతుందన్నారు. చివరకు తన కుటుంబాన్ని కూడా వదలడం లేదన్నారు. తన కుమారుడు లావుగా ఉన్నాడంటూ తిట్టడం బాధకరమన్నారు. ఇక ఉద్యోగ విషయంలో కోర్టులు క్రమబద్దీకరించ వద్దంటే మేమేం చేస్తాం, కావాలని ఎవరైనా చేస్తారా అంటూ ప్రశ్నించారు. జిఎస్‌టి మంచిదే అని మద్దతు తెలిపారు. ప్రభుత్వం ప్రాజెక్టులను జిఎస్‌టి నుంచి మినహాయించాలని కోరినట్లు తెలిపారు. ప్రాజెక్టులపై జిఎస్‌టి ఐదు శాతాన్ని తగ్గించాల్సిందేనని, చేనేత, గ్రానైట్‌పై జిఎస్‌టి తగ్గించాలన్నారు.

వెనక్కి రావమ్మా!

≫ మొత్తం 9లక్షల 73వేల ఎకరాలకు సాగునీరందించాలి. దీని కోసం 95టిఎంసీల నీరు అవసరం. శ్రీరాంసాగర్ వద్ద గోదావరిలో 196టిఎంసీలు, మానేరు డ్యాం వద్ద 12టిఎంసీలు ఉండాలి. మొత్తం 208టిఎంసీలు ఉండాలి.

గత 25ఏళ్లలో నీటి లభ్యతను తీసుకుంటే ఇంత నీరు ఏనాడు లేదు. మహారాష్ట్ర బాబ్లీ సహా ఇతర ప్రాజెక్టులు నిర్మించిన తర్వాత దీని సామర్థ్యం 54టిఎంసీలకు పడిపోయింది. దీంతో రామగుండం విద్యుత్ కేంద్రం, అత్యవసరమైన తాగునీటి అవసరాలనే బొటాబొటిగా తీరుస్తోంది. ఆయకట్టు దాదాపు ప్రశ్నార్థకంగా తయారైంది. ఈ నేపథ్యంలో మహారాష్ట్ర నుంచి వచ్చే ప్రవాహంపై ఆధారపడకుండా ఈ ప్రాజెక్టును నింపాలి ్స న అవసరం ఏర్పడింది. అందుకోసమే ఈ పథకాన్ని రూపొందించి నిర్మించ తలపెట్టింది తెలంగాణ ప్రభుత్వం.

ఎలా నింపబోతున్నారు :

మహారాష్ట్ర నుంచి ప్రవాహం లేకున్నా.. ఎస్సారెస్పీని నింపేందుకు ఈ ఫథకాన్ని రూపొందించారు. దీని కోసం శ్రీరాంసాగర్ వరదకాలువ నుంచి మూడు ఎత్తిపోతల పథకాలు నిర్మించాలని ప్రణాళిక తయారు చేశారు. అతి తక్కువ భూసేకరణతో తక్కువ సమయంలో ఈ పథకం పూర్తయ్యేలా ప్రణాళిక రూపొందించారు. తొలుత దాదాపు రూ.650కోట్ల వ్యయ అంచనాలతో 105 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తితో 31మీటర్ల ఎత్తు ఎత్తిపోతల ఫథకం రూపొందించారు. ఈ లిఫ్ట్ ద్వారా ఎస్సారెస్పీలోకి రోజుకు 0.75 టిఎంసీల నీరును అందించవచ్చు. ఎల్లంపల్లి నుండి మిడ్‌మానేరుకు కనెక్ట్ చేస్తున్నందున రోజుకు 0.75టిఎంసీల నీటిని 55రోజుల్లో 41టింఎంసీలను శ్రీరాంసాగర్‌లోకి ఎత్తిపోయాలని ఈ పథకాన్ని రూపొందించారు. అనంతరం దీని సామర్థ్యాన్ని రోజుకు ఒక టిఎంసీ చొప్పున 60రోజుల్లో 60టిఎంసీలకు పెంచుతూ ఫైనల్ చేసి ఆమోదించారు. ఈమేరకు దీనిని రూ.1067కోట్లకు ఫైనల్ చేసి పనులను ప్రారంభిస్తున్నారు. దీని ప్రకారం కాళేశ్వరం నుంచి 140కిలోమీటర్ల మేర మొత్తం ఏడు ఎత్తిపోతల పథకాలు నిర్మిస్తారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం వద్ద ఎత్తిపోతలకు సంబందించిన పంప్‌హౌజ్‌లు నిర్మిస్తారు. వీటి నిర్మాణాలు జరుగుతున్నాయి. ఎల్లంపల్లి, నంది మేడారం వద్ద ఇప్పటికే పంప్‌హౌజ్‌ల నిర్మాణాలు పూర్తయ్యాయి. వరద కాలువపై మూడు ఎత్తిపోతల పథకాలు, పంప్‌హౌజ్‌లు నిర్మిస్తారు. ముఖ్యమంత్రి ఈ పనులకే శంఖుస్థాపన చేస్తున్నారు.

ఇవి పూర్తయితే కాళేశ్వరం సమీపంలోని మేడిగడ్డ నుంచి ఎత్తిపోతల ద్వారా అన్నారంకు నీటిని తరలిస్తారు. అక్కడి నుంచి సుందిళ్ల వరకు, సుందిళ్ల నుంచి ఎల్లంపల్లి జలాశయానికి నీటిని తరలిస్తారు. నందిమేడారం చెరువు సామర్థ్యం పెంచి ఎల్లంపల్లి నుంచి నందిమేడారానికి అక్కడి నుంచి ఎత్తిపోతల ద్వారా వరదకాలువకు నీటిని తరలిస్తారు. వరదకాలువ ద్వారా మిడ్‌మానేరు, ఎస్సారెస్పీలకు నీటిని తరలించేందుకు మూడు ఆనకట్టలు నిర్మించి రోజుకు ఒక టిఎంసీ చొప్పున మిడ్‌మానేరు, ఎస్సారెస్పీకి నీటిని తరలిస్తారు. బాగా వర్షాలు పడే సమయంలో అంటే జూలై నుంచి 60రోజుల్లో 60టిఎంసీల నీటిని ఎస్సారెస్పీలోకి తరలిస్తారు. అలా చేస్తే శ్రీరాంసాగర్ కింద దాదాపు 14లక్షల ఎకరాలకు సాగునీరందడంతో పాటు దానిపై ఆధారపడిని నీటి పథకాలు, ఎత్తిపోతలు, ఇతర అవసరాలకు సరిపడా నీరు అందుతుందని ఇరిగేషన్ అధికారులు చెబుతున్నారు.

SINGAM KUIL RED WEDNESDAY
Draw No:113 DrawDate on:09/08/17

SINGAM SERIES
1st Prize Rs.10,000/- S 754481
2nd Prize Rs.7,000/- 64268
3rd Prize Rs.3,500/-
17700 19745 43442 44056 45029
61834 73921 75325 86029 90752
4th Prize Rs.200/-
2483 2770 3838 5264 6163 6247 7771
8400 9412 9999
5th Prize Rs.100/-
0057 0452 0507 2891 3134 3317 4929
5585 8413 9489
6th Prize Rs.50/-
0209 1771 3416 4852 6408 7851 9396
0249 2120 3435 4882 6418 7855 9426
0361 2179 3446 5184 6453 7859 9477
0498 2220 3503 5309 6599 7880 9645
0838 2250 3571 5467 6670 7989 9669
0866 2475 3633 5527 6687 8022 9685
0871 2549 3642 5553 6906 8057 9797
0876 2562 3907 5557 6922 8100 9852
0941 2925 3988 5798 7119 8101 9922
1134 2935 4014 5831 7129 8254 9936
1268 2942 4107 6064 7265 8531
1467 3119 4136 6197 7376 8552
1484 3137 4170 6312 7384 9008
1572 3358 4490 6346 7426 9033
1770 3365 4725 6360 7618 9215

KUIL SERIES
1st Prize Rs.10,000/- K 878803
2nd Prize Rs.7,000/- 10771
3rd Prize Rs.3,500/-
03331 11239 19532 43573 50897
64489 72572 80313 82801 93348
4th Prize Rs.200/-
3577 4719 5049 6210 7322 8128 8138
8163 8263 9683
5th Prize Rs.100/-
1229 3091 3483 4330 5618 6579 8017
8605 8956 9408
6th Prize Rs.50/-
0046 1953 3740 5508 6850 8170 9007
0064 2065 3940 5565 6873 8188 9163
0067 2160 4281 5696 6897 8225 9186
0083 2335 4328 5786 6930 8249 9189
0085 2466 4334 5838 6968 8347 9257
0161 2514 4487 5906 7232 8394 9334
0501 2576 4613 5979 7317 8395 9437
0591 2598 4631 6052 7348 8398 9574
0676 2682 4656 6066 7442 8491 9575
0768 2697 4813 6133 7468 8506 9676
1226 2724 4916 6216 7669 8529
1412 2743 5053 6328 7903 8575
1637 2901 5185 6478 7917 8678
1878 3095 5187 6727 8020 8918
1911 3595 5283 6798 8048 8966

ROSA DEER PEARL WEDNESDAY
Draw No:113 DrawDate on:09/08/17

ROSA SERIES
1st Prize Rs.10,000/- R 138849
2nd Prize Rs.7,000/- 78747
3rd Prize Rs.3,500/-
05143 08090 09210 18277 52657
64848 68322 84429 85695 95201
4th Prize Rs.200/-
0218 2173 2387 2607 3880 4864 5804
6151 6351 9459
5th Prize Rs.100/-
1278 1368 1645 1867 4306 6165 6546
6857 7635 9057
6th Prize Rs.50/-
0179 1604 2987 4278 5428 6928 8831
0292 1744 3036 4355 5539 7300 9248
0295 1826 3107 4400 5567 7607 9295
0363 2084 3139 4502 5755 7610 9347
0602 2319 3234 4568 5810 7745 9366
0732 2418 3300 4569 5817 7779 9647
0800 2431 3676 4881 5862 7868 9781
0968 2526 3804 4998 6040 8233 9808
1063 2555 3890 5009 6225 8522 9883
1068 2638 3892 5045 6261 8533 9974
1125 2673 3931 5071 6310 8539
1128 2736 4052 5161 6427 8545
1236 2738 4155 5198 6483 8546
1242 2819 4198 5392 6499 8619
1388 2902 4237 5416 6880 8784

DEER SERIES
1st Prize Rs.10,000/- D 127885
2nd Prize Rs.7,000/- 69200
3rd Prize Rs.3,500/-
10573 11674 39867 43691 74194
85855 86346 89591 93981 94990
4th Prize Rs.200/-
0293 0496 0834 1417 3253 4165 4605
5292 6226 9958
5th Prize Rs.100/-
0036 0170 0982 1835 3319 6424 7004
7459 7907 9128
6th Prize Rs.50/-
0109 1498 2771 4182 5614 7069 8862
0341 1520 2876 4362 5656 7192 9143
0364 1685 2961 4437 5932 7305 9254
0389 1804 3005 4482 6079 7445 9473
0444 1858 3447 4565 6104 7654 9481
0458 1934 3474 4675 6224 7719 9509
0579 1956 3684 4933 6311 7849 9521
0608 1977 3748 4986 6381 8122 9611
0693 2180 3795 5269 6384 8232 9701
1071 2188 3808 5288 6526 8260 9968
1083 2203 3822 5335 6544 8510
1238 2455 3886 5407 6774 8588
1345 2500 3887 5443 6786 8638
1397 2672 4030 5541 6939 8714
1456 2680 4039 5599 7027 8785

THANGAM NALLANERAM FORTUNE WEDNESDAY
Draw No:113 DrawDate on:09/08/17

THANGAM SERIES
1st Prize Rs.10,000/- T 599213
2nd Prize Rs.7,000/- 93862
3rd Prize Rs.3,500/-
09584 14871 34315 39003 41615
47428 68904 75633 83211 88428
4th Prize Rs.200/-
3162 3891 4340 4849 7057 8082 8502
8936 9353 9445
5th Prize Rs.100/-
3817 4276 7757 7776 8181 8662 8790
8802 9341 9455
6th Prize Rs.50/-
0087 1234 3113 4564 6050 7434 8883
0315 1399 3193 4819 6179 7491 8955
0347 1432 3246 4857 6230 7497 9027
0413 1513 3273 4863 6420 7648 9062
0438 1523 3305 5176 6444 7807 9187
0489 1785 3328 5222 6505 7828 9331
0495 1873 3414 5232 6974 7906 9503
0682 1905 3961 5267 7055 7935 9605
0878 2386 4084 5582 7089 7996 9721
0921 2446 4226 5627 7218 8130 9829
0983 2594 4247 5753 7239 8611
1038 2783 4291 5875 7274 8696
1047 2824 4381 5913 7289 8740
1172 3037 4444 5942 7335 8746
1177 3066 4530 6004 7340 8880

NALLANERAM SERIES
1st prize Rs.10,000/- N 364801
2nd Prize Rs.7,000/- 34372
3rd Prize Rs.3,500/-
03860 13009 16315 29161 32792
39582 88363 89570 92799 96912
4th Prize Rs.200/-
0187 1377 1889 1924 2024 5815 5933
6758 8730 9902
5th Prize Rs.100/-
0305 1142 2472 4236 4834 6594 7108
7121 9209 9992
6th Prize Rs.50/-
0025 1665 2764 4757 5922 8091 9216
0096 1803 2920 4856 5930 8161 9364
0436 1842 3265 4890 6058 8182 9457
0757 1844 3422 4967 6335 8321 9545
0785 1965 3549 5059 6487 8329 9704
1008 1981 3877 5063 6602 8469 9750
1011 2098 3910 5081 6779 8726 9780
1109 2101 3971 5265 6920 8737 9961
1235 2425 4119 5401 7048 8745 9962
1296 2467 4158 5480 7146 8766 9981
1317 2525 4185 5588 7207 8942
1357 2570 4586 5717 7267 9006
1398 2757 4630 5733 7563 9023
1468 2758 4650 5903 7650 9111
1499 2761 4738 5921 7872 9206

KUMARAN VISHNU STAR WEDNESDAY
Draw No:113 DrawDate on:09/08/17

KUMARAN SERIES
1st prize Rs.10,000/- K 361755
2nd Prize Rs.7,000/- 27239
3rd Prize Rs.3,500/-
01816 05722 10650 16067 17083
35067 39907 59764 61485 78589
4th Prize Rs.200/-
0393 0422 2870 3054 3329 4021 7674
8436 9435 9760
5th Prize Rs.100/-
0556 0956 2255 2259 3800 6596 7458
7516 8461 8537
6th Prize Rs.50/-
0006 1536 2735 4100 5248 7765 9409
0248 1547 2850 4224 5433 7958 9522
0266 1551 2884 4258 5662 8093 9667
0353 1597 2958 4353 5938 8185 9706
0551 1607 2979 4387 5999 8283 9758
0567 1954 3038 4421 6030 8388 9803
0656 1966 3050 4550 6038 8399 9809
0664 2020 3074 4609 6162 8509 9850
0718 2127 3103 4728 6262 8557 9906
0758 2280 3413 4754 7164 8690 9917
0796 2300 3432 4835 7180 8708
0797 2352 3493 5004 7331 8797
1337 2449 3518 5019 7372 8952
1400 2670 3662 5036 7513 9001
1502 2710 4022 5188 7737 9349

VISHNU SERIES
1st prize Rs.10,000/- V 762548
2nd Prize Rs.7,000/- 63514
3rd Prize Rs.3,500/-
02677 03270 14134 22104 24510
25896 44719 73604 82559 98822
4th Prize Rs.200/-
0627 0832 0857 3301 4396 4537 6464
7370 7666 9787
5th Prize Rs.100/-
1884 5894 6841 7188 7245 7371 7685
8516 8733 9770
6th Prize Rs.50/-
0417 1688 3215 4406 5728 7604 9235
0460 1866 3275 4407 5740 7673 9501
0492 2306 3276 4436 5887 7732 9533
0839 2369 3395 4516 5900 7773 9536
0861 2388 3505 4598 5980 7850 9604
0898 2413 3523 4678 5983 8252 9627
0903 2440 3583 4710 6185 8294 9720
0967 2458 3592 4800 6395 8303 9790
1121 2504 3622 4836 6455 8348 9932
1139 2505 3986 5047 6668 8372 9941
1206 2613 4050 5127 6826 8636
1264 2817 4151 5328 7050 8693
1422 2848 4153 5329 7074 8889
1445 2899 4206 5398 7345 8922
1627 3170 4238 5507 7352 9065

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
21 Glorious years
WWW.VAARTHA.COM హైదరాబాద్ సిటీ : fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
10-8-2017 గురువారం సంపుటి :23 సంచిక : 190 పేజీలు :12 వెల : 5.00



'లారీ'పై నివేదిక ఇవ్వండి

సిరిసిల్ల జిల్లా నేరెళ్ల ఘటనపై హైకోర్టు సీరియస్

బాధితులకు వరంగల్ ఎంజిఎంలో వైద్యసేవలందించండి

అవసరమైతే నిమ్స్‌కు తరలించండి

వారం రోజుల్లో మొత్తం వ్యవహారంపై నివేదిక ఇవ్వాలని సర్కారుకు ఆదేశం

హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త: సంచలనం రేపిన సిరిసిల్ల జిల్లాలోని నేరెళ్ల ఘటనపై హైకోర్టు తీవ్రంగాస్పందించింది. ఇసుకలారీ ఢీకొని అమాయకులు చనిపోయిన ఉదంతంలో కొందరు స్థానికులు రెండు లారీలను తగులపెట్టారన్న ఆరోపణలతో స్థానికులపై పోలీసులు విచక్షణా రహితంగా జరిపిన లాఠీఛార్జీపై వారంరోజుల్లో నివేదిక ఇవ్వాలని సర్కారును హైకోర్టు ఆదేశించింది. పోలీసుల లాఠీఛార్జీలో తీవ్రంగా గాయపడి ఇప్పటికీ తీవ్ర ఇబ్బందులు పడుతున్న వారికి మెరుగైన వైద్యం అందించాలని తెలంగాణ హోం శాఖ ముఖ్య కార్యదర్శి రాజీవ్ త్రివేదిని హైకోర్టు ఆదేశించింది. నేరెళ్ల ఘటనపై రాష్ట్ర పౌర హక్కుల సంఘం అధ్యక్షుడు ప్రొఫెసర్ లక్ష్మణ్ దాఖలు చేసిన పిటిషన్‌పై బుధవారం మధ్యాహ్నం విచారించినహైకోర్టు ఈఉదంతంపై తీవ్రంగా స్పందించంతో పాటు పోలీసుల చర్యలపై మండిపడింది. ఈ ఘటనలో గాయపడ్డ పలు వురు ఇప్పటికీ వేములవాడ స్థానిక ఆసుపత్రిలో చికిత్స పొందుతు న్నారని, వీరి ఆరోగ్యంబాగుపడడం లేదన్న లక్ష్మణ్ వినతిపై స్పందించిన హైకోర్టు బాధితులకు వెంటనే వరంగల్ ఎంజిఎం ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించింది. అవసరమైతే బాధితులను హైదరాబాద్‌కు తరలించి నిమ్స్‌లో వైద్యం అందించాలని ఆదేశించింది. కాగాఈ కేసుపై స్పందించిన సర్కారు న్యాయవాది నేరెళ్ల ఘటన యాధృచ్ఛికంగా జరిగిందని, ఈ ఉదంతంలో పోలీసుల తప్పిదం ఏమీ లేదని చెప్పారు. ఇరు పక్షాల వాదనలు విన్న హైకోర్టు ఈ మొత్తం వ్యవహారంపై వారం రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశించడంతో పాటు దీనిపై తదుపరి విచారణను వచ్చే బుధవారానికి వాయిదా వేసింది.

క్విట్ ఇండియా స్ఫూర్తితో

2022 నాటికి నవ భారతం



వజ్రోత్సవ వేళ లోక్‌సభలో ప్రధాని ప్రసంగం

మహా సంకల్పానికి సిద్ధం కావాలని ప్రజలకు పిలుపు

న్యూఢిల్లీ, ఆగస్టు 9 : క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో 2022 నాటికి దేశంలో పేదరికం, నిరక్ష్యరాస్యత, అవినీతిని అంతం చేసేలా నవ భారత నిర్మాణంజరగాలని, ప్రజలంతా సంకల్పం చేయాలని ప్రధాని నరేంద్రమోడీ విజ్ఞప్తి చేసారు. బుధవారం క్విట్‌ఇండియా ఉద్యమ వజ్రోత్స వాలను పురస్కరించుకుని ఆయన లోక్‌సభలో మాట్లాడుతూ వలసరాజ్య పాలన నుంచి దేశాన్ని విముక్తం చేయటంలో మహాత్మాగాంధీ కృషి గణనీయమని అన్నారు. ఆయన నేతృత్వంలో జరిగిన స్వతంత్ర సమరంలో ఎందరో త్యాగధనులు ప్రజలను మమేకం చేసుకుంటూ ఏకమై బ్రిటీష్ పాలకులు కూడా ఊహించని తీరుగా ఎదురొడ్డి నిలిచారని, ఈ క్రమంలో అనేక మంది తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టారని అన్నారు. స్వతంత్ర్యం కోసం అవసరమైతే చనిపోదాం అన్న గాంధీ పిలుపు దేశంలోని కోట్లాది ప్రజలను ప్రభావితం చేసి స్వాతంత్ర్య సముపార్జనకు దారులు చూపిందని, సుభాష్ చంద్రబోస్ స్థాపించిన హిందుఫౌజ్ ద్వారా స్వాతంత్ర్యం కోసం పోరాడితే, లాల్‌బహదూర్ శాస్త్రి, జైప్రకాశ్ నారాయణన్, రామ్ మనోహార్ లోహియా, చంద్రశేఖర్ ఆజాద్, రాజ్‌గురు ఇలా అనేక మంది సమరయోధులు సైతం దేశంలోని ప్రజలను ఏకతాటిపై నడిపించడంలో తన వంతుపాత్ర పోషించించారన్నారు. 1942 నుంచి 1947 వరకు భారత దేశంలో స్వాతంత్రోద్యమ పోరాటంలో క్విట్ ఇండియా నినాదంతో రగిలిన స్ఫూర్తి స్వాతంత్ర్యాన్ని సంపాదించేందుకు ఐదేళ్ల కాలం పట్టిందని, 2017-2022 రానున్న ఐదేళ్లని క్విట్ ఇండియా 75వ ఏడాది సందర్భంగా గాంధీ ఆశయాల సాధనకు కృషి చేస్తూ, లక్ష్యసాధనకు ముందుకు సాగుదామని పిలుపు నిచ్చారు.

అవినీతి, పేదదరికం, నిరక్ష్యరాస్యత అనే పెను సవాళ్లను ఈ దేశం నుంచి అంతమెందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. పేదరికం, అవినీతి, కులతత్వం, సమాజంలో పేరుకు పోయిన మాలిన్యాలు, మతతత్వం దేశపురోభివృద్ధికి ఆటంకాలుగా నిలుస్తున్నాయని, అలాగే దేశాన్ని పట్టి పీడిస్తున్న సమస్యలలో పౌష్టికాహారలోపం కూడా ప్రజల పాలిట శాపంగా మారిందని వీటి నుంచి భారత దేశాన్ని రక్షించుకునేందుకు ప్రజలంతా కలసి రావాలని, నాటిస్వతంత్రోద్యమ నేతల స్ఫూర్తిగా భుజం భుజం కలిపి ముందుకు నడుద్దాం, ఇందుకు ప్రతిన పూనుదాం, అని చెప్పారు ప్రధాని. 1942లో భారతీయ స్వాతంత్ర్య సమరాంగానికి ప్రపంచ వ్యాప్త సానుకూల దృక్పథం ఏతీరుగా ఉందో ప్రస్తుత పరిస్థితిలోనూ అంతర్జాతీయ పరిణామాలన్నీ మనదేశానికి అనుకూలంగా ఉన్నట్లు పేర్కొన్నారు ప్రధాని. క్విట్ ఇండియా సమయంలో ప్రాంతాలు, వర్గాలకు దూరంగా రైతులు, కార్మికులు, ఉపాధ్యాయులు ఇలా దేశ పౌరులంతా మహాత్ముని పిలుపుతో ఎలా స్పందించి ముందుకు ≫2

గోదారమ్మా.. వెనక్కి రావమ్మా!

- చారిత్రక ఘట్టానికి నేడు సిఎం శ్రీకారం
- మహారాష్ట్ర ఎఫెక్ట్‌కు తెలంగాణ చెక్
- రివర్స్‌లో శ్రీరాంసాగర్‌లోకి 60 టిఎంసీల నీరు
- పునర్వైభవం దిశగా శ్రీరాంసాగర్
- అన్నీ అనుకూలిస్తే అద్భుతమే
- 14లక్షల ఎకరాలకు సాగు నీరందేలా ప్రణాళిక
- 105మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి



బుధవారం న్యూఢిల్లీ వచ్చిన సిఎం కెసిఆర్‌కు స్వాగతం పలుకుతున్న మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

హైదరాబాద్ ఆగస్టు 9, ప్రభాతవార్త : గోదారమ్మా... వెనక్కి రావమ్మా..! అంటూ తెలంగాణ సర్కారు గోదారమ్మను పిలుస్తోంది. లక్షలాది మంది రైతుల్లో కమ్ముకున్న చీకట్లను పారద్రోలమ్మా అంటూ వేడుకుంటోంది. దిగువకు గలగలా పారుకుంటూ పోయే గోదవరిని తననే నమ్ముకున్న వారి కోసం ఒక్క సారి వెనక్కి తిరిగి చూసేలా తెలంగాణ ప్రభుత్వం ఇప్పటి వరకు ఎన్నడు లేని విధంగా ఎవరు చేయని ప్రయత్నం మొదలుపెట్టింది. ఈప్రయత్నానికి ముఖ్యమంత్రి కెసిఆర్ శుక్రవారం పునాదిరాయి వేయనున్నారు. అన్ని అనుకూలిస్తే.. ఒక అద్భుతమే ఆవిష్కృతమవుతుంది. చరిత్రలో మిగిలిపోతుంది. ఎన్నో ప్రయోజనాలను ఆశించిన భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ చేతుల మీదుగా ఊపిరి పోసుకున్న తెలంగాణ వరప్రదాయని శ్రీరాం సాగర్ ప్రాజెక్టు తదనంతరం చోటుచేసుకున్న పరిణామాల మేరకు కనీస అవసరాలకు కూడా ఉపయోగపడలేని స్థితికి చేరుకుంది. దీని ఎగువన మహారాష్ట్రలో బాబ్లీతో పాటు దాని పై భాగానా దాదాపు మరో 13 చిన్నచితకా ప్రాజెక్టులను మహారాష్ట్ర సర్కారు నిర్మించింది. దీనని అడ్డుకునేందుకు ఉమ్మడి ఏపిలో పాలకులు, ప్రతిపక్షాలు, అన్నదాతలు చేయని ప్రయత్నాలు లేవు. అయినా సరే జరగాల్సిన ఘోరం జరిగిపోయింది. ఆప్రాజెక్టుల నిర్మాణాలు జరిగిపోయాయి. అప్పటి నుంచి ఇప్పటి వరకు అంటే దాదాపు పదేళ్లకు పైగా శ్రీరాంసాగర్ నిండింది లేదు. మహారాష్ట్ర చేసిన ఈ పని తెలంగాణలోని అయిదు జిల్లాల్లోని పచ్చటి సాగుభూములను బీడుభూములుగా చేసింది.

మూడు కాలాలు పచ్చని పంటలు పండిస్తూ దర్జాగా బతికిన అన్నదాతలే పట్టెడన్నం కోసం పాకులాడే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ తరుణంలో ఈ పరిస్థితులను చక్కదిద్దేందుకు తెలంగాణ ప్రభుత్వం ఓ చక్కని ప్రయత్నం చేస్తోంది. ఎగువన ఉన్న మహారాష్ట్ర నుంచి నీరు రాకున్నా దిగువన ఉన్న కాళేశ్వరం నుంచి నీటిని వెనక్కి తెప్పించి శ్రీరాంసాగర్‌ను నీటితో నింపే పనిని మొదలుపెట్టింది. రివర్స్ బుల్ పంపింగ్ సిస్టమ్ ద్వారా ఎత్తిపోతల పథకాలను నిర్మించి వాటి ద్వారా అదే గోదావరి నీటిని ఎస్సారెస్పీలోకి తరలించే పనులకు ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు శుక్రవారం శంకుస్థాపన చేయనున్నారు.

ఎందుకోసమీ పథకం :

శ్రీరాంసాగర్ ప్రాజెక్టును నిజానికి ఆదిలాబాద్, వరంగల్, నిజామాబాద్, కరీంనగర్, నల్గొండ జిల్లాల్లోని 18లక్షల ఎకరాలకు సాగునీరందించాలన్న ఉద్దేశ్యంతో రూపొందించారు. తొలి దశ పూర్తయ్యాక ఇది ఇప్పటి వరకు నాలుగు జిల్లాల్లోని 9.76లక్షల ఎకారాలకు సాగునీరందించాలని నిర్ణయించారు. సాగునీటి అవసరాలే కాదు ఇది ఉత్తర తెలంగాణ జిల్లాల్లోని పలు పట్టణాలను, గ్రామాలకు ప్రధాన తాగునీటి వనరు. వరంగల్ పట్టణానికి 3టిఎంసీల తాగునీటిని అందించాలి. కరీంనగర్, సిరిస్లిల తాగునీటి అవసరాలను ఇది తీరుస్తుంది.

నిజామాబాద్ జిల్లాలోని 29 గ్రామాలకు తాగు నీరు అందిస్తుంది. ఆదిలాబాద్ జిల్లాలోని దాదాపు 40 గ్రామాలకు తాగునీరందించాలి. అంతే కాదు ఆదిలాబాద్ జిల్లాలోని ఖానాపూర్ వద్ద ఉన్న సదర్‌మాట్ ఆనకట్టకు నీటి ఫీడింగ్‌ను ఈ ప్రాజెక్టు నుంచే ఇవ్వాలి. ఇదంతా ఒక ఎత్తయితే దక్షిణ భారతదేశానికే వెలుగులు అందిస్తున్న రామగుండం థర్మల్ విద్యుత్ కేంద్రం (ఎన్టీపిసి)కి విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన పూర్తి నీరు అంటే ప్రతి ఏటా 12టిఎంసీలు ఈ ప్రాజెక్టే అందించాలి. నిర్మాణ క్రమంలోనే ఇది కుదిరిన ఒప్పందం. ముందుగా ఈనీటిని ఇచ్చాకే మిగతా అవసరాలకు వాడుకోవాలి. తొలిదశలో దీనిని 102టిఎంసీల సామర్థ్యంతో నిర్మించారు. దీని ప్రకారం ఎస్సారెస్పీ కింద ≫2



మోత్కుపల్లి కాబోయే గవర్నర్!

టిటిడిపి నేతల భేటీలో వెంకయ్య

హైదరాబాద్, ఆగస్టు 9 ప్రభాతవార్త: తెలుగు దేశంపార్టీ తెలంగాణ రాష్ట్ర సీనియర్ నాయకుడు మోత్కుపల్లి నర్సింహులును రెండు రోజుల్లో భారత ఉపరాష్ట్రపతి బాధ్యతలు చేపట్టనున్న వెంకయ్యనాయుడు 'కాబోయే గవర్నర్' అంటూ సంబోధించారు! బుధవారం ఉదయం తనను కలిసిన టి.టిడిపి నేతలతో సమావేశమైన ఆయన మోత్కుపల్లి నియామకంపై అతిత్వరలోనే శుభవార్త వింటారని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా మొత్కుపల్లికి వెంకయ్యనాయుడు అభినందనలు కూడాతెలిపారు. కాగా చాలా కాలంగా తెలుగుదేశం పార్టీకి చెందిన నర్సింహులును గవర్నర్‌పదవి వరిస్తుందని వార్తలు వస్తున్న సంగతితెలిసిందే. తాజాగా వెంకయ్యనాయుడు నోటి వెంటకూడా అవే మాటలు రావడంతో మోత్కుపల్లి అనుచరులు సంబరాల్లో మునిగిపోయారు. ఆయన నియామకంపై ఇంకా ఎటువంటి అధికారిక ప్రకటన వెలువడకపోయినా, మిగతా టిడిపి నేతలు ఆయనకు అభినందనలు తెలిపారు.

ఉపరాష్ట్రపతి ఎన్నిక అయిన సందర్భంగా వెంకయ్యనాయుడు నివాసానికి బుధవారం టిటిపిరాష్ట్ర పార్టీనాయకులబృందం వెళ్లి అభినందనలు తెలిపింది. టిటిడి టిఎస్ అధ్యక్షులు ఎల్. రమణ, పోలిట్‌బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, మోత్కుపల్లి, నామా నాగేశ్వంరావు, ఉపాధ్యక్షులు లక్ష్మణ్‌నాయక్, ప్రధాన కార్యదర్శి ఎం. అమర్‌నాథ్‌బాబు, నాయకలు బుచ్చిలింగం తదితరులు ఉన్నారు.

జరిమానా పాయింట్లు ఇలా..

హెల్మెట్లు ధరించని ద్విచక్ర వాహనదారులకు ఊరట

రోజుకు ఒకేసారి జరిమానా, ఒక్కసారి మాత్రమే పాయింట్

ఇతర తప్పిదాలకు పాల్పడే వాహనదారులకు 24 గంటల పాటు ఒకేసారి జరిమానా పాయింట్లు

ట్రాఫిక్ జరిమానాల పాయింట్లపై స్పష్టత ఇచ్చిన పోలీసు శాఖ

కొన్ని తప్పిదాలకు జరిమానా పాయింట్ల నుంచి మినహాయింపు

ప్రతీ తప్పిదానికి జరిమానా డబ్బులు కట్టాల్సిందే



హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదాల నివారణకు, వాహనదారులను క్రమశిక్షణలో పెట్టేందుకు హైదరాబాద్, రాచకొండ, సైబరాబాద్ కమిషనరేట్ల పరిధుల్లోని అన్ని ప్రాంతాలలో ఆగస్టు ఒకటవ తేదీ నుంచి అమల్లోకి వచ్చిన నూతన ట్రాఫిక్ నిబంధనల కారణంగా తప్పిదాలకు పాల్పడే వాహనదారులకు విధించే జరిమానా పాయింట్లపై పోలీసు శాఖ ఎట్టకేలకు స్పష్టత ఇచ్చింది. కొత్త నిబంధనల ప్రకారం వాహనదారులు ఇష్టారాజ్యంగా వ్యవహారించడానికి వీల్లేదన్న విషయం తెలిసిందే. రవాణా, పోలీసు శాఖలు రూపొందించిన నూతన నిబంధనలను పోలీలులు, రవాణాశాఖ సిబ్బంది కచ్చితంగా అమలు చేస్తుండడంతో వాహనదారులు బెంబేలెత్తి పోతుండడంవిదితమే. తప్పిదాలకు పాల్పడుతున్న వాహనదారులకు ఓవైపు జరి మానాలు విధిస్తున్న పోలీసు, రవాణా శాఖ అధికారులు ఇదే సమయంలో వాహనదారులు చేస్తున్న తప్పిదాలకు జరిమానా పాయింట్లు కూడా విధిస్తున్నారు. ఇందుకుగానూ 17 తప్పిదాలను ఎంపిక చేయగా ఈ తప్పిదాలకు విధిస్తున్న జరిమానాలపై ఇప్పటి వరకు స్పష్టత లేక పోవడంతో వాహనదారులు అయోమయానికి గురవ్వసాగారు. ఈ 17 తప్పిదాల్లో కొన్నింటికి కేవలం జరిమానాలతో సరిపుచ్చాలని నిర్ణయించిన రవాణా శాఖ వీటికి జరిమానా పాయింట్ల నుంచి తాజాగా మినహాయింపు ఇచ్చింది. శాశ్వత లైసెన్స్ కలిగిన వారు రెండేళ్ల వ్యవధిలో 12 పాయింట్లు, లెర్నింగ్ లైసెన్స్ కలిగిన వారు ఐదు పాయింట్ల జరిమానా రూపంలో కలిగి వుంటే వారి లైసెన్స్ మొదటి సారి ఏడాది పాటు ఆ తరువాత రెండేళ్లపాటు, మూడవసారి మూడేళ్ల పాటు రద్దు చేయాలని నిర్ణయించడం తెలిసిందే.

అయితే పదే పదే తప్పిదాలకు పాల్పడే వాహనదారులు తమ డ్రైవింగ్‌లో ఏదైనా లోపం వుందని భావించిన పక్షంలో వాటిని సరిదిద్దుకునేందుకు పోలీసు డ్రైవింగ్ కాలేజిలో అవకాశంకల్పించాలని పోలీసు, రవాణా విభాగాలు నిర్ణయించాయి. ఏడాదికి రెండు సార్లు ప్రతీ వాహనదారులు ఈ అవకాశాన్ని ≫2

ఉప రాష్ట్రపతి పదవికి వన్నె తెచ్చేలా పనిచేస్తా

రాజ్యసభలో అర్థవంతమైన చర్చ జరిగేలా సభను నడిపిస్తా

కావల్సింది వారసత్వ నేతలు కాదు..జనసత్వం ఉన్న నేతలు: వెంకయ్య నాయుడు 3లో

ఎస్ఆర్ఎస్‌పి భూ ఆక్రమణదారులకు

మూడేళ్ల జైలు, 40 వేల జరిమానా

'వార్త' కథనాలతో బయటపడ్డ రెండుకోట్ల సర్కారు భూమి 6లో



ఈ యేడాదే మెట్రోరైలు

ఇసుక మాఫియాను అరికట్టిన ఘనత మాదే

హిమాన్ష్ మోటార్స్ కార్యకలాపాలు ఎప్పుడో మూసివేసారు

2019లో ఎన్నికల్లో టిఆర్ఎస్‌దే అధికారం

మంత్రి హరీష్‌రావుతో ఎలాంటి విభేదాలు లేవు

మీడియాతో మంత్రి కెటిఆర్ చిట్‌చాట్

హైదరాబాద్, ఆగస్టు 9 ప్రభాతవార్త: రాష్ట్రంలో టిడిపి, వామపక్షాల ఊసేలేదని, సింహం సింగిల్‌గానే ఉంటుందని పురపాలక శాఖ మంత్రి కె.తారకరామారవు అన్నారు. కాంగ్రెస్ నేతలు భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్, జానారెడ్డి అందరూ తమకు రాజకీయ శత్రువులేనన్నారు. తెలంగాణాలో 2019 ఎన్నికల్లో కూడా అధికారం టిఆర్ఎస్‌దేనన్న ధీమాను ఆయన వ్యక్తం చేశారు. ఎంఐఎం నేత అసదుద్దిన్ ఓవైసి కూడా ఇదే విషయాన్ని చెప్పరంటూ మంత్రి కెటిఆర్ గుర్తుచేశారు. బుధవారం మంత్రి కెటిఆర్ మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు.

ఈ సందర్భంగా పలుఅంశాలను ఆయన మాట్లాడారు. బిజెపిలో ఇప్పుడున్న ఐదుగురు ఎంఎల్ఏలు గెలవడం కష్టమేనని, అయితే హైదరాబాద్‌లో మాత్రం బిజెపి ప్రతిపక్షం అన్నారు. బిజెపితో టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారన్న విషయం వాస్తవం కాదన్నారు. రాజధానిలో కాంగ్రెస్ పార్టీకి ఒక్కసీటు రాదన్నారు. ఇక హరీష్‌రావు తనకు ఎలాంటి విభేదాలు లేవని కెటిఆర్ స్పష్టం చేశారు. అన్ని విషయాల్లో తమ ఇద్దరికి క్లారిటీ ఉందని, మా ఇద్దరి కంటే ముఖ్యమంత్రి కెసిఆర్ ఆరోగ్యంగా ఉన్నారన్నారు. అందరి కంటే ఎక్కువగా నియోజకవర్గంలో ఎక్కువగా హరీష్ పర్యటిస్తుంటారని, కనీసం ఆదివారమైన రెస్ట్ తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో టిఆర్ఎస్‌కు 50శాతం ఓట్లు వస్తాయన్నారు. ఈ యేడాది నుంచే మెట్రో రైల్ సర్వీసులను ప్రారంభించాలన్న ఆలోచనలతో ఉన్నట్లు మంత్రి స్పష్టం చేశారు. మెట్రోరైలుపనులు వేగంగా పూర్తిచేయాలని ఒలిఫెంటాబ్రిడ్జి, అమీర్‌పేటలో ట్రాఫిక్ మళ్లించినట్లు తెలిపారు. మెట్రోరైల్ ప్రారంభోత్సవానికి ప్రధానమంత్రి నరేంద్రమోడీని ఆహ్వానించనున్నట్లు మంత్రి కెటిఆర్ తెలిపారు. ప్రధాని తేది ఖరారు కోసం ≫2

వార్త

మన జీవితానికి ఒక ఉద్దేశం, ఒక లక్ష్యం ఉంటే కానీ అది జీవితం అనిపించుకోదు.
-రాషెల్


దళారుల భోజ్యంగా 'భాగ్య'నగరం

దక్షిణ భారతదేశంలోని ఆదర్శంగా అనుకరణీయంగా ఉండాల్సిన హైదరాబాద్ నగరం ఎన్నో ఏళ్లుగా పాలకుల అశ్రద్ధ, కాంట్రాక్టర్ల స్వలాభాపేక్ష రాజకీయజోక్యం వీటన్నింటిని మించి దళారుల ఆధిపత్యంతో నిర్మాణాత్మకమైన అభివృద్ధివైపుఅడుగులు వేయలేక చతికిలపడిపోతున్నది. ఫలితంగా చిన్న పాటి వర్షాలకే రోడ్లు, కాలనీలు, జలమయం అవుతున్నాయి. మంగళవారం నుంచి కురుస్తున్న వర్షాలతో ఇప్పటికే అనేక కాలనీల్లోకి నీరు చేరుకున్నది. కొన్ని ప్రాంతాల్లో రోడ్లలో నీరు రావడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. చిన్నపాటి వర్షాలే ప్రజాజీవనాన్ని అస్థవ్యస్థం చేస్తున్నాయి. మరో రెండు రోజులు వర్షాలు కొనసాగే అవకాశం ఉన్నాయని వాతావరణ శాఖ అంచనాలతో లోతట్టు కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు. వాస్తవంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత టిఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. ఆ దశలో కొన్ని కార్యక్రమాలు కూడా చేపట్టారు. అయినా ఈ మూడేళ్లల్లో ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేకపోయారని చెప్పొచ్చు. స్థానిక సంస్థలకే ఆదర్శంగా ఉండాల్సిన ఈ కార్పొరేషన్ పరిస్థితి దినదినం దిగజారుతూనే ఉంది. ఒకపక్క రోడ్ల వెడల్పు పేరుతో ఇళ్లు కూలగొడుతున్నారు. మరొకపక్క రోడ్లను ఆక్రమించుకొని ఇళ్లు నిర్మిస్తున్నా పట్టించుకునేవారు లేరు. కార్పొరేషన్ నుంచి అనుమతి పొందిన ప్లాన్‌లలో ఇష్టానుసారంగా మార్పులు చేసి నిర్మిస్తున్నారు. ముఖ్యంగా గత రెండు మూడు దశాబ్దాల్లో ఎన్ని చెరువులు, కుంటలు ఆక్రమించుకున్నారో వేరే ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. చివరకు మురికి కాల్వలను కూడా వదిలిపెట్టలేదు. కొన్ని ప్రాంతాల్లోరోడ్డుపక్కనే రాత్రికిరాత్రే ప్రార్థనామందిరాలు గతంలో పెద్ద ఎత్తున వెలిశాయి. మరొకపక్క మరమ్మతుల పేరుతో రోడ్లపై కోట్లాది రూపాయలు గుమ్మరిస్తున్నారు. ఒకపక్క రోడ్లు వేస్తుంటే మరొకపక్క పెచ్చులు లేచి గుంటలు ఏర్పడుతున్నాయి. ఇక గల్లీల పరిస్థితి చెప్పాల్సిన పనిలేదు. దీనికి తోడు డ్రైనేజీల పైపుల సైజు పెంచకుండా ఇష్టానుసారంగా వందలసంఖ్యలో బహుళాంతస్థుల భవనాలకు అనుమతులు ఇస్తున్నారు. దీంతో మురికినీరు పైపుల్లో పట్టక రోడ్లపై ప్రవహిస్తున్నది. ఈ పరిణామాలు దోమలకు స్థావరాలై మలేరియా, స్వైన్‌ఫ్లూ, డెంగ్యూవంటి రోగాలను శక్తివంచన లేకుండా పెంచుతున్నాయి. వీటి నిర్మూలనకు వాడేమందులను మరిచిపోయారు.

నగర పౌరుల సౌకర్యం కోసం కార్పొరేషన్ ఏటా కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నా ఈ నిధులు ఏమైపోతున్నాయో సామాన్యులకు అర్థంకాదు. కానీ కొన్ని రోడ్లు మాత్రం గతంలో కంటే ఎంతో పరిశుభ్రంగా ఉంచుతున్నారు. వాస్తవంగా చూస్తే ఈ కార్పొరేషన్‌కు సుదీర్ఘ చరిత్ర ఉంది. నగరపాలన విభాగంఏర్పడి దాదాపు నూట నలభైఐదు ఏళ్లు అయింది. ఎక్కువసార్లు అధికారుల పాలనలోనే కొనసాగిందని చెప్పొచ్చు.


1869వరకు హైదరాబాద్ ప్రత్యేక పరిపాలనా సంస్థ అంటూ ఏమీ లేదు. మొదటిసారిగా మహమ్మద్ కులీ కుతుబ్ షాహీ కాలంలో పది చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలోని చార్మినార్ పరిసర ప్రాంతంలో పన్నెండు మొహాలాల్ (మండలాలు)గా విభజించారు. ఒక్కో మొహాలాల్‌లో వీధికి ఇరువైపులా వెయ్యి ఇళ్ల చొప్పున పన్నెండువేల ఇళ్లు నిర్మించారు. నగరపౌరులకు అవసరమైన ఆస్పత్రులు, పాఠశాలలు, ప్రార్థనా మందిరాలు నిర్మించడం ఆరంభించారు. నగరపోలీసు కమిషనర్‌గా చీఫ్ మెజిస్ట్రేట్, మున్సిపల్ కమిషనర్ అధికారాలు కూడా అప్పగించారు. 1934లో ప్రజలకు పాలక మండలిని ఎన్నుకునే అవకాశం కల్పించారు. దీంతో సిటిజన్ కౌన్సిల్ ఆవిర్భవించింది. 1942లో ప్రభుత్వాధికారులకు పాలక మండలి మధ్య వివాదం ఏర్పడటంతో కౌన్సిల్ రద్దు చేసి పాలనా బాధ్యతలు తిరిగి అధికారులకు అప్పగించారు. ఆ తర్వాత 1957లో సికిందరాబాద్‌ను కూడా హైదరాబాద్‌తో కలిపి వందమున్సిపల్ డివిజన్‌లతో కార్పొరేషన్‌గా అవతరించింది. ఇలా అంచలంచెలుగా పెరుగుతూ ఇప్పుడు నూటయాభై డివిజన్‌లతో అతిపెద్ద (గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్)గా రూపాంతరం చెందింది. ఏ పార్టీఅధికారంలో ఉన్నా మున్సిపల్ కార్పొరేషన్‌పై రాజకీయ జోక్యం అంతకంతకు పెరుగుతూనే ఉంది. చట్టం పరిధిలో నికచ్చిగా పనిచేసే అధికారులను నియమించేందుకు రాజకీయనేతలు అంగీకరించకపోవడం ఒకవేళ వారి అభీష్టానికి వ్యతిరేకంగా అధికారులను నియమించినా వారిని పనిచేయనీయకుండా అడ్డుకున్న సంఘటనలు ఎన్నోఉన్నాయి. దళారుల మాట వినని అధికారులను క్షణాల మీద బదిలీ చేయించిన సంఘటనలు కోకొల్లలు. మీరాలం ట్యాంక్ ఆక్రమణకు గురికాకుండా అడ్డుకోవడం వల్ల, అక్కడ నిర్మించిన పెద్దపెద్ద భవనాలను సైతం కూల్చివేయడంతో ఆ అధికారిణికి బదిలీ బహుమానం ఇచ్చారు. అనేకప్రాంతాల్లో కాల్వలు ఆక్రమణకు గురయ్యాయి. దీంతో నీరు ఆ కాల్వల్లో పట్టకపోవడంతో రోడ్లపైకి వచ్చేస్తున్నది. టిఆర్‌ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ అక్రమ నిర్మాణాలు, మురికి కాల్వల ఆక్రమణపై చర్యలు చేపట్టినా ఎందుకోఏమోకానీ దానికి మధ్యలోనే తిలోదకాలు ఇచ్చారు. నాలాలపై ఉన్న ఆక్రమణలు తొలగించే కార్యక్రమానికి మంగళం పాడినట్లేనని విపక్షాలు చేస్తున్న ఆరోపణలకు జరుగుతున్న సంఘటనలు బలం చేకూర్చుతున్నాయి. ఏదిఏమైనా ప్రతిష్ఠాకరమైన హైదరాబాద్ నగరాన్ని విశ్వనగరంగా తీర్చిదిద్దేందుకు త్రికరణ శుద్ధిగా రాజకీయాలకు అతీతంగా అందరూ కృషి చేయాల్సిన అవసరం ఉంది.

"స్వప్రయోజనాల కోసం కొందరు వ్యక్తులు అధికారాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడం ఆందోళన కలిగిస్తోంది."



■ కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీ

"బిజెపిని ఎదుర్కోవడంలో ప్రతిపక్షాలు రచిస్తున్న వ్యూహాలు కేవలం మాటలకే పరిమితమవుతాయి. కాని కార్యరూపం దాల్చవు."



■ జమ్మూకాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా

వినియోగదార్ల కేసుల్లో తీరని జాప్యం

మోహన్‌రావు

దేశం మొత్తం మీద వినియోగదారుల కోర్టుల్లో 4.5 లక్షలకుపైగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిలో ఎక్కువశాతం జిల్లా కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్నవే. 29 రాష్ట్రాలు, ఏడు కేంద్రపాలిత ప్రాంతాల్లో ఈ కేసులు పేరుకుపోయాయి. జిల్లాస్థాయి ఫోరమ్‌లలో సరైనసిబ్బంది లేకపోవడమే దీనికి కారణం. ఆగస్టు రెండవ తేదీ వరకు తాజా పరిస్థితిని పరిశీలిస్తే జిల్లా వినియోగదారుల కోర్టుల్లో 20 శాతం వరకు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 500 జిల్లాకోర్టు ఫోరమ్‌లలో మొత్తం 1884 ఉద్యోగాలు మంజూరుకాగా, 383 ఉద్యోగాలు భర్తీకాకుండా ఉన్నాయి. ప్రతి జిల్లా వినియోగ దారుల ఫోరానికి ప్రెసిడెంట్, సభ్యులు ఉంటారు. పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదుల సంఖ్య గత కొన్నాళ్లుగా పెరిగిపోతుండడంతో కొన్ని రాష్ట్రాల కమిషన్లు, జిల్లా ఫోరాలు కేసులు త్వరగా పరిష్కారం కావడానికి లోక్ అదాలత్‌ల సహకారం తీసుకొంటున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఈసమస్యను దృష్టిలో పెట్టుకుని జిల్లా ఫోరాల్లో అధ్యక్షుడు, సభ్యుల స్థానాలను భర్తీ చేయడానికి తగిన చర్యలు తీసు కోవాలని రాష్ట్రాలకు సూచించింది. అలా భర్తీఅయితే ఏ వినియోగదారుల ఫోరమ్ కూడా పనిచేయకుండా ఖాళీగా ఉండవని సూచించింది. ఒకవైపు కేసుల సంఖ్య పెండింగ్‌లో పెరుగుతుండగా మరోవైపు ఈ కోర్టుల పటిష్టతకు ప్రభుత్వం మంజూరు చేసే నిధుల శాతం రానురాను తగ్గిపోతోంది. 2015-16లో 2331.08 లక్షల రూపా యల వరకు నిధులు మంజూరు కాగా 2016-17లో 965.75 లక్షలకు తగ్గడం గమనార్హం.

వినియోగదారుల ఫిర్యాదుల దస్త్రాలు కొన్నేళ్లుగా పెండింగ్‌లో ఉండడానికి అనేక కారణాలు కనిపిస్తున్నాయి. ఉత్తరప్రదేశ్, హర్యానా వంటి రాష్ట్రాల్లో రాజకీయ వర్గాల పెత్తనం, ముఠాల సంస్కృతి వినియోగదారుల వేదికలను నీరుకారుస్తున్నాయి. అందుకనే కేంద్రం వినియోగదార్ల వేదికలకు న్యాయస్థానాల స్థాయిలో అధికారాలను కట్టబెట్టడానికి నడుంకట్టింది. జిల్లా, రాష్ట్రస్థాయి ఫోరాలన్నిటికీ పటిష్ఠంగా హక్కులు కల్పించ డానికి ప్రయత్నిస్తోంది. సాధారణంగా వినియోగదారుల ఫిర్యాదులు అందిన తర్వాత మూడునెలల్లో వాటిని పరిష్కరించాల్సి ఉన్నా ఏళ్లు గడుస్తున్నా పరిష్కారం కావడం లేదు. జిల్లా, రాష్ట్రస్థాయి విని యోగదార్ల వేదికల్లో వందల కొలది సిబ్బంది ఖాళీలు భర్తీ కావడంలేదు. ఫలితంగా దేశవ్యాప్తంగా దాదాపు నాలుగు లక్షల కేసులు పేరుకుపోయాయి. ప్రతి ఫోరానికి తగిన సిబ్బందిని, పోలీస్‌అధికారిని నియమించి ఎప్పటికప్పుడు వారెంట్లు జారీ అయ్యేలా చూడాలని కేంద్రం యోచిస్తోంది. ఈ విధానం సత్వరం అమలులోకి వస్తే వినియోగదారులకు జరుగుతున్న మోసాలు చాలా వరకు తగ్గు తాయి. దోషులకు శిక్షపడుతుంది.

వినియోగదారుల ఫోరాల ఉత్తర్వుల్లో ఏమాత్రం జాప్యం పనికి రాదని, అవసరమయితే అదనంగా కొన్ని ఫోరాలను ఏర్పాటు చేయడానికి కూడా కేంద్రం యోచిస్తోంది. ఈ ఉత్తర్వుల అమలులో జాప్యం, వైఫల్యం ఏమాత్రం జరిగినా 'కోర్టు ధిక్కరణ'గా భావించి శిక్ష విధించడం జరుగుతుంది. ఇవన్నీ సక్రమంగా అమలు జరగడానికి ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసే యోచన ఉంది. దాదాపు అన్నిరాష్ట్రాల్లో వినియోగదార్ల ఫోరాలు, వేదికలు ఉన్నా కనీస వసతులు లేవు. ప్రస్తుతం ఇ-కామర్స్ వంటి అత్యంత ఆధునిక సాంకేతిక పద్ధతులు అమలులోకి వచ్చాయి. ఈ పద్ధతులను సరిగ్గా అన్వయించుకుంటే వినియోగదార్ల ఫిర్యాదుల పరిష్కారం ఏమంత కష్టం కాదు. డెబిట్, క్రెడిట్ కార్డులు, ఇంటర్నెట్ ద్వారా నగదు రహిత సేవలు అందుతున్నాయి. అలాగే ఆన్‌లైన్ ద్వారా కొనుగోళ్లు జరుగుతున్నాయి. ఈ వ్యవహారాలపై తలెత్తే వివాదాల పరిష్కారానికి ఇటీవలనే బెంగళూరు జాతీయ న్యాయ విశ్వవిద్యాలయంలో మధ్యవర్తిత్వ కేంద్రం ఏర్పాటయింది. ఇటువంటి కేంద్రాలను దేశంలోని నగరాలన్నిటిలో విస్తరింపచేయాలని కేంద్ర ప్రభుత్వం సంకల్పించింది. ఈ మేరకు కొత్తగా శాసనాన్ని అమలులోకి తేడానికి బిల్లును ప్రతిపాదించింది. ఈ బిల్లు అమలులోకి వస్తే వస్తు నాణ్యతలో తేడా ఉండదు. సేవల్లోలోపాలు ఉండవు. వినియోగదారులు సంతృప్తి పడేలా అన్నీ సవ్యంగా జరుగుతాయి. ఒకవేళ ఏవైనా అక్రమాలు జరిగాయని ఫిర్యాదులు వస్తే వాటిని వెన్వెంటనే పరిష్కరించి న్యాయం చేకూరుస్తారు. దగాలు, మోసాలకు పాల్పడిన వారికి కోర్టుల రీతిలో శిక్షలు విధిస్తారు. వినియోగదారులు ఇప్పుడు ఏ సర్వీస్‌కైనా ఆన్‌లైన్ విధానాన్ని వినియోగిస్తున్నారు. ఉదాహరణకు హైదరాబాద్‌లోని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టిఎస్‌పిడిసిఎల్)లో ఇటీవల ఆన్‌లైన్ బిల్లింగ్ సరిగ్గా జరగడంలేదని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. అందువల్ల వినియోగదారులు చాలామంది ఎలక్ట్రికల్ రెవెన్యూ ఆఫీస్ (ఈఆర్ఒ), ఈసేవా కేంద్రాలనే ఆశ్రయించవలసి వస్తోంది. ఈ సందర్భంగా వినియోగదారులు ఫిర్యాదులు చేసినా ఎవరూ పట్టించుకోవడంలేదు. గ్రేటర్ హైదరా బాద్‌లో 40లక్షల విద్యుత్ కనెక్షన్ల నుంచి ప్రతినెలా విద్యుత్ బిల్లుల రూపంలో రూ.440 కోట్ల నుంచి రూ.445 కోట్ల వరకు లభిస్తోంది. కానీ డిస్కం ఖాతా ఆన్‌లైన్ ద్వారా 11 శాతం మాత్రమే ఆదాయం చేరుతోంది. రంగారెడ్డి నార్త్ సర్కిల్‌లో ఆన్‌లైన్ బిల్లింగ్ రికార్డుస్థాయిలో 20.5 శాతం నమోదవుతుండగా, హైదరాబాద్ నార్త్ సర్కిల్‌లో 17శాతం, సెంట్రల్ సౌత్‌లో 12 శాతం, రంగారెడ్డి ఈస్ట్ సర్కిల్‌లో 6 శాతం, సౌత్‌లో అత్యల్పంగా రికార్డవుతోంది. క్షేత్రస్థాయి సమ స్యలపై ఫిర్యాదు చేసినా స్పందన రావడం లేదని. ఆ ఫిర్యాదు ఏస్థాయిలో ఉందో తెలుసుకోడానికి కూడా వీలుపడడంలేదన్న విమర్శలొస్తున్నాయి.

ఇలాంటి పరిస్థితుల్లో వినియోగదారులకు కొత్తచట్టం న్యాయం చేకూరుస్తుందన్న ఆశకలుగుతోంది. సిబ్బంది నిర్లక్ష్యా నికి తావుండదు. రూ.50వేలకుపైగా బకాయిపడిన వినియోగదారల పేర్లు, సర్వీస్ నెంబర్, తదితర వివరాలు ఎప్పటికప్పుడు పరిష్కరించకపోవడంతో బకాయిదారులు, బిల్లుచెల్లించిన వినియోగదారుల పేర్లు ఒకేజాబితాలో కన్పిస్తున్నాయని కొందరు ఆగ్రహిస్తున్నారు. ఇలాంటి పొరపాట్లు జరిగేటప్పుడే వినియోగదారులు ఫోరాలను ఆశ్రయించవలసి వస్తుంది. అటువంటి ఫోరాలకు కోర్టులతో సమానంగా న్యాయపరిరక్షణ అధికారాలను కట్టబెడితే వినియోగదారులకు కచ్చితంగా రక్షణ కవచం లభించినట్టే. ❒

నితీష్‌కుమార్ నిర్ణయం చారిత్రక తప్పిదమా?

చందుపట్ల రమణ కుమార్‌రెడ్డి

అవకాశాలను అందిపుచ్చుకునేవారే విజేతలవుతారు. ఇది చరిత్ర చెప్పిన నగ్నసత్యం. బలమైన పాలక పక్షం, బలహీనమైన ప్రతిపక్షంతో నేడు భారత ప్రజాస్వామ్యం సంధికాలంలో ఉన్నది అనేది వాస్తవం. ప్రపంచంలోనే అతిపెద్దదైన భారత ప్రజాస్వామ్యం సుదర్ఘకాలం సురక్షితంగా ప్రయాణించాలి అంటే బలమైన పాలకునితో పాటు అంటే బలమైన ప్రతిపక్షం కూడా ఎంతో అవసరం. ముఖ్యంగా కేంద్ర, రాష్ట్ర సంబంధాలలో సమాఖ్య స్ఫూర్తి పారదర్శకంగా ఉండాలి అంటే బలమైన, క్రియాశీలమైన ప్రతిపక్షం ఉన్నప్పుడే అది సాధ్యం. ఏకపక్షంగా సాగిన ఏ వ్యవస్థ కూడా ఎక్కువ కాలం కొనసాగినట్టు చరిత్రలో లేదు. అటువంటి దుస్థితి భారత ప్రజాస్వామ్యానికి రాకూడదు. అంటే నరేంద్ర మోడీ లాంటి నాయకునితోపాటే అంతే బలమైన ప్రతిపక్ష నాయకుడు కూడా మనకు అవసరం.

సమకాలీన రాజకీయాలను గాలింపు వేసి చూస్తే ప్రధాన ప్రతిపక్షం నాయకత్వలేమితో బాధపడుతుంటే కమ్యూనిస్టులు గుర్తింపు కాపాడుకోవడం కోసమే కొట్టుమిట్టాడుతున్నారు. రాష్ట్రాల్లో చూస్తే స్వాతంత్ర్యం కాలం నాటి పరిస్థితులను తలపించేలా దేశంలో ప్రాంతీయ పార్టీలు, ప్రాంతీయ నాయకత్వాలు ఆయా ప్రాంతాలకే పరిమితమై అధికారం కోసం ఎత్తులు పైఎత్తులు వేసుకుంటూ జాతీయ రాజకీయాల్లో తమ పాత్రను కేవలం ప్రేక్షకపాత్రకే పరిమితం చేసుకుంటున్నాయి. అవినీతి మరకలతో మాయావతి తన పాత్రను ఉత్తరప్రదేశ్‌కే పరిమితం చేసుకుంటే, ఫైర్ బ్రాండ్ మమతా బెనర్జీ బెంగాల్ దాటి రాలేని సమస్యలతో కొట్టుమిట్టాడుతుంది. అవినీతిని ఊడిచేస్తాడనుకున్న కేజ్రీవాల్ తన ఇంటి అవినీతికి సమాధానం చెప్పుకునే పనిలో ఉన్నాడు. ఇటువంటి తరుణంలో దేశంలోని ప్రజాస్వామ్య వాదుల దృష్టంతా నితీష్‌కుమార్ వైపు మరలింది అనేది నివురు గప్పిన నిప్పులాంటి నిజం. లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ అనుంగుశిష్యునిగా నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న సోషలిస్టు నాయకునిగా, దశాబ్ద కాలానికి పైగా కేంద్ర మంత్రి, ముఖ్యమంత్రిగా అనుభవం గడించిన పరిపాలనాదక్షునిగా, అనేక సందర్భాలలో, సంక్షోభాలలో ప్రతిపక్ష కూటములకు నాయకత్వం వహించి మార్గదర్శనం చేసి ప్రభుత్వాల మీద ఒత్తిడి తెచ్చిన అపర చాణుక్యునిగా నితీష్ కుమార్ జాతీయ నాయకుడు అనేది నాలుగు దశాబ్దాల రాజకీయాలపై అవగాహన ఉన్న ఎవరైనా ఒప్పుకోవలసిన విషయమే. జాతీయస్థాయి నాయకత్వ లేమితో బాధపడుతున్న ప్రతిపక్షాలకు నాయకత్వం వహించగలిగే అవకాశం వహించాల్సిన గురుతర బాధ్యత నితీష్‌కుమార్ మీద ఎంతైనా ఉన్నది. విలువలే ఆధారంగా రాజకీయాలు నడిపిన నాటి తరానికి, పదవులే ఆలంబనగా రాజకీయాలు నడిపిస్తున్న నేటి తరానికి మధ్యవారధిగా అది వారి నైతికబాధ్యత. సమాఖ్య స్ఫూర్తికి సవాళ్లు ఎదురవుతున్న నేటి తరుణంలో కమ్ముకొస్తున్న యుద్ధమేఘాలు, దారితప్పుతున్న వితండవాదాలు జాతిని కలవరపెడుతున్న సమయంలో క్రియాశీలకంగా వ్యవహరించాల్సింది పోయి నితీష్‌కుమార్ రాజీపడిపోవడం శోచనీయం. అయినా నెలల తరబడి దాణా స్కాంలో జైలు జీవితం గడిపిన లాలు ప్రసాద్ యాదవ్‌తో పొత్తులు కుదుర్చుకున్నప్పుడు కానరాని అవినీతి, లాలూతో కలిసి ఒకవేదికపై మోడీ వ్యతిరేక ప్రచారం చేసినప్పుడు కానరాని అవినీతి, ఆర్.జె.డీతో పొత్తుల ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పుడు అగుపడని అవినీతి, కేవలం సి.బి.ఐ చార్జిషీట్ దాఖలు చేయగానే అగుపించిందా? అలా చెబితే నమ్మేంత వెర్రిమాలోకాల ప్రజలు. బ్లాక్‌మెయిల్ రాజకీయాలను ఎదుర్కోవాల్సింది పోయి పోరాట పంథానే వదిలేయడం ఎంతవరకు సమంజసం? విలువలతో కూడిన రాజకీయాలు కొనసాగాల్సిన పరిణతి చెందిన నాయకుడు కూడా పదవులే లక్ష్యంగా రాజకీయాలు చేయడం ప్రజాస్వామ్యవాదులకు ఆశనిపాతమే. మహాత్మాగాంధీ, జయప్రకాష్ నారాయణ, దీన దయాళ్ ఉపాధ్యాయ, అటల్‌బిహారీ వాజ్‌పాయ్, సర్దార్‌పటేల్, అంబేద్కర్ లాంటి ఎందరో మహానుభావులు పదవులకోసం కాకుండా బలమైన ప్రభుత్వాలకోసం, రాజకీయవిలువల పరిరక్షణ లక్ష్యంగా తమ రాజకీయ ప్రస్తానాన్ని కొనసాగించారు. వారిఅడుగుజాడల్లో నడచిన నాటితరం యువనాయకుడు నితీష్‌కుమార్ రాజకీయ జీవిత చరమాంకంలో పదవీరాజకీయాలు చేయడం బాధాకరం. నాటి మృత్యు బీహారీ నేడు మిత్రుడెలా అయ్యాడో ప్రతిపక్షానికి ప్రజాస్వామ్యవాదు లకు కాకపోయినా బిజెపికి వ్యతిరేకంగా తనకు అనుకూలంగా ఓట్లేసిన ప్రజానీకానికి చెప్పాల్సిన బాధ్యత నితీష్‌కుమార్ మీద ఉన్నది. వారికి బిజెపితో స్నేహం నల్లేరుమీద నడక ఎంత మాత్రం కాదు. జనతాదళ్ జాతీయ అధ్యక్షునిగా కాశ్మీర్ అంశం, పశువధ నిషేధం, అయోధ్య రామాలయ నిర్మాణం, వివిధరాష్ట్రాల్లో జరుగుతున్న అనైతిక సమీకరణాలు, అధికార కేంద్రీకరణ లాంటి అనేక విషయాల్లో అధికారపార్టీని సమర్థించడం ఆషామాషీ వ్యవహారంకాదు. స్వయంకృతాపరాధంతో నితీష్‌కుమార్ తన స్థాయిని జాతీయస్థాయి నుండి రాష్ట్రస్థాయికి పరిమితం చేసుకున్నాడా అనేది భవిష్యత్తే తెలుస్తుంది. ఏదిఏమైనా వారి నిర్ణయం ప్రజాస్వామ్యానికి అపశకునమే. ❒

(రచయిత: న్యాయవాది)

గర్భస్రావ చట్టంలో సవరణలు అవసరం

డాక్టర్ బి. రామకృష్ణ

అత్యాచారానికి గురైన 10ఏళ్ల బాలిక తన గర్భస్రావానికి అనుమతించాలని అభ్యర్థిస్తూ పెట్టుకున్న పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. 28 వారాల పిండాన్ని నిర్మూలించడం తల్లికి, బిడ్డకు వైద్యపరంగా ప్రమాదమేనని సుప్రీంకోర్టు హెచ్చరించింది. మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ (ఎంటిపి) యాక్టు 1971 ప్రకారం 20 వారాల లోపు పిండం ఉన్నప్పుడే గర్భస్రావం చేయించుకోవాలి తప్ప ఆ గడువు దాటిన తరువాత గర్భస్రావం చేయరాదు. అయితే గర్భిణిని రక్షించుకోడానికి కొన్ని అత్యవసర సమయాల్లో పిండానికి 20వారాలు దాటినా గర్భస్రావం చేయించుకోవచ్చని చట్టంలోని సెక్షన్ 5 సూచిస్తుంది. 1971 చట్టాన్ని సవరించారు. 20 నుంచి 24 వారాలకు పిండం వయస్సు లోఉన్నప్పటికీ గర్భస్రావం చేయించుకోవచ్చనే వెసులుబాటు కల్పించారు. అయితే ఇది గతమూడేళ్లుగా అమలుకావడం లేదు. గర్భిణులు తాము కడుపులో మోసే పిండం వయస్సు 24వారాల లోపుగా ఉన్నట్టయితే వైద్యుల సిఫారసు మేరకు గర్భ స్రావం చేయించుకోవచ్చు. అలాగే పిండం అసాధారణ అనారోగ్య పరిస్థితుల్లో ఉంటే 24 వారాలు దాటినా ఆ పిండాన్ని విచ్ఛిన్నం చేసుకోవచ్చు. లైంగిక నేరాలు పెరగడం, లైంగిక పరమైన హక్కులు మహిళ లకు కల్పించడానికి అవకాశం కల్పించడం, తమకు ఏదినచ్చితే ఆ మార్గాన్నే ఎంచుకోడానికి స్వేచ్ఛ కల్పించడం, సంతానోత్పత్తి శాతాన్ని తగ్గించుకోవాలని యత్నించడం ఇవన్నీ అవసరమైన దృష్ట్యా ఎంటిపి యాక్టును సవరించాలన్న డిమాండ్ పెరుగుతోంది. హైదరాబాద్ హైకోర్టు అడ్వకేట్ ఒకరు ఈ అంశంపై మాట్లాడుతూ 10 ఏళ్ల బాలిక విషయంలో ఇంకా జన్మించని శిశువు హక్కులపై తామేదీ న్యాయ నిర్ణయం చేయలేమని చెప్పారు. అలాగే తల్లి హక్కులు, ఈ రెండూ తులనాత్మకంగా పరిశీలించాలని అన్నారు. కడుపులో ఉన్న పిండం జీవించే హక్కును జన్మించే హక్కులో చేర్చరాదని, కానీ జీవించే హక్కు అవసరమన్నారు. ప్రస్తుతంఈ కేసులో ఆలస్యంగా గర్భస్రావానికి నిర్ణయించడం అపకారం కాదని, వైద్యపరంగా సహాయం అవసరమని, డాక్టర్లు ఆ బాలికకు భద్రత కల్పిస్తారన్న నమ్మకమే ఇక్కడ ప్రధానంగా పనిచేస్తుందన్నారు. అదింకా ప్రమాదమే అనుకుంటే ఆ బాలిక తల్లిదండ్రులు పరిస్థితులను బట్టి నిర్ణయించవలసి ఉంటుందని పేర్కొన్నారు. 20 వారాల శిశువుగల గర్భాన్ని స్రావం చేయడం భారతదేశంలో వీలవుతుందని 24 వారాల గర్భస్రావం బ్రిటన్‌లో వీలవుతుందని, కాని గర్భిణిని చంపడం రెండు హత్యలుగా కోర్టులు పరిగణిస్తాయని న్యాయ వాదులు పేర్కొన్నారు. పిండం తాలూకు జీవన విలువలను ఒక వ్యక్తిగా ఎందుకు తగ్గించాలి? ఇటువంటి ప్రశ్నలకు సమాధానం ఉండదు. వైద్యపరంగా 28 వారాల గర్భిణి అయిన 10ఏళ్ల బాలిక గర్భస్రావానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. ఎందుకంటే అది గర్భిణికి, శిశువుకు ఇద్దరికీ ప్రమాదమే. ఇది న్యాయపరంగా చర్చ నీయాంశమవుతోంది. జీవితానికి అర్థం ఉంది. పూర్తిగా జీవించే అవకాశం ఉంది. గర్భిణి జీవితాన్ని రక్షించవలసిన పరిస్థితిలో తప్పదనుకుంటే గర్భస్రావానికి అనుమతించవచ్చు.

రాజ్యాంగంలో 21 ఆర్టికల్ ప్రకారం బాధితురాలికి జీవించే హక్కు కల్పించి ఉన్నప్పటికీ ఆమె బంధువులో ఒకరు అదే పనిగా అత్యాచారం సాగించడం హక్కులకు భంగం కలిగించింది. ఆరోగ్య పరంగా విద్యావకాశాల పరంగా అభివృద్ధికి చట్టం అవకాశం కల్పించినా అవన్నీ దోచుకోవడమయింది. ఆమె వ్యక్తిగత ప్రతిష్ఠ, సన్నిహితం తదితర అవకాశాలు ప్రమాదంలో పడ్డాయి. ఇది మహిళల హక్కుల గురించి కాదు వారి గౌరవ ప్రదమయిన అవకాశాలు. ఇది బాధ నుంచి విముక్తి పొంది స్వేచ్ఛాజీవితాన్ని సాగించడం ఆ బాలిక హక్కు. తిరిగి ఆమెకు బాల్యాన్ని ప్రసాదించడమే. మనదేశంలో గర్భస్రావ పరిస్థితులు ఎక్కువగా ఇంటివద్ద నాటు పద్ధతులకు, చివరికి గర్భిణికి హాని కలిగించడానికి దారి తీస్తుంటాయి. గర్భిణిస్త్రీలు తమకున్న సంప్రదాయాల ప్రకారం గర్భస్రావానికి ఒప్పుకోరు. నెలలు ఎక్కువైన తరువాత గర్భస్రావం అంటే సుదీర్ఘ కాలం శ్రమపడక తప్పదు. అందుకనే వీలయినంత వరకు వేగంగా చేయించుకోవడం అవసరం. యువగర్భిణిలు గర్భస్రావం చేయించు కుంటే ఆరోగ్యానికి నష్టం కలుగుతుంది. గర్భిణికి రక్తహీనత ఉన్నా, ఖర్చు తక్కువగా ఉన్నా, చిన్నవయస్సు అయినా గర్భస్రావం చేయ వలసినప్పుడు అన్ని విషయాలూ ఆలోచించాల్సిందే. చాలా కుటుం బాలు అత్యాచార బాధితులైన గర్భిణిల విషయంలో కోపంగా ఉంటుంటాయి. లోకుల నిందలకు భయపడి ఏమీ చెప్పరు. ఇది గర్భస్రావం జాప్యం కాడానికి దారితీస్తుంది. దాన్ని చట్టం అనుమతించదు. గుర్తింపుపొందిన అర్హులయిన డాక్టర్లచే గర్భస్రావం చేయించకపోతే ప్రాణనష్టం ఏర్పడుతుంది. అటువంటి గర్భిణులపై ఆయా కుటుంబాలు నిరంతరం పర్యవేక్షణ ఉండాలి. భద్రత కాలం మించిపోతే గర్భిణులకు చిక్కులు ఏర్పడతాయి. నాలుగువారాల గర్భంతో ఉన్నప్పుడు గర్భస్రావం కోరుతూ కోర్టుకువెళ్తే అది ఎక్కువకాలంగా పరిగణిస్తారు. అలాంటి కేసుల్లో తీర్పు ప్రక్రియ చాలా వేగంగా జరగాలి. అంటే మూడు నాలుగు రోజుల్లోనే తీర్పు రావాలి. ఏదేమైనా ఇలాంటి కేసులను పర్యవేక్షించే యంత్రాంగం సరిగ్గా లేదనే చెప్పవచ్చు. ఇటీవల సురక్షిత గర్భస్రావాలకు సంబం ధించి సుప్రీంకోర్టు నుంచి తీర్పులు వెలువడ్డాయి. దీనిపై కొన్ని ప్రశ్నలు తలెత్తాయి. గతవారం ముగ్గురు యువతులు 20 వారాల తమ గర్భస్థ శిశువులు అనేక అసాధారణ అనారోగ్యాలతో ఉన్నందు న గర్భస్రావానికి అనుమతించాలని కోర్టును అభ్యర్థించారు. 20వారాల గర్భస్థ శిశువు కలిగిన గర్భిణికి గర్భస్రావం చేయించుకోడానికి చట్టం అనుమతిస్తుంది. అయితే గర్భిణికి భద్రత కలిగించేలా నూతన సాంకేతిక ప్రక్రియలు అమలులోకి వచ్చాయి. కాబట్టి 24 వారాల గర్భిణి అయినా గర్భస్రావం చేయించుకోవచ్చని గైనకాలజిస్టులు అభిప్రాయపడుతున్నారు. గర్భస్థపిండానికి అనారోగ్య అవలక్షణాలు ఉన్నప్పుడు 24 వారాలైనా గర్భస్రావానికి అనుమతించవచ్చని ఎంటిపి చట్టంలో వెసులుబాటు ఉంది. అదే అవకాశాన్ని అత్యాచార బాధితులకు ఆరోగ్యంతో సంబంధం లేకుండా కల్పించాలన్న అభిప్రాయం వినిపిస్తోంది. 20వారాల తరువాత గర్భస్రావాలకు సాధారణంగా అనుమతించరు. ఎందుకంటే బిడ్డ ఒక రూపానికి వస్తారు కాబట్టి. ఏడు నెలలకు బిడ్డ ఏడ్చే అవకాశం కూడా ఉంటుంది. ఆ బిడ్డకు జీవించే హక్కు ఉంటుంది. ఇది బాలల హక్కు కింద పరిగణించబడుతుంది. తల్లి యవ్వనంలో ఉంటే ఆమె గర్భిణికాడానికి తగిన పరిపూర్ణత ఉంటే నెలలన్నీ పూర్తిగా నిండాలని సూచిస్తారు. ఏదెలాగున్నా చట్టంలో కొన్ని మినహాయింపులు కల్పించడం అన్నది డాక్టర్లపరంగా గట్టిగా చర్చించవలసిన అవసరం ఉంది. అయితే ఇప్పుడు గర్భస్రావ ప్రక్రియ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, ఔషధాల వల్ల చాలా సులువయింది. 20వారాలలోగా గర్భస్రావం చేసుకోడానికి వీలున్నా వైద్యపరంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. 20 వారాలు దాటితే అనేక సమస్యలు ఎదురవుతాయి. అందుకనే గర్భిణులు కొన్ని నిబంధనలు పాటించాలి. జిల్లా మెడికల్ హెల్త్ ఆఫీసర్‌కు ముందుగా దరఖాస్తు చేసుకోవాలి. ఇద్దరు డాక్టర్లనుంచి అభిప్రాయాలు తీసుకోవాలి. గర్భంవల్ల ఎలాంటి పొరపాటు లేదా హానిజరగదని నిర్ధారణ అయితే గర్భస్రావానికి అనుమతి లభించదు. ఇలాంటి కేసుల్లో గర్భాన్ని కొనసాగించాలని గర్భిణికి సలహాఇస్తారు. గర్భిణి అవివాహితురాలైనా, లేదా సామాజిక గౌరవ దృష్ట్యా గర్భస్రావం చేయించడానికి సిద్ధపడుతుంటారు. ప్రభుత్వ ఆస్పత్రులయితే అధికారికంగా అందరికీ తెలుస్తుందన్న అభిప్రాయంతో ప్రయివేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తుంటారు. అవసరాన్ని బట్టి ప్రయివేట్ ఆస్పత్రులు డబ్బులు గుంజుకోడానికి ప్రయత్నిస్తుంటాయి. 15వేల నుంచి 20వేల వరకు డబ్బులు వసూలు చేస్తారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో చాలా వరకు గర్భస్రావాలు చేయడానికి అనుమతి ఉండదు. కొన్నిసార్లు ఆయుర్వేద ఆస్పత్రులు కూడా గర్భస్రావం చేయడానికి సిద్ధమవుతుంటాయి. ఆయుర్వేద మందులతో గర్భస్రావం సులువుగా అవుతుందని నమ్ముతుంటారు. హైదరాబాద్ వనస్థలిపురం పరిధిలో ఇటీవల ఐదు మాసాలు నిండిన ఒక యువతికి మహిళా డాక్టరు డబ్బులకు ఆశించి అబార్షన్ చేయడంతో వైద్యం వికటించి ఆ యువతి శనివారం ప్రాణాలు కోల్పోయింది. సంగారెడ్డి జిల్లాకు చెందిన యువతి బిటెక్ సెకండియర్ చదువుతూ ప్రేమలో పడి గర్భం దాల్చింది. ప్రేమికుడు ఆమెకు అబార్షన్ చేయించడానికి ప్రయత్నించాడు. అబార్షన్ చేసేందుకు అక్కడి డాక్టర్ అంగీకరించి 20వేల వరకు ఫీజు తీసుకున్నారు. అదే రోజు సాయంత్రం ఆమెకు గర్భస్రావం చేశారు. వైద్యం వికటించి ఆమె మృతి చెందింది. ఇటువంటి విషాద సంఘటనలు జరగడం వల్ల 20 వారాలు దాటిన తరువాత గర్భస్రావం చేయడానికి ఎంతవరకు వీలవుతుందన్న అభ్యంతరంపై చర్చ సాగుతోంది. గర్భిణి ప్రాణానికి హాని జరగకుండా సుశిక్షితులైన వైద్యుల సూచనలతో గర్భస్రావం చేయించవచ్చన్న అభిప్రాయాలు కూడా వెలువడుతున్నాయి. విదేశాల్లో చాలావరకు24వారాలు దాటినా గర్భస్రావానికి అనుమతిస్తున్నారు. ఆ దేశాల మాదిరిగా ఇక్కడ కూడా అవకాశం ఇస్తే ఎంతవరకు గర్భిణులకు మేలు జరుగుతుందన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఈ అవకాశాన్ని తీసుకుని ప్రైవేటు ఆస్పత్రుల వారు అక్రమంగా గర్భస్రావాలు చేయడానికి మరీ బరితెగిస్తారని మరో కోణంలో చర్చ జరుగుతోంది. అత్యాచారానికి గురైనా, లేదా ప్రేమపేరుతో వంచనకు గురైనా గర్భం దాల్చిన పరిస్థితుల్లో బాధితురాలి తల్లిదండ్రులు కుటుంబ గౌరవం చాటున దాపరికంతో వ్యవహరించకుండా వైద్య నిపుణుల సూచనలను తప్పనిసరిగా పాటిస్తే గర్భస్రావాల వల్ల హాని చాలావరకు తగ్గుతుంది. ❒

(మదర్ థెరిస్సా కేర్ సెంటర్)

ప్రజావాక్కు



రహదారులను నాశనం చేయొద్దు

రాబోవు రోజుల్లో వినాయక చవితి, దసరా ఉత్సవాలు వస్తున్నాయి. షామియనాలు, పందిళ్ల కట్టడానికి రోడ్లపై విచ్చలవిడిగా గోతులు తవ్వే కాలమిదే. లక్షలాది రూపాయలు ఖర్చు చేసి వేసిన, వేస్తున్న రోడ్లు ఏం కావాలి? వాటిపై అనుమతులు లేకుండానే గోతులు తవ్వుతున్నారు. కనుక రోడ్లు దెబ్బతినకుండా, ప్రత్యామ్నాయ పద్ధతులతో ఉత్సవాలు నిర్వహించుకోవాలి. సమాజ ఆస్తులపట్ల బాధ్యతగా వ్యవహరించే నిర్వాహక సంఘాలకు మాత్రమే అధికారులు అనుమతులు మంజూరు చేయాలి. ఉత్సవాల ఏర్పాట్ల కారణంగా రోడ్లు క్షీణదశకు చేరకుండా కాపాడాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులది, పోలీసులది. అందుకోసం తగిన విధి విధానాలను రూపొందించి వాటి గురించి విస్తృతంగా ప్రచారం చేయాలి. వాటిని ఉల్లంఘించిన వారి నుంచి నష్టపరిహారం రాబట్టాలి.

● జి.అశోక్, గోదూర్, జగిత్యాల్యజిల్లా

బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించాలి

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు చట్టాలు ఉన్నా ప్రత్యేకంగా అధికారులను నియమించినా ఆశించిన ఫలితాలు కానరావడం లేదు. బాలకార్మికుల్ని పాఠశాలల్లో చేర్పిస్తున్నామని అధికారులు చెబుతున్నా ఇంకా అనేక చోట్ల బాలలు కాయకష్టం చేస్తూనే ఉన్నారు. ఆటపాటలతో చదువులతో సరదాగాగడపాల్సిన ఎంతో మంది పిల్లలు దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. బాల కార్మికులు బయటపనిచేసి వచ్చాక ఇళ్లలో చాకిరీ చేయాల్సి ఉంటుంది. వీరికి చదువుకునే సమయం ఉండదు. 14ఏళ్ల వయసు లోపు పిల్లలు తమఇంట్లో పనికి సహాయపడవచ్చు. కాని ఇతరులు వారిని ఎలాంటి పనిచేయడానికి వినియోగించినా అది నేరమవుతుందని కఠినశిక్షలు తప్పవని ఆ మధ్య పార్లమెంటులో ఆమోదించిన కొత్త బిల్లులో పొందుపరిచారు. పిల్లలచేత పనిచేయించే తల్లిదండ్రులు సైతంజరిమానా కట్టవలసి వుంటుందని బిలుల్లో స్పష్టంచేశారు. పలుచోట్ల పనిచేస్తున్న బాలకార్మికుల్ని చూసినా ప్రలోబాలకు లోనైన అధికారులు నిర్లిప్తత ప్రదర్శిస్తున్నారు.

● వులాపు బాలకేశవులు, గిద్దలూరు, ప్రకాశంజిల్లా

విద్యార్థులకు తప్పని భారం

ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఒకటి నుండి 10వ తరగతి వరకు విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు స్కూల్ బ్యాగుల బరువును ఆగస్టు ఒకటి నుండి తగ్గించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. తరగతిని బట్టి స్కూల్ బ్యాగుల బరువు ఎంత ఉండాలో నిర్దేశించింది. ఒకటి నుండి ఐదవ తరగతి వరకు హోంవర్క్ పాఠశాలల్లోనే చేయించేలా ఆదేశించింది. కానీ స్కూల్ బ్యాగుల బరువు తగ్గుదల ఇంకా పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోలేదు. చాలా ప్రైవేట్ పాఠశాలలు ఈ ఆదేశాలు తమకేం వర్తించవన్నట్లు ప్రవర్తిస్తున్నాయి. ప్రభుత్వం వారు తప్పనిసరిగా అన్ని పాఠశాలల యాజమాన్యం వారికీ లేఖలు పంపాలి. తప్పనిసరిగా ఈ ఆదేశాలు అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలి.

● సరికొండ శ్రీనివాసరాజు, వనస్థలిపురం

చెరువులను తలపిస్తున్న రహదారులు

నిత్యం వేలాది మంది ప్రజలతో రద్దీగా ఉండే పాతగాజువాక కూడలి చిన్నపాటి వర్షం వచ్చినా వరదనీటితో నిండిపోతూ చెరువును తలపిస్తుంది. ఇందువలన ప్రయాణికులు, పాదచారులు, వాహన చోదకులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఎగువ ప్రాంతం నుండి వచ్చే వరద నీరు, పూర్తిగా కూడుకుపోయిన మురికికాలువ, లోతట్టు ప్రాంతం తదితర కారణాల వలన ఈ ప్రాంతం ఎప్పుడూ నీటితో నిండివుండి ప్రజలకు అసౌకర్యం కలిగిస్తోంది. అలాగే అనేక ప్రాంతాలలో విద్యుత్‌వైర్లు తెగిపడడం, ట్రాన్స్‌ఫార్మర్లు రిపేరుకు గురికావడం, లోవోల్టేజి తదితర కారణాల వలన పాతగాజువాక ప్రాంతవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ట్రాఫిక్‌పై సరైన నియంత్రణ లేని కారణంగా ఇక్కడ తరచుగా ట్రాఫిక్ జామ్‌లు జరుగుతుంటాయి.

● సి.ప్రతాప్, శ్రీకాకుళం

సమాచార కమిషనర్లుగా సమర్థులుండాలి

హైకోర్టు తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలలో వేర్వేరు సమాచార కమిషన్లను ప్రధాన, సమాచార కమిషనర్లను ఆరు వారాల్లో నియమించాల్సిందిగా ఫోరం ఫర్‌గుడ్ గవర్నెన్స్ దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యంలో ఆదేశించింది. వివరాల్ని దాఖలు చేయాలని సెప్టెంబరు 21వ తేదీకి తదుపరి వాయిదా వేసింది. ఈ సందర్భంలో గతంలో నిబంధనలకు విరుద్ధంగా నియామకాలు జరిపారని నలుగురు సమాచార కమిషనర్లని సుప్రీంకోర్టు తొలగించిన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రెండు తెలుగు రాష్ట్రాలు ప్రధాన సమాచారకమిషనర్లుగా, సమాచార కమిషనర్లుగా, సామాజిక సేవకులు, జర్నలిస్టులు, సమాచార హక్కుచట్ట కార్యకర్తల్ని సమర్థుల్ని పారదర్శకంగా ఎంపిక చేసి నియమించాల్సి ఉంది.

● టి.సురేష్‌కుమార్, శ్రీకాకుళం

ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి

రాష్ట్రంలో వందల సంఖ్యలో మండల విద్యాశాఖాధికారుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దాంతో ప్రభుత్వ పాఠశాలల పర్యవేక్షణ సక్రమంగా జరగడంలేదు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు తమ విధులను సక్రమంగా నిర్వర్తించడం లేదని ప్రభుత్వ పెద్దలు వాపోతున్నారు. ఆయా మండలాల్లో అధికారులు లేనిచోట్ల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులను ఇంఛార్జ్, ఎం.ఇ.ఒ.లుగా నియమిస్తున్నారు. దాంతో ఒకవైపు తమ సొంత పాఠశాల విధులను నిర్వహిస్తూనే మరోవైపు మండల విద్యాశాఖ బాధ్యతలనూ చక్కబెట్టలేక సతమతమవుతున్నారు. ఈ మొత్తం వ్యవహారం పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఇష్టారాజ్యంగా వ్యవహరించడానికి దారితీస్తోంది.

● పి.శ్రీనివాస్, హైదరాబాద్

నైతిక విలువలను పెంచాలి

రానురాను సమాజంలో నైతిక విలువలు నశించిపోతున్నాయి. విద్యార్థి దశ నుండే మానవులకు సత్ప్రవర్తన అలవడటం లేదు. పాఠశాల దశ నుండే నైతిక విలువల ఆవశ్యకత ఉంది. సబ్జెక్టుతో సంబంధం లేకుండా ప్రతిఉపాధ్యాయుడు ప్రతి తరగతికి సంవత్సరంలో కనీసం 30 కథలైనా చెప్పడం లక్ష్యంగా పెట్టుకోవాలి.

● కె.రామకృష్ణ, నల్గొండ

ఎడిట్ పేజీకి... ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

సబ్సిడీ రుణాలకు కార్యాచరణ ప్రణాళిక

ఆగస్టు 15 లోగా లబ్దిదారుల ఎంపిక

ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త: వివిధ ఫైనాన్స్ కార్పొరేషన్లద్వారా బ్యాంకు లింకేజి సబ్సిడీ రుణాలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళికను ప్రకటించింది. ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీ సంక్షేమ శాఖలకు సంబంధించిన కార్పొరేషన్ల ద్వారా 2017-18 ఆర్థిక సంవత్సరానికి గాను అందించే బ్యాంకు లింకేజీ సబ్సిడీ రుణాలకు లబ్దిదారుల ఎంపిక, గ్రౌండింగ్, అప్‌లోడింగ్, యుటిలైజేషన్ సర్టిఫికెట్స్ తదితర అంశాలకు సంబంధించిన కార్యాచరణను ప్రకటించారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. కార్యాచరణ ప్రకారం ఆగష్టు 15 లోగా లబ్దిదారుల ఎంపిక, ఆగష్టు 31లోగా డాక్యుమెంటేషన్, బ్యాంకు ఖాతాలు తెరువడం, సెప్టెంబర్ 15నాటికి షాంక్షన్స్, సెప్టెంబర్ 30 లోగా గ్రౌండింగ్ 10 అక్టోబర్ నుండి థర్డ్ పార్టీ వెరిఫికేషన్ ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. 2014-15, 2015-16, 2016-17 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి యూనిట్ల గ్రౌండింగ్ ఆగష్టు 31, 2017లోగా పూర్తి చేయాలని నిర్ణయించారు. వీటికి సంబంధించి యూనిట్స్ గ్రౌండింగ్, అప్‌లోడింగ్, సర్టిఫికెట్ల యుటిలైజేషన్ తదితర పనులు పూర్తి చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. యాక్షన్‌ప్లాన్ అమలుకు స్టేట్ లెవల్ బ్యాంకర్స్ కమిటీతో చర్చించాలని సూచించారు. స్క్రీనింగ్ కమ్ సెలక్షన్ కమిటీ మెంబర్ కన్వీనర్‌లు స్క్రీనింగ్ కమిటీ సమావేశాల షెడ్యూలును ఖరారు చేయడం, సంబంధిత బ్యాంకు మేనేజర్లతో చర్చించి ఫైనలైజ్ చేయడం, లబ్దిదారుల జాబితాను తయారు చేయడం, ఎంపికైన లబ్దిదారుల జాబితాను 72 గంటల్లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది.

ఎంబిసి కార్పొరేషన్ ఇన్‌ఛార్జి ఎండిగా నాగభూషణం

హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త: రాష్ట్ర మోస్ట్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ (ఎంబీసీ) వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు ఇన్‌ఛార్జి మేనేజింగ్ డైరెక్టరును నియమించారు. ఎపి వాషర్‌మెన్ కో-ఆపరేటివ్ సొసైటీస్ ఫెడరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ బి.నాగభూషణమ్‌కు ఎంబీసీ ఇన్‌ఛార్జి ఎండీగా అదనపు బాధ్యతలు అప్పగించారు. తదుపరి ఉత్తర్వులు జారీ అయ్యే వరకు ఆయన ఇంచార్జి ఎండిగా బాధ్యతలు నిర్వహిస్తారని ప్రభుత్వం పేర్కొంది. ఈమేరకు ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది.

బాక్సైట్ తవ్వకాల నిలిపివేత

విశాఖపట్నం, ఆగస్టు 9, ప్రభాతవార్త: బాక్సైట్ తవ్వకాలు పూర్తిగా నిలిపివేస్తున్నట్లు సిఎం చంద్రబాబు ప్రకటించారు. బుధవారం అరకులో జరిగిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. గిరిజనుల మనోభావాలను అర్థం చేసుకుని తాను ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. ఆదివాసీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. బాక్సైట్ తవ్వకాలవల్ల గిరిజనులు ఇబ్బందిపడకూడదన్న ఉద్దేశంతో తాను ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు.

విశాఖలో స్టార్ట్ అప్ అగ్రిటెక్ యాసిలిరేటర్ ఏర్పాటు

మంత్రి నారా లోకేష్‌తో గ్యాస్ట్రో ట్రోప్ ప్రతినిధి భేటీ

విజయవాడ, ఆగస్టు 9, ప్రభాతవార్త: ఫీల్డ్ టూ ఫోర్క్ ఆలోచనతో విశాఖపట్నంలో స్టార్ట్ అప్ అగ్రిటెక్ యాసిలిరేటర్ ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర ఐటిశాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు. బుధవారం వెలగపూడి సచివాలయంలో మంత్రి నారా లోకేష్‌తో గ్యాస్ట్రో ట్రోప్ ప్రతినిధి నాహో షిగెటా సమావేశం అయ్యారు. జపాన్‌లో ఏర్పాటు చేసిన యాసిలిరేటర్‌లో అనేక స్టార్ అప్ కంపెనీలు ఏర్పాటు అయ్యాయని, వ్యవసాయ, ఆక్వా రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి అగ్రిటెక్ యాసిలిరేటర్ ఎంతగానో ఉపయోగపడిందని మంత్రి నారా లోకేష్‌కు గ్యాస్ట్రో ట్రోప్ ప్రతినిధి నాహో షిగెటా వివరించారు. వ్యవసాయం, ఆక్వా కల్చర్‌లో పెట్టుబడి ఖర్చు తగ్గించడం, ఉత్పత్తి పెంచడం, ఆహార పదార్థాల అధునాతన ప్రోసెస్సింగ్, మార్కెటింగ్‌లో స్టార్ అప్ కంపెనీలు ఏర్పాటు అయ్యే విధంగా యాసిలిరేటర్ ఏర్పాటు చేయాలని మంత్రి నారా లోకేష సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలి అని మార్గానిర్దేశం చేశారన్నారు. అగ్రిటెక్ యాసిలిరేటర్ ఏర్పాటుకు ఏపీ ఇన్నోవేషన్ సొసైటీ ద్వారా పూర్తి సహాకారం అందిస్తామని తెలిపారు. వ్యవసాయం చెయ్యడానికి యువత ముందుకు వచ్చే విధంగా వ్యవసాయాన్ని లాభదాయకంగా తయారు చేసే నూతన ఆలోచనలకు, నూతన ఆవిష్కరణలకు పెద్దపీట వేస్తామని మంత్రి లోకేష్ తెలిపారు.



బుధవారం సచివాలయంలో గ్యాస్ట్రో ట్రోప్ ప్రతినిధితో మాట్లాడుతున్న మంత్రి లోకేష్

నేడు మంత్రి లోకేష్ ఢిల్లీ పర్యటన

ఆగస్టు 10న రాష్ట్ర ఐటిశాఖ మంత్రి నారా లోకేష్ ఢిల్లీలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా కేంద్ర పంచాయితీరాజ్‌శాఖ మంత్రి నరేంద్రసింగ్ తోమర్, కార్యదర్శి జితేందర్ సింగ్, కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ కార్యదర్శి అమర్జీత్ సిన్హాలను మంత్రి లోకేష్ కలవనున్నారు. ఉపాధి హామీ పథకంలో రాష్ట్రానికి రావాల్సిన మెటీరియల్ బడ్జెట్ కింద రావాల్సిన 1351.81కోట్లు, లేబర్ బడ్జెట్ కింద రావాల్సిన రూ.600కోట్లు నిధులు త్వరితగతిన విడుదల చేయాలని ఈ సందర్భంగా కేంద్రమంత్రిని కోరనున్నారు. గత ప్రభుత్వ హయంలో 2207నివాస ప్రాంతాలకు రోడ్డు సౌకర్యం లేకపోయినా కనెక్టెడ్ హ్యాబిటేషన్స్‌గా కేంద్ర ప్రభుత్వానికి తప్పుడు సమాచారం ఇచ్చారని, వాటిని తిరిగి రోడ్డు సౌకర్యంలేని నివాస ప్రాంతాలుగా గుర్తించి 4772కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం కోసం రూ.3185కోట్లు ఖర్చు అవుతుందని దీనికి కేంద్ర సహాయం కావాలని మంత్రి లోకేష్ కోరనున్నారు. మరుగుదొడ్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నుండి స్వచ్ఛ్ ఆంధ్ర కార్పొరేషన్‌కు రావాల్సిన రెండో విడత నిధులు రూ.165కోట్లు విడుదల చేయాలని కోరనున్నారు. జాతీయ గ్రామీణ తాగునీటి సరఫరా పథకం కింద రావాల్సిన నిధులు, సోలార్ ఆధారిత నీటి సరఫరా పథకం రావాల్సిన నిధులు, ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాల్లో నీటి శుద్ధి కేంద్రాల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వ సహాయం కోరనున్నారు.

సుబాబుల్ రైతులకు వారు కోరినట్లే ..

గిట్టుబాటు ధర చెల్లింపు చేయిస్తాం

కాగితపు మిల్లులు ప్రభుత్వ ఉత్తర్వులను బేఖాతరు చేస్తే చూస్తూ ఊరుకోం: మంత్రి దేవినేని



బుధవారం విజయవాడ సుబాబుల్ సమస్యలపై కాగితపు మిల్లుల ప్రతినిధుల సమావేశమైన మంత్రి దేవినేని

నందిగామ, ఆగస్టు 9, ప్రభాతవార్త: సుబాబుల్ రైతులకు వారు కోరినట్లే గిట్టుబాటు ధర చెల్లింపు చేయిస్తామని ఎపి జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు బుధవారం స్పష్టం చేసారు.ఈ విషయంలో కాగితపు మిల్లుల యాజమాన్యాలు ప్రభుత్వ నిర్ణయించిన ధరను చెల్లించకున్నా,సంబంధిత ఉత్తర్వులను బేఖాతరుచేస్తే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. విజయవాడ సబ్‌కలెక్టరు కార్యాలయంలో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ప్రత్యేక కమీషనర్ ఐ.శ్యాముల్ ఆనంద్‌కుమార్, ఎపి, ఐటిసి కాగితపు మిల్లుల ప్రతినిధులు, కృష్ణ, గుంటూరు, ప్రకాశం ఎఎంసీల చైర్మన్లు, కార్యదర్శులు, ఇతర అధికారులతో సమావేశాన్ని మంత్రి ఉమా ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో ఆయన సుబాబుల్ రైతాంగ సమస్యలపై సమగ్రం చర్చించారు. సుబాబుల్‌తోట పెంపకానికి రైతాంగం అనేక వ్యయ ప్రయాసాలకు గురవుతుందన్నారు. రైతులు సుబాబుల్ కర్ర కోతకోస్తారు. తీరా వారు కర్రకు గిట్టుబాటు ధర చెల్లించే విషయంలో కాగితపు మిల్లుల యాజమాన్యాలు వ్యవహారిస్తున్నతీరు రైతును కృంగదీస్తుందన్నారు. ఇప్పటికే పొగాకు రైతులు వ్యాపారుల మాయాజాలంతో తమకు జరుగుతున్న అన్యాయాన్ని గమనించి సాగు మానుకున్నారన్నారు.కాగితపు మిల్లుల ప్రతినిధులు రైతుకు సరయిన గిట్టుబాటు ధరను చెల్లించకుండా,వ్యాపార సూత్రాలను అమలుచేయాలని ప్రయత్నిస్తే నష్టపోతారన్నారు. రైతులు సుబాబుల్ సాగు నిలిపేస్తే కాగితపు మిల్లుల పరిస్థితి ఏమవుతుందో ఆలోచించాలన్నారు.సుబాబుల్ కొనుగోళ్ళు ఎఎంసీల ద్వారా జరుగలన్నారు.దళారీలచోరబాటును నియంత్రించాలనా న్నరు.ఈ దశలో నందిగామ ఎఎంసీ మాజీ చైర్మన్ కోటవీరబాబు జివో నెంబరు140 ప్రకారం టన్ను సుబాబుల్ చెల్లించాల్సివుండగా రవాణా చార్జీల కింద రైతులనుంచి కాగితపు మిల్లులు రూ.500 తగ్గించి ఇస్తున్నారని మంత్రి దృష్టికి తీసుకుని వచ్చారు.గుంటూరు జిల్లాలో ధర తక్కువగా వున్నచోట కొనుగోళ్ళను కాగితపు మిల్లు ప్రోత్సహిస్తున్నాయన్నారు.దీనిపై తీవ్రంగా స్పందించిన మంత్రి కాగితపు మిల్లులు రాష్ట్రామంతటా ఒకే గిట్టుబాటు ధరను రైతులకు చెల్లించాలన్నారు.అవసరమయితే 140 జివోను సవరిస్తామన్నారు. కాగితపు మిల్లులకు ప్రభుత్వ పరంగా అనేక రాయితీలిస్తుందన్నారు.అయినప్పటికి కాగితపు మిల్లులు రైతులతో ఆడుకుంటే సహించేది లేదన్నారు.రైతులకు చెల్లించే ధరలో వ్యత్యాసం చూపిస్తే సహించేది లేదన్నారు.నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఐఎఫ్ఎస్ అధికారుల బదలీ

హైదరాబాద్, అగస్టు 9, ప్రభాతవార్త: వివిధ శాఖల్లో పనిచేస్తున్న పలువురు ఐఎఫ్ఎస్ అధికారులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బదలీచేసింది. వీటికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయుష్‌లో కమిషనర్‌గా పనిచేస్తున్న రేవతిని ఫారెస్ట్‌లోని విజిలెన్స్ వింగ్‌కు చీఫ్ కంన్జర్వేటర్‌గా బదిలీ చేసింది. అలాగే ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వైస్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టరు విజయవాడ కార్యాలయంలో చీఫ్ జనరల్ మేనేజర్‌గా పనిచేస్తున్న డాక్టర్ కె గోపీనాథ్‌ను కర్నూలు సర్కిల్ అటవీ శాఖలో కన్జర్వేటర్‌గాను, పిసిసిఎఫ్ కార్యాలయంలో ఫారెస్ట్ చీఫ్ కన్జర్వేటర్‌గా పనిచేస్తున్న ఆర్‌కె సుమన్‌ను విజయవాడలోని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బయో డైవర్సిటీ బోర్డుకు మెంబర్ సెక్రటరీగా, తిరుపతిలోని ఎర్ర చందనం సంరక్షణకు సంబంధించి ప్రత్యేక టాస్క్ ఫోర్స్‌లో డిసిఎఫ్‌గా పనిచేస్తున్న బిఎన్ఎన్ మూర్తిని ఎకో టూరిజం, ఎపిఎఫ్‌డిసి ఎగ్జిక్యూటివ్ డైరక్టరుగా బదిలీ చేసినట్లు ఆ ఉత్తర్వుల్లో వెల్లడించారు. కాగా జెఎస్ఎన్ మూర్తిని ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్‌కు రిపోర్టు చేయాల్సిందిగా ఆదేశించారు.

ఇరువురు ఐఎఎస్‌ల బదలీ

రాష్ట్రంలో పనిచేస్తున్న ఇరువురు ఐఎఎస్‌లను బదలీ చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్ మరో ఉత్తర్వులో పేర్కొన్నారు.

వైద్య, కుటుంబ సంక్షేమంలో ప్రత్యేక కమిషనర్‌గా పనిచేస్తున్న సుజాతాశర్మకు ఆయుష్ కమిషనర్‌గా పూర్తి అదనపు బాధ్యతలను అప్పగించింది. అదేవిధంగా ఎపి స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టరుగా పనిచేస్తున్న మరో ఐఎఎస్ అధికారి డబ్ల్యువిఆర్ మూర్తిని ఇంటర్ కేడర్ డిప్యూటేషన్ కింద పుదుచ్చేరికి బదలీ చేసింది.

ఫారం-VI

(చట్టం-30/2013 యొక్క విభాగం 11(1) మరియు నిబంధన-19 యొక్క ఉప విభాగం (1) చూడండి)

తెలంగాణ ప్రభుత్వం

రెవిన్యూ (LA) శాఖ

లేదా

కలెక్టరు/జాయింట్ కలెక్టరు/స్పెషల్ కలెక్టరు(LA)/SDC(LA)

ప్రాథమిక ప్రకటన

No. AA/65/2016 తేదీ: 05.08.2017

హైదరాబాద్ జిల్లా యొక్క అంబర్‌పేట మండలం, అంబర్‌పేట గ్రామంలో గల 1076.28 చ.మీ లేదా 1287.37 చ.గజాల మొత్తం విస్తీర్ణం గల భూమి ప్రజోపయోగార్థం అనగా గోల్నాక పోలెంపల్లి నుండి ముకరం హోటల్ (ఆరాన్ హోటల్) (వయా) 6 నం.Xరోడ్డు మరియు అంబర్‌పేట జంక్షన్ (ఎడమవైపు ఆస్తులు) వరకు ప్రతిపాదిత 120'-00' వెడల్పు రోడ్డు కొరకు అవసరమై ఉన్నదని తెలంగాణ ప్రభుత్వం/కలెక్టరు వారు భావిస్తున్నారు.

తెలంగాణ రాష్ట్ర గజెట్ నం.22 తేదీ: 17.05.2017 తేదీన చట్టం నం.21 ఆఫ్ 2017 దాని ప్రకారం తెలంగాణ రాష్ట్రానికి దరఖాస్తులో భూసేకరణ, పునరావాసం మరియు రీసెటిల్‌మెంట్ చట్టం, 2013లో పారదర్శకత మరియు సరైన పరిహారహక్కు సవరణకు చట్టం ప్రచురించబడినది. విభాగం 10A క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2013, చట్టం 30 యొక్క ఛాప్టర్ II & III ఏర్పాట్లు మినహాయింపు ప్రకటన జారీ చేసినది. సదరు చట్టం యొక్క విభాగం 10A ప్రస్తుత సేకరణ కలిగి ఉన్నది.

అందువలన సూచించునది ఏమనగా ప్రామాణిక కొలతలు 1076.28 చ.మీ లేదా 1287.37 చ.గజాలకు కొంచెం ఎక్కువ తక్కువగా విస్తీర్ణం గల భూమి హైదరాబాద్ జిల్లా అంబర్‌పేట మండలం, అంబర్‌పేట గ్రామంలో పై సదరు ప్రాజెక్టు సేకరణ క్రింద దిగువ వివరాలు ఇవ్వబడినవి.

క్రమ సం.	భూమి వర్గీకరణ T.S.	బ్లాక్	వార్డు	కాలం సం.9	కాలం సం.10	కాలం సం.20	టైటిల్ రకం	భూమి రకం	Pre. సం.	ఆసక్తి గల వ్యక్తి పేరు& చిరునామా	సరిహద్దులు తూర్పు	పడమర	ఉత్తరం	దక్షిణం	సేకరణ క్రింద విస్తీర్ణం చ.మీ.	చ. గజాలు	చెట్లు రకం	సంఖ్య	నిర్మాణాలు రకం	ప్లింత్ ఏరియా
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14	15	16	17	18	19	20	21
1	8/4	C	160	ఎర్రయ్య	ఆబాది	-	యజమాని	ప్రైవేట్	2-2-404	యాదయ్య 2-2-404	T.S.No 10/2	రోడ్డు	రోడ్డు	T.S.No 8/3	5.11	6.11	–	–	G+2	–
2	8/3	C	160	ఎర్రయ్య	ఆబాది	-	యజమాని	ప్రైవేట్	2-2-404/ A,435/1/A	వేణుగోపాల్ అగర్వాల్, 2-2-404/ A, 435/1/A	T.S.No 10/2	రోడ్డు	T.S.No. 8/4	T.S.No 8/2	90.79	108.59	–	–	G+2	–
3	8/2	C	160	ఎర్రయ్య	ఆబాది	-	యజమాని	ప్రైవేట్	2-2-437	జె.లింగమయ్య శ్రీమతి మోరఅనిత W/o మోర మనోహర్ ప్రభు 2-2-437	T.S.No. 8/3	రోడ్డు	యజమాని భూమి యొక్క భాగం	రోడ్డు	31.77	38.00	–	–	గ్రౌండ్	–
4	10/2	C	160	జంగం శ్రీనివాస్	ఆబాది	శ్రీనివాస్ S/o జంగం వెంకయ్య	యజమాని	ప్రైవేట్	2-2-432 /A	జె.సుఖదేవ్ గౌడ్ 2-2-432/A	T.S.No 11/2	T.S.No 8/3	యజమాని భూమి యొక్క భాగం	రోడ్డు	188. 58	225. 54	–	–	G+1	–
	8/5	C	160	యాదయ్య	ఆబాది	-									25.09	30.01	-	-		-
5	11/2	C	160	బుడ్డయ్య కలలు	ఆబాది	జంగయ్య S/o మంగళ పల్లి బాలయ్య	యజమాని	ప్రైవేట్	2-2-428	లింగం గౌడ్ 2-2-428	T.S.No 11/3	T.S.No 10/2	యజమాని భూమి యొక్క భాగం	రోడ్డు	72.74	87.00	–	–	G+1	–
6	11/3	C	160	బుడ్డయ్య కలలు	ఆబాది	జంగయ్య S/o మంగళ పల్లి బాలయ్య	యజమాని	ప్రైవేట్	2-2-425	ఎమ్.బాలయ్య 2-2-425	T.S.No 14/2	T.S.No 11/2	యజమాని భూమి యొక్క భాగం	రోడ్డు	56.84	67.98	–	–	గ్రౌండ్	–
7	4/2	C	160	యాదయ్య	ఆబాది	అంజయ్య S/o నేమూరి రాజయ్య	యజమాని	ప్రైవేట్	2-2-421 to 424	Md.అహ్మద్ 2-2-421 to 424	T.S.No 15/2	T.S.No 11/3	యజమాని భూమి యొక్క భాగం	రోడ్డు	11.71	14.01	–	–	G+2	–
	13/2	C	160	గోళ్ళ పాపయ్య	ఆబాది	గోళ్ళ పాపయ్య									122. 83	146. 90	-	-		-
	12/2	C	160	మహ్మద్ ఓమర్	ఆబాది	మహ్మద్ ఓమర్ S/o మహ్మద్ షాకర్									11.71	14.00	-	-		-
	14/2	C	160	మహ్మద్ ఓమర్	ఆబాది	మహ్మద్ ఓమర్ S/o మహ్మద్ షాకర్									38.31	45.82	-	-		-
8	16/2	C	160	కందమ్ సత్తెమ్మ	ఆబాది	ఈశ్వరయ్య S/o పంజల కిష్టయ్య	యజమాని	ప్రైవేట్	2-2-418	రాధాబాయి 2-2-418	T.S.No 15/3	T.S.No 14/2	యజమాని భూమి యొక్క భాగం	రోడ్డు	18.92	22.63	–	–	G+2	–
	15/2	C	160	-	ఆబాది	జంగయ్య S/o పంజల రామస్వామి									37.21	44.50	-	-		-
9	16/3	C	160	కందమ్ సత్తెమ్మ	ఆబాది	ఈశ్వరయ్య S/o పంజల కిష్టయ్య	యజమాని	ప్రైవేట్	2-2-418	మల్లేష్ గౌడ్ 2-2-418	రోడ్డు	T.S.No 15/2	యజమాని భూమి యొక్క భాగం	రోడ్డు	5.24	6.27	–	–	G+1	–
	15/3	C	160	-	ఆబాది	జంగయ్య S/o పంజల రామస్వామి									21.33	25.51	-	-		-
10	79/2	C	160	గోపి గారి నర్సింహ్మ	ఆబాది	గోపి నర్సింహ్మ	యజమాని	ప్రైవేట్	2-2-125	జి.నర్సయ్య 2-2-125	T.S.No 17/2	రోడ్డు	యజమాని భూమి యొక్క భాగం	రోడ్డు	64.07	76.63	–	–	G+2+ పెంట్ హౌస్	–
11	78/2	C	160	మహ్మద్ ఓమర్	ఆబాది	ఓమర్ S/o మహ్మద్ షాకర్	యజమాని	ప్రైవేట్	2-2-132	జి.రాజేందర్ గౌడ్ 2-2-132	T.S.No 77/2	T.S.No 17/2	యజమాని భూమి యొక్క భాగం	రోడ్డు	11.03	13.19	–	–	ఓపెన్ ప్లేస్	–
12	77/2	C	160	సయ్యద్ హుస్సేన్	ఆబాది	దుర్గయ్య S/o దేశం జానకిరామయ్య	యజమాని	ప్రైవేట్	2-2-115	అనంత్ 2-2-115	T.S.No 77/3	T.S.No 78/2	యజమాని భూమి యొక్క భాగం	రోడ్డు	58.09	69.47	–	–	గ్రౌండ్	–
13	77/3	C	160	సయ్యద్ హుస్సేన్	ఆబాది	దుర్గయ్య S/o దేశం జానకిరామయ్య	యజమాని	ప్రైవేట్	2-2-114	డి.దుర్గయ్య 2-2-114	T.S.No 49/2	T.S.No 77/2	యజమాని భూమి యొక్క భాగం	రోడ్డు	8.55	10.22	–	–	ఓపెన్ ప్లేస్+ టీన్ షెడ్	–
14	74/2	C	160	సయ్యద్ హుస్సేన్	ఆబాది	లింగాల శివయ్య	యజమాని	ప్రైవేట్	2-2-111 to 113	లక్ష్మమ్మ 2-2-111 to113	T.S.No 74/2	T.S.No 77/3	యజమాని భూమి యొక్క భాగం	రోడ్డు	19.87	23.76	–	–	ఓపెన్ ప్లేస్	–
	76/2	C	160	ఎమ్.రంగయ్య	ఆబాది	చంద్రయ్య S/o పరిటిల్ల నర్సింహ్మ									36.97	44.22	-	-		-
15	74/3	C	160	సయ్యద్ హుస్సేన్	ఆబాది	లింగాల శివయ్య	యజమాని	ప్రైవేట్	2-2-110	సత్యనారాయణ 2-2-110	T.S.No 74/4	T.S.No 74/2	యజమాని భూమి యొక్క భాగం	రోడ్డు	10.83	12.95	–	–	గ్రౌండ్	–
	75/2	C	160	సత్యనారాయణ ప్రసాద్	ఆబాది	బీర్బల్									17.56	21.00	-	-		-
16	74/4	C	160	సయ్యద్ హుస్సేన్	ఆబాది	లింగాల శివయ్య	యజమాని	ప్రైవేట్	2-2-109	శివయ్య 2-2-109	రోడ్డు	T.S.No 74/3	యజమాని భూమి యొక్క భాగం	రోడ్డు	111 .25	133 .06	–	–	ఓపెన్+ G+4	–
														మొత్తం	1076.40	1287.37				

భూసేకరణ, పునరావాసం మరియు రీసెటిల్‌మెంట్ చట్టం, 2013 (చట్టం నం. 30/2013) లో పారదర్శకత మరియు సరైన పరిహార హక్కు యొక్క విభాగం-11 (1) యొక్క ఏర్పాట్ల క్రింద దీనికి సంబంధించిన వారందరికీ ఈ ప్రకటన ఇవ్వబడినది.

భూమి యొక్క ఒక ప్లాన్‌ను జిల్లా కలెక్టరు & జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయంలో ఏదైనా పనిరోజున పనివేళల్లో తనిఖీ చేసుకొనవచ్చును. సదరు చట్టం యొక్క విభాగం-12లో నిర్దిష్ట పరచిన మరియు ఏర్పాట్ల ప్రకారం వారి పని తగిన నిర్వహణకై అవసరమైన అన్ని ఇతర చర్యలు & సబ్ సాయిల్ లోనికి బోరు లేదా త్రవ్వుట, ఏదైనా భూమి స్థాయిలను తీసుకొనుట, భూమి సర్వే మరియు దానిలోనికి ప్రవేశించుట అధీకృత అధికారి అనగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, భూసేకరణ, GHMC, హైదరాబాద్ మరియు వారి సర్వే సిబ్బందికి, తెలంగాణ ప్రభుత్వం/కలెక్టరు-కం-తగిన ప్రభుత్వం అధికారాన్ని ఇచ్చి ఉన్నది.

చట్టం యొక్క విభాగం 11 (4) క్రింద కలెక్టరు యొక్క ముందస్తు ఆమోదన లేకుండా సదరు ప్రకటన ప్రచురణ తేదీ నుండి సదరు భూమి/ఆస్తిపై ఏదైనా సమస్యలను సృష్టించుట లేదా ఏదైనా లావాదేవీ లేదా ఏదైనా భూమి లావాదేవీ అనగా అమ్మకం/కొనుగోలు వగైరాలను ఏ వ్యక్తి చేయరాదు.

సేకరణ విషయంలో ఏదైనా అభ్యంతరాలను, జిల్లా కలెక్టరు/స్పెషల్ డిప్యూటీ కలెక్టరు, L.A, GHMC, హైదరాబాద్ వారి సమక్షానికి చట్టం యొక్క విభాగం 15 క్రింద ఏర్పాటు చేసిన విధంగా ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 60 (అరవై రోజులు)లోగా ఫైల్ చేయవచ్చును.

ప్రదేశం: హైదరాబాద్

తేదీ: 05.08.2017

R.O.No.14/LA/CPRO/GHMC/2017-18

జిల్లా కలెక్టరు

హైదరాబాద్ జిల్లా

ఆదివాసీల హక్కుల సాధనకోసం కృషి చేసిన యోధుడు కొమురంభీమ్

షెడ్యూల్డ్ కులాల కమిషన్ సభ్యుడు డా. హెచ్.కె.నాగు



బుధవారం హైదరాబాద్‌లో కుమరంభీమ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న షెడ్యూల్డ్ కులాల కమిషన్ సభ్యుడు డా. హెచ్.కె.నాగు, తదితరులు

హైదరాబాద్ (కవాడిగూడ), ఆగస్టు 9 ప్రభాతవార్త: జల్, జంగిల్, జమీన్ నినాదంతో ఆదివాసీల హక్కుల సాధనకోసం కుమరంభీమ్ కృషిచేశారని, ఆయన ఆశయసాధనకోసం ఆదివాసీలుపాటు పడాల్సిన అవసరం ఉందని షెడ్యూల్డ్ కులాల కమిషన్ సభ్యుడు డా. హెచ్.కె.నాగు అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ గిరిజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధ వారం టాంక్‌బండ్‌పై నున్న కుమరంభీమ్ విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా హెచ్.కె.నాగు మాట్లాడుతూ నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాటం సాగించిన యోధుడు కుమరంభీమ్ అని కొనియాడారు. తమ జనాభా ఎంతో రిజర్వేషన్ కూడా అంతే అమలు చేయాలని అప్పుడే గిరిజనులు అప్పుడే అభివృద్ది చెందుతారన్నారు. గిరిజనులకు ఇచ్చిన హామీని ప్రభుత్వం వెంటనేఅమలుచేసి రిజర్వేషన్లు అమలు చేయాలనికోరారు. ఐక్యరాజ్యసమితి నిర్ణయించిన ప్రకారం ఆగస్టు 9ని ప్రపంచ ఆదివాసీ దినోత్సవంగా ప్రభుత్వం అధికారికంగా జరపాలని, అదే విధంగా గిరిజన దేవతల ఉత్సవాలు, గిరిజన వీరుల జయంతులను ప్రభుత్వం అధికారికంగా ఘనంగా జరపాలన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ప్రకారం గిరిజనులకు రావాల్సిన హక్కులు, చట్టాలు సక్రమంగా అమలు జరిగేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. గిరిజన హాస్టళ్లలో జరుగుతున్న అవినీతిని అరికట్టి, విద్యార్థులకు సకాలంలో స్కాలర్‌షిప్‌లు అందించాలన్నారు. వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన గిరిజనులు ఈ కార్యక్రమంలో పాల్గొని కుమరంభీమ్‌కు నివాళులర్పించారు.

ప్రపంచ తెలుగు మహా సభలకు చురుగ్గా ఏర్పాట్లు

- దేశ విదేశాల నుంచి 8 వేల మందికి పైగా ప్రతినిధులు

- రాష్ట్రంలో తొలిసారిగా భాషా, సాంస్కృతిక సదస్సు

హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించ తలపెట్టిన ప్రపంచ తెలుగు మహాసభలకు ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి. ప్రస్తుత ఆధునిక సమాజంలో తెలుగు భాషకు ప్రాధాన్యం రోజురోజుకూ తగ్గిపోతున్న తరుణంలో తిరిగి పూర్వ వైభవం తీసుకొచ్చే లక్ష్యంతో ఈ మహాసభలను నిర్వహిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తరువాత తెలుగు భాషకు సంబంధించి తొలి సారిగా అంతర్జాతీయ స్థాయిలో జరుగనున్న సదస్సు కావడంతో అందుకు తగిన విధంగా ఏర్పాట్లను చేస్తున్నారు. అక్టోబర్ 22 నుంచి 28 వరకు ఈ మహాసభలు జరుగనున్నాయి. ఈ మహాసభలకు సంబంధించిన లోగోను ఇప్పటికే సీఎం కేసీఆర్ విడుదల చేశారు. ప్రపంచ తెలుగు మహా సభలను నిర్వహించనున్నట్టు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన వెంటనే అంతర్జాతీయంగా సాహితీ ప్రియులు, భాషాభిమానుల నుంచి విశేష స్పందన లభించింది. అంతర్జాతీయ సదస్సు అయినందున ప్రపంచంలోని అన్ని దేశాల నుంచి అతిథులను ఈ సభలకు ఆహ్వానిస్తుండగా, దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి మరో 1000 మంది భాషావేత్తలు, కవులు, కళాకారులు, సాహితీవేత్తలు, తెలుగు భాషాభిమానులను ఆహ్వానిస్తున్నారు. ఇక మహాసభల నిర్వహణకు వేదికైన తెలంగాణ రాష్ట్రం నుంచి దాదాపు 3 నుంచి 4000 మంది కవులు, కళాకారులు, భాషాభిమానులు హాజరవుతారని అంచనా వేస్తున్నారు. ఈ సభలలో భాగంగా ప్రతీ రోజు తెలుగు భాషపై చర్చాగోష్టులు, సభలు, సమావేశాలు నిర్వహించనున్నారు. సభల వేదిక ప్రధాన వేదిక అయిన ఎల్బీ స్టేడియంతో పాటు తెలుగు విశ్వవిద్యాలయం, జూబ్లీ హాల్, రవీంద్రభారతి, ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియం వంటి వేదికలపై ప్రతీ రోజు ఉదయం సభలు, సాహితీ చర్చా గోష్టులతో పాటు సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా, ప్రపంచ తెలుగు మహాసభల నిర్వహణపై తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ నందిని సిధారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో తొలిసారిగా జరుగనున్నందున వీటి విజయవంతానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. సమాజంలో ఇంగ్లీషు, హిందీ వంటి ఇతర భాషల ప్రభావం కారణంగా తెలుగు మరుగునపడి పోతున్నదనీ, ఎంతో ప్రాచీనమైన తెలుగు భాషకు పునరుజ్జీవం కల్పించడమే ఈ సభ లక్ష్యమన్నారు. మహాసభలలో ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలి ? అనే విషయంపై ఇప్పటికే సీఎం కేసీఆర్ తగిన సలహాలు, సూచనలు అందజేశారనీ, ఇక తుది కార్యక్రమం కోసం మరోసారి ఆయనతో చర్చించనున్నట్లు చెప్పారు.

విక్రం సహా ఐదుగురిని కస్టడీలోకి తీసుకున్న పోలీసులు

విక్రంను నాలుగున్నర గంటల పాటు విచారించి తిరిగి జైలుకు తరలింపు

హైదరాబాద్, (పంజగుట్ట) ఆగస్టు 9, ప్రభాతవార్త: యువజన కాంగ్రెస్ పార్టీ నాయకుడు విక్రం గౌడ్ ఇంట్లో జరిగిన కాల్పుల ఘటనపై పూర్తి స్థాయిలో నిజానిజాలు వెలికితీసేందుకు విక్రం సహా ఈ కేసులో నిందితులుగా వున్న నందకుమార్ అలియాస్ నందు, గోవింద్ రెడ్డి, షేక్ అహ్మద్ ఖాన్, రయీస్ ఖాన్, బాబూజాన్‌లను బం జారాహిల్స్ పోలీసులు బుధవారం కస్టడీలోకి తీసుకున్నారు. ఈ కేసులో మరిన్ని నిజాలు వెలికి తీసేందుకు అందరు నిందితులను కస్టడీకి ఇవ్వాలని బంజారాహిల్స్ పోలీసులు నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా దీనిపై విచారించిన కోర్టు విక్రం గౌడ్‌కు ఒక రోజు, మిగతా ఐదుగురికి మూడు రోజుల కస్టడీకి ఇస్తూ మంగళవారం ఆదేశించడం తెలిసిందే. కోర్టు ఆదేశాల మేరకు చంచల్‌గూడ జైల్లో వున్న నిందితులను బంజారాహిల్స్ పోలీసులు బుధవారం ఉదయం పది గంటల ప్రాంతంలో తమ కస్టడీలోకి తీసుకుని మొదట ఉస్మానియా ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించి ఆనక బంజారాహిల్స్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. దీని తరువాత మొదట విక్రం గౌడ్‌ను ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం మూడున్నర గంటల వరకు విచారించారు. విచారణ క్రమంలో విక్రం గౌడ్‌ను ఫిలింనగర్‌లోని అతని ఇంటికి తరలించి అక్కడ కొద్దిసేపు విచారించారు. కాల్పుల డ్రామాలో భాగంగా ఒక తుపాకిని, 20 తూటాలను విక్రం గౌడ్ కొనడం తెలిసిందే. ఈ తుపాకిని మరో నిందితుడైన మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌కు చెందిన రయీస్ ఖాన్ నుంచి కొనడం విదితమే. అయితే కాల్పుల సమయంలో కేవలం మూడు తూటాలనే వాడగా మిగతా తూటాల సంగతిని తేల్చేందుకు పోలీసులు విక్రం గౌడ్‌ను బుధవారం ప్రశ్నించారు. అయితే ఈ బుల్లెట్లకు సంబంధించిన సమాచారాన్ని అతడు పోలీసులకు చెప్పలేదని తెలుస్తోంది. బుల్లెట్ల సంగతి తనకు తెలియదని విక్రం గౌడ్ పదే పదే చెప్పాడని సమాచారం. చివరకు దీనిపై నిజాలు రాబట్టేందుకు అతన్ని ఇంటికి తీసుకువెళ్లి విచారించినా ప్రయోజనం లేక పోయిందని తెలిసింది. విచారణలో భాగంగా విక్రంతో పాటు మిగతా నిందితులను పక్కన వుంచిన పోలీసులు భిన్నమైన ప్రశ్నలు వేశారని సమాచారం. కా ల్పుల డ్రామా వెనుక వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల నుంచి సానుభూతి పొందడం, ఇదే సమయంలో తన రాజకీయ ప్రత్యర్థులను చిత్తు చేయడం, రుణాలు ఇచ్చిన వారిని బెదిరించడం మాత్రమే వుందా...? మరేదైనా కారణం వుందా....? అనే అంశాలపై పోలీసుల విచారణ సాగిందని తెలిసింది. కాగా విక్రం గౌడ్ ఒక రోజు కస్టడీ ముగియడంతో అతన్ని పోలీసులు సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో చంచల్‌గూడ జైలుకు తరలించారు. మిగతా ఐదుగురు నిందితులను పోలీసు స్టేషన్‌లోనే విచా రించారు. వీరి విచారణ శుక్రవారం వరకు కొనసాగనుంది.

చేనేతవృత్తి నేపథ్యం తెలిపిన 'పడుగు పేకలు': మంత్రి కెటిఆర్



బుధవారం హైదరాబాద్‌లో పడుగు పేకలు కథల సంపుటిని ఆవిష్కరిస్తున్న మంత్రి కెటిఆర్, రమణాచారి, మామిడి హరికృష్ణ, సంగిశెట్టి శ్రీనివాస్ తదితరులు

హైదరాబాద్ (నాంపల్లి), ఆగస్టు 9, ప్రభాతవార్త: చేనేత వృత్తి నేపథ్యంగా వచ్చిన తెలుగు కథల్ని ఇలా సంకలం చేయడం చేయడం అభినందనీయమని, నేత వృత్తి బ్రతుకుల నేపథ్యం తెలుసుకునేందుకు ఈ సంకలనం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలంగాణ రాష్ట్ర ఐటి, మున్సిపల్‌శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. చేనేత బ్రతుకుల నేపథ్యంగా 1924 నుండి 2016 వరకు వచ్చిన కథల్లోంచి ఎంపికచేసిన 58 కథలు, 568 పేజీల సంగిశెట్టి శ్రీనివాస్, డా. మేడికుర్తి ఓబులేసు, వెల్దండి శ్రీధర్‌ల సంయుక్త సంపాదకత్వంలో రూపొందిన 'పడుగు పేకలు' (చేనేత కథలు) సంపుటిని బుధవారం ఉదయం కెటిఆర్ తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు చైర్మన్ డా. కె.వి.రమణాచారి, పుస్తక సంపాదకుల్లో ఒకరైన సంగిశెట్టి శ్రీనివాస్, ముఖ్యమంత్రి కార్యాలయ ప్రత్యేకాధికారి దేశపతి శ్రీనివాస్, నగర మేయర్ బొంతు రామ్మోహన్, ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి, భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణ, పత్తిపాక మోహన్, వారాల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ఆదాయం కన్న.. ప్రాణాలు మిన్న..

- ఇసుక మాఫియాతోనే ప్రాణాలు పోతున్నాయి

- 18 మంది పోలీసులను సస్పెండ్ చేయాలి: నేరెళ్ల బాధితులు ఆవేదన



బుధవారం రాజన్న సిరిసిల్లజిల్లా వేములవాడలో మీడియాతో మాట్లాడుతున్న నేరెళ్ల బాధితులు

వేములవాడ (రాజన్న సిరిసిల్ల),అగస్టు 9,ప్రభాతవార్త: ప్రజల ప్రాణాలకంటే ప్రభుత్వానికి ఆదాయమే మిన్నగా కనుబడుతుందా..? అని నేరెళ్ల ఘటనలో చిత్రహింసలకు గురైన పెంట బాణయ్య, కోల హరీశ్, చిట్యాల బాలరాజు, బత్తు మహేశ్, పసుల ఈశ్వర్‌కుమార్, గంధం గోపాల్‌లు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం రాజన్న సిరిసిల్లా జిల్లా వేములవాడ పట్టణంలో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులు విలేకరులతో మాట్లాడుతూ ఇసుక మాఫియా ధనదాహంతోనే మితిమీరిన వేగంతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వాహనాలు నడుపడంతో దళితుల ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే నెలలో, ఒకే మండలంలో నలుగురు ప్రాణాలు గాలిలో కలిసినా.. ఈ ప్రభుత్వానికి ఇసుక వల్ల వచ్చే ఆదాయం మాత్రమే గణిస్తున్నారే తప్ప హరించిన ప్రాణాలు గూర్చి మాట్లాడటం లేదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక మాఫియాను అడ్డుకోవడానికి ప్రయత్నించిన మమ్మల్ని రాజకీయంగా ఇరికించారు. 40 రోజుల పాటు మమ్మల్ని పట్టుకొని పోలీసులు చిత్రహింసలకు గురి చేసిన వైనంపై కేంద్ర స్థాయిలో స్పందించారు తప్ప.. ఇదే నియోజకవర్గంలోని మంత్రికి మా రోధనలు వినిపించలేదా..? అని ప్రశ్నించారు. గత రెండు రోజుల క్రితం మమ్మల్ని పరామర్శించడానికి వచ్చిన మంత్రికి బిజెపి నేతలు లేకుంటే తమ నెల దినం కూడా చేసేవారని కన్నీటి పర్యాంతమైన ఆయన స్పందించలేదన్నారు. ఎలాంటి స్పష్టమైన హామి ఇవ్వకుండా వైద్య ఖర్చులు మాత్రం భరిస్తామని వెల్లడించడం హాస్యాస్పదమన్నారు. కండిషన్ బేలును సడలించడం కోసం జిల్లా కలెక్టర్‌తో సంప్రదిస్తున్నామని చెప్పారే తప్ప స్పష్టత ఇవ్వలేదన్నారు. శివుడు ఆజ్ఞ లేనిదే చీమైన కుట్టదన్నట్లు మంత్రికి తెలియకుండా బాధితులను చిత్రహింసలకు గురి చేసే ధైర్యం పోలీసులకు ఎక్కడిదని ప్రశ్నించారు. వీళ్లే కేసులు పెట్టి కొంటించారు.. వీళ్లే కేసులు ఎత్తి వేస్తామంటున్నారూ... ఈ చిత్రహింసలకు కారణమైన ఎస్పీతో పాటు 18 మంది పోలీసులను సస్పెండ్ చేయాలని కోరామన్నారు. మమ్మల్ని చిత్రహింసలకు గురి చేసిన పోలీసులను మాత్రమే తప్పుబడుతునా న్నమే తప్ప పోలీసు యంత్రాంగంపై మాకు ఎంతో నమ్మకం ఉందని ఉద్ఘాటించారు. ఏది ఏమైనా బాధ్యులైన వారందర్ని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

మంత్రి తుమ్మలను పరామర్శించిన గవర్నర్

హైదరాబాద్ (పంజాగుట్ట), ఆగస్టు 9, ప్రభాతవార్త: అనారోగ్యంతో బాధపడుతున్న రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును బుధవారం రాష్ట్ర గవర్నర్ నరసింహన్ పరామర్శించారు. గత కొద్ది రోజులుగా తుమ్మల అల్సర్‌తో యశోద ఆసుపత్రిలో చికిత్స పొందిన విషయం విదితమే. కాగా ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయిన మంత్రి తుమ్మలను గవర్నర్ జూబ్లీహిల్స్‌లో ఆయనను కలిసి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఇది ఇలా ఉంటే తమ్ముల ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు తెలిసింది.

వైద్య విద్య ప్రవేశాలకు మొదటి విడతకు ముగిసిన గడువు

బి, సి కేటగిరీలకు 12 వరకు పొడిగింపు

హైదరాబాద్‌దరాబాద్ ఆగస్టు 9, ప్రభాతవార్త: వైద్యవిద్య కోర్సుల్లో తొలి విడత ఏ కేటగిరిలో సీట్లు వచ్చిన వారు చేరడానికి బుధవారంతో గడువు ముగిసింది. బి,సి కేటగిరీలలో అడ్మిషన్లు లభించిన వారు వారికి కేటాయించిన కళాశాలల్లో బుధవారమే చివరిరోజు కాగా దీనిని పొడగించారు. వీరు ఈ నెల 12న సాయంత్రం వరకు వారికి కేటాయిం చాల్సిన కళాశాలల్లో రిపోర్టు చేయాలని కాలోజి హెల్త్ వర్సిటీ రిజిస్ట్రార్ తెలిపారు. కాగా గురువారం రెండోవిడత మెడిసిన్ ఏ కేటగిరి సీట్లు కేటాయింపు ఉంటుందని అధికారులు తెలిపారు.

11న టి విద్యుత్ ఉద్యోగుల మహాధర్నా



బుధవారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతున్న తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఇంజనీర్స్ అసోసియేషన్, విద్యుత్ అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యులు

హైదరాబాద్ (పంజాగుట్ట), ఆగస్టు 9, ప్రభాతవార్త: రాష్ట్రంలోని విద్యుత్ శాఖలో ఉద్యోగుల పదోన్నతులు, ఆ శాఖలో కొనసాగుతున్న ఆంధ్ర ఉద్యోగుల కుట్రలపై నిరసన వ్యక్తం చేస్తూ నగరంలో ఈ నెల 11న మహాధర్నా నిర్వహించనున్నట్లు తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఇంజనీర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మధు సూదన్‌రెడ్డి, విద్యుత్ అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పీ.ఆంజనేయులు తెలిపారు. ఈ మేరకు బుధవారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు శివాజీతో కలిసి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి మూడు సంవత్సరాలు గడిచినా విద్యుత్ ఉద్యోగుల విభజన ఓ కొలిక్కి రావపోవడం బాధాకరం అన్నారు. విద్యుత్ శాఖలో ఆంధ్ర పెత్తనాన్ని భరించలేక ప్రభుత్వం విద్యుత్ శాఖ సంస్థలు, ఆంధ్ర ప్రాంత విద్యుత్ ఉద్యోగులను వారి రాష్ట్రాలకు పంపిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. అయితే కోర్టు ఆదేశాల మేరకు గత రెండేళ్లుగా రిలీవ్ అయిన ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం జీతభత్యాలు చెల్లిస్తుందని చెప్పారు. ఆంధ్ర ఉద్యోగుల కోర్టులను ఆశ్రయిస్తూ తెలంగాణ ఉద్యోగులకు పదోన్నతులు రాకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. దీంతో ఆంధ్ర విద్యుత్ ఉద్యోగుల, ఆంధ్ర విద్యుత్ సంస్థల కుట్రలకు వ్యతిరేకంగా తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఇంజనీర్స్, తెలంగాణ విద్యుత్ అకౌంట్స్ ఆఫీసర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో కార్యచరణ రూపొందించినట్లు పేర్కొన్నారు. ఇందులో బాగంగా ఈ నెల 11న మింట్ కాంపౌండ్‌లోని టీఎస్ఎస్‌పిడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయ ప్రాంగణంలో మహాధర్నా చేయనున్నట్లు ప్రకటించారు.

రూ.1665 కోట్ల నిధులతో మూసీ సుందీరకరణ, అభివృద్ధి పనులు: మంత్రి కెటిఆర్

హైదరాబాద్, ఆగస్టు 9 ప్రభాతవార్త: మూసీనది సుందరీకరణ, అభివృద్ధి కోసం ప్రభుత్వ ప్రత్యేక ప్రణాళిక సిద్ధ చేస్తుందనిమంత్రి కెటిఆర్ తెలిపారు. మూసి అభివృద్ధికోసం రూ.1665కోట్ల నిధులతో వివిధ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ మేరకు బుధవారం మున్సిపల్ శాఖ ఉన్నతాధి కారులు, మూసి డెవపల్‌మెంట్ కార్పోరేషన్ అధి కారులతో సచివాలయంలో తన చాంబర్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. మొత్తం రూ.1665 కోట్ల నిధులతో రెండు ప్యాకేజీల్లో పనులు చేపడు తామన్నారు. ఇందులో రూ.956 కోట్లతో తొలి ప్యాకేజీ, రూ.709కోట్లతో రెండవ ప్యాకేజీలో పనులు జరుగుతున్నాయని తెలిపారు. రూ.500 కోట్లను బడ్జెట్‌నుంచి మిగిలిన నిధులను బ్యాం కులు, ఇతర ఆర్థిక సంస్థల నుంచి సేకరిస్తామ న్నారు. ఈ నిదులను ప్రభుత్వం పరిపాలన పర మైన అనుమతులు ఇచ్చినట్లు అధికారులు మంత్రి తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం ఒక జిఓను చేసిందన్నారు. మూసి సుందరీకరణ పనుల ప్రణాళికలకోసం అధికారులు ఇప్పటికే గుజరాత్‌లో పర్యటించారన్నరు. ఈమేరకు అవసరం అయిన పనులు, నిర్మాణాలకు సంబంధించి ప్రణాళికలను తయారు చేస్తున్నార న్నారు. ప్రభుత్వం నుంచి నిధులకు అనుమతులు వచ్చినందున పనులను మరింత వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ శాఖ కార్యదర్శి నవీన్‌మిట్టల్‌తో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమి ఆక్రమణదారులకు మూడేళ్ల జైలు శిక్ష, రూ. 40 వేల జరిమానా

- ఎస్ఆర్ఎస్పీ భూమి కేసులో జగిత్యాల కోర్టు సంచలన తీర్పు

- రెండు కోట్ల విలువైన భూమి కాపాడిన 'వార్త' కథనం

ప్రభాతవార్త ప్రతినిధి / జగిత్యాల

శ్రీరాంసాగర్ ప్రాజెక్టు భూమిని తప్పుడు పత్రాలతో బహుమతి పేరిట రిజిష్టర్ చేసుకున్న 23 మందికి జగిత్యాల ఒకటవ అధనపు న్యాయస్థనం మూడేళ్ల జైలు శిక్ష, 40 వేల రూ.ల జరిమానా విధించింది. బుధవారం ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ఎస్. మధు ఈ సంచలనమైన తీర్పు వెలువరించారు. కేసు వివరాల్లోకి వెళ్తే,,,ప్రస్తుత జగిత్యాల జిల్లా ధరూర్ క్యాంప్‌లోని సర్వేనెంబర్ 161లో ఉన్న 228.29 ఎకరాల భూమి 1965 నుండి ప్రభుత్వ ఆధీనంలో ఉండగా ఎస్ఆర్ఎస్పీ కార్యాలయం కోసం వినియోగిస్తున్నారు. అయితే 161 సర్వేనెంబర్‌లో ఎస్ఆర్ఎస్పీ ఆధీనంలో ఉన్న 6 ఎకరాల 31 గుంటల భూమిపై కన్నేసిన కొందరు ఇమ్మనపెల్లి లక్ష్మీబాయి నుంచి కొన్నట్లు తప్పుడు పత్రాలు సృష్టించి గిఫ్ట్‌డీడ్‌తో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఈ విషయం గుర్తించిన ఎస్ఆర్ఎస్పీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అనంతరెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేయటంతో కేసు నమోదు చేసి విచారణ అనంతరం కోర్టులో చార్జ్ షీట్ వేసారు. నిందితులు తప్పుడు పత్రాలతో గిఫ్ట్‌డీడ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జ్యోతిరెడ్డి అందించిన సాక్ష్యాధారాలతో ఏకీభవించిన కోర్టు 35 మందిలో 11 మంది మృతి చెందగా మిగిలిన 24 మందిపై 3ఏళ్ల జైలు శిక్ష, 40 వేల రూ.ల జరిమానా విధించింది.

ప్రభుత్వ భూమిని కాపాడిన వార్తా దినపత్రిక

శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు సంబంధించి 6 ఎకరాల 31 గుంట భూమి ఆక్రమణకు గురి అయినట్లు సమాచారం అందడంతో వార్త కథనాన్ని ప్రచురించింది. వీటి ఆధారంగా ఎస్ఆర్ఎస్పీ ఈఈ అనంతరెడ్డి పోలీసులకు పిర్యాదు చేసి కేసు నమోదుచేయిండంతోఅప్పటి వార్త ప్రతినిధి మెండు శ్రీనివాస్‌పై నిందితులు దాడికి పాల్పడిన విషయం విదితమే. 14ఏళ్ల కేసు విచారణల తదుపరి 2 కోట్ల ప్రభుత్వ భూమి కాపాడటంలో వార్త పత్రిక కృషిని పలువురు అభినందిస్తున్నారు.

శాస్త్ర పరిశోధనలకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయించాలి

బ్రెయిన్ త్రూ సెన్స్ సొసైటీ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కమిటీ కన్వీనర్ గంగాధర్

హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 9, ప్రభాతవార్త: శాస్త్ర పరిశోధనలకు సరిపడ బడ్జెను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించాలని బ్రెయిన్ త్రూ సెన్స్ సొసైటి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కమిటి కన్వీనర్ ఆర్.గంగాధర్ డిమాండ్ చేశారు. గత ఏప్రిల్ 22వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా 600 ప్రధాన నగరాల్లో పరిశోధనలకు సరిపడ బడ్జెట్ ఆయా దేశాల ప్రభుత్వాలు కేటాయించాలని శాస్త్ర వేత్తలు బ్రహ్మాండమైన ప్రదర్శనలు నిర్వహించడం జరిగిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. బ్రెయిన్ త్రూ సైన్స్ సొసైటి తెలుగు రాష్ట్రాల కమిటి ఆధ్వర్యంలో బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో జరిగిన ఇండియా మార్చ్ ఫర్ సైన్స్ సభలో ఆయన ప్రసంగించారు. మన దేశంలో కూడా రాష్ట్ర పరిశోధనలకు సరిపడ బడ్జెట్ కేటాయించడం లేదని, దేశంలోని పరిశోధనలకు మార్గదర్శకం చేసే డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (డిఎస్‌టి), డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయో టెక్నాలజీ (డిబిటి), కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అబడ్ ఇండ స్ట్రియల్ రీసెర్చ్ (సిఎస్ఐఆర్) సంస్థలు నిధుల లేమితో సతమతం అవుతూన్నయని ఈ ఏడాది సిఎస్ఐఆర్ సంస్థకు 1200 నుంచి 1400 కోట్లు బడ్జెట్ కేటాయించవలసి ఉండగా కేవలం 360 కోట్లు మాత్రమే అందాయని, ఈ సంస్థల్లో పని చేస్తున్న శాస్త్రవేత్తలు తమ పరిశోధనా ఫలితాలను వారి వేతనాలలో కొంత భాగాన్ని అర్జించాలని అనుకోవడం గమనార్హమన్నారు. దేశంలోని 38 ప్రముఖ ప్రయోగశాలలో నిధుల



బుధవారం హైదరాబాద్‌లో బషీర్‌బాగ్‌లో సైన్స్ ర్యాలీని నిర్వహిస్తున్న విద్యార్థులు

కొరతను ఎదుర్కొంటున్నాయని ప్రఖ్యాత జర్నల్ 'సైన్స్' లో ప్రచురితమైన వ్యాసంగా రాయబడిందని, కొత్తగా చేపట్టనున్న పరిశోధనలకు మనవద్ద ఏలాంటి నిధులు లేదని సిఎస్ఐఆర్ డైరెక్టర్ జనరల్ గిరీష్ సాహ్నీ ఆ సంస్థ కింద పనిచేస్తున్న ల్యాబ్స్ డైరె క్టర్స్‌కు పంపిన ఈ మెయిల్‌ను ఆ సైన్స్ జర్నల్ సంపాదించిందని ఆయన గుర్తు చేశారు. ఈ ప్రతిష్టాత్మక సంస్థల పరిస్థితి ఇలా ఉంటే ఇక మన సాధారణ విశ్వవిద్యాలయాల పరిస్థితి వర్ణించడానికి మాటలు చాలవని, దశాబ్దాలు తరబడి అధ్యాపకుల పోస్టులు ఖాళీగా ఉండిపోవ డంతో అనుభవజ్ఞులైన ప్రొఫెసర్స్ లేక పరిశోధన ఒక ఫార్సు గా మారిందని, ఐఐటి, నీట్, ఐఐఎస్ఇఆర్ లాంటి సంస్థలు బడ్జెట్ లేమితో కొట్టుమిట్టాడుతున్నాయని ఆయన విచారం వ్యక్తం చేశారు. ఈ ప్రఖ్యాత సంస్థలలో ఫీజుల రూపం లో బడ్జెట్‌ను సమకూర్చుకుం టున్నాయని, శాస్త్రవేత్తలు పరిశ్రమల నుంచి వచ్చే ప్రాజేక్టుల నుంచి డబ్బు సంపాదించుకుంటు న్నారని, దేశీయ బడ్జెట్‌లో పది శాతం విద్య కోసం కేటాయించాలని, కనీసం మూడు శాతం జిడిపిలో శాస్త్ర పరిశోధనకు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. అంతే కాకుండా మన దేశంలో మౌళిక శాస్త్రలపై (బెసిక్ సైన్స్) పరి శోధనలు తక్కువగా జరుగుతున్నాయని, పరిశ్రమలలో కొన్ని ఉత్పత్తులకు అవసరమైన పరిశోధనలు మాత్రమే జరుగుతున్నాయని, శాస్త్రీయుతపై ఆధారపడి పాలసీలు తీసుకురావాలని, రాజ్యాం గంలో పొందుపరిచిన విధంగా ప్రజలలో శాస్త్రీయ ధృక్పథం, మానవతావాదం, ప్రశ్నించే మనస్త త్వాలను ప్రోత్స హించాలని, పకడ్బందిగా అమలు చేయాలని, శాస్త్రీయతపై ఆధారపడి ప్రభుత్వం విధానాలను తీసుకురావాలని గంగాధర్ డిమాండ్ చేశారు. తొలుత ప్రముఖ శాస్త్రవేత్తలైన ప్రొఫెసర్ యుఆర్ రావు, ప్రొఫెసర్ యష్‌పాల్, ప్రొఫెసర్ పిఎం భార్గవ్‌లకు సభ ఘనంగా నివా ళులు అర్పించింది. అంతకు ముందు విద్యార్థులు బషీర్‌బాగ్‌లో నిర్వహించిన ఇండియా మార్చ్ ఫర్ సైన్స్ ర్యాలీని సిసిఎంబి పూర్వ డైరెక్టర్ ప్రొఫెసర్ సి.హెచ్.మోహనరావు ప్రారంభించగా సభకు ప్రొఫెసర్ ఎస్.జానీభాష అధ్యక్షత వహించారు. సభలో సిసిఎంబి పూర్వశాస్త్రవేత్త ప్రొఫెసర్ శాస్త్రీ, సైన్స్ ప్రచారకులు డా.క ృష్ణకుమారి, ప్రముఖ వైద్యులు డా.శ్రీనివాస్, ప్రొఫెసర్ పిఎల్ విశ్వేశ్వరరావు, ప్రొఫెసర్ రజిత, అధ్యాపకురాలు శశికళ తదితరులు తదితరులు పాల్గొన్నారు.

కూలీ పేరిట కోట్లు వసూలుచేసిన మంత్రులపై చర్యలు తీసుకోవాలి!

కేంద్ర హోంశాఖ, ఇసి, సిబిఐ, ఎసిబిలకు టిడిపి నేత రేవంత్

హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త: గులాబీ కూలీ పేరిట టిఆర్ఎస్ ప్రభుత్వానికి చెందిన మంత్రులు చట్టవిరుద్ధంగ బహిరంగంగా అవినీతికి పాల్పడి కోట్లాదిరూపాయలను వసూలు చేశారనీ, చట్టప్రకారం వారిపై చర్యలు తీసుకొని ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ టిడిఎల్పీ నేత రేవంత్ రెడ్డి కేంద్ర ఎన్నికల సంఘానికి, కేంద్ర హోంశాఖ, సిబిఐ, రాష్ట్ర ఎసిబి అధికారులు, మంత్రులకు ఫిర్యాదు చేశారు. ఈ ఏడాది ఏప్రిల్ 27న వరంగల్ జిల్లా కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ సభను భారీఎత్తున నిర్వహించిన విషయం తెలిసిందేనని, లక్షలాది మందితో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఈసభకోసం టిఆర్ఎస్‌కు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు ఎంపీలు గులాబీ కూలీ పేరిట శ్రమదానం చేసి నిధులు సమీకరిస్తారని ఆపార్టీ అధినేత కేసిఆర్ ప్రకటించారని ఆయన గుర్తు చేశారు. ఈనేపథ్యంలో ఏప్రిల్ 15 నుంచి గూలాబీ పార్టీ నేతలు శ్రమదానం పేరిట నిధులను వసూలు చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారని, దీనిలో భాగంగానే రాష్ట్ర మంత్రులు అందరూ వివిధ ప్రాంతాల్లో శ్రమదానం పేరిట ఒక్కోచోట లక్షల రూ.ల చొప్పున కోట్లాది రూపాయలను వరంగల్ సభ కోసం కూడబెట్టారన్నారు. అయతే గులాబీ కూలీ పేరిట జరిగిన ఈకార్యక్రమంలో మంత్రులు తమ శాఖల పరిధిలోని సంస్థల్లో కొన్ని నిమిషాలపాటు సేవ చేసినట్లు నటించి ఆయా సంస్థల నుంచి లక్షల రూపాయలను బహిరంగంగా వసూలు చేశారని వాస్తవానికి ఇది అవినీతి తప్ప శ్రమదానం చేయడం కాదని రేవంత్‌రెడ్డి తన ఫిర్యాదులో స్పష్టం చేశారు. కేంద్ర హోంశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, కేంద్ర ఎన్నికల సంఘం ఉన్నతాధికారులు, సిబిఐ అధికారులకు స్వయంగా ఫిర్యాదులను సమర్పించి వచ్చిన రేవంత్ రాష్ట్ర అవినీతి నిరోధక అధికారులకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా తన ఫిర్యాదులను పంపించారు.



తేనె సొగసుకి...

తేనెకు శరీర పోషణతో బాటుగా సౌందర్య పోషణలో కూడా ఎక్కువ ప్రాముఖ్య మున్నది. దీనిని ఎక్కువగా ఆయుర్వేద యునాని వైద్యాలలో ఉపయోగిస్తుంటారు. సౌందర్యానికి ఇది ఎలా ఉపయోగపడుతుందో తెలుసుకుందాం.

◆ తేనెను, నిమ్మరసాన్ని సమభాగాలుగా తీసుకుని కలిపి శరీరానికి ప్రాసి ఒక అరగంట తర్వాత కడిగివేయాలి. ఇలా చేయడం వల్ల శరీరకాంతి పెరుగుతుంది.

◆ ఒక టీస్పూన్ తేనెను మీ అరచేతిలో వేసుకుని కొద్దిగా మిల్క్ పౌడర్ కలిపి రోజూ ముఖానికి రాసుకుంటుంటే ముఖం చాలా అందంగా ఉంటుంది. ఒక స్పూన్ తేనె, ఒక స్పూన్ కొబ్బరినూనె, ఒక స్పూన్ నిమ్మరసం వీటిని బాగూ కలిపి చేతులకు, మోచేతులకు, కాళ్ళ శీలమండల వద్ద ఇంకా పొడారిపోయినట్లున్న ఇతర భాగాల్లోనూ కూడా రాసి పదినిమిషాల తర్వాత చన్నీటితో కడిగివేయాలి. ఇలా చేయడం వల్ల శరీరం మెత్తగాను, నునుపుగాను అందంగా తయారౌతుంది.

◆ కాంతిహీనంగా ముఖమున్నవారు తేనెను, పసుపును శనగపిండిని కలిపి ముఖానికి పట్టించి సుమారు 20 నిమిషాల వరకు ఉంచిన తర్వాత చన్నీటితో కడిగేసుకోవాలి. కాలిన గాయాలకు తేనెను పసుపుతో కలిపి రాస్తే అవి త్వరగా మానుతాయి. మచ్చలు ఏర్పడవు.

◆ పెదాలు పగిలినట్లున్నవారు ఒక అరచెంచా పాలమీగడ, ఒక పావు చెంచా తేనె, రెండు చుక్కలు రోజ్‌వాటర్‌ను కలిపి పెదాలకు ప్రాస్తూ వుండాలి. (దీనిని ఏరోజుకారోజునే కలుపుకోవాలి) మూడురోజుల్లో పీడి బాధ తగ్గుతుంది. మొటిమలు, రేష్ వంటి పొక్కులు పోవాలంటే మూడు చెంచాల తేనె, ఒక చెంచా దాల్చిన చెక్కపొడిని కలిపి పేస్టులా చేసి మొటిమ లున్న చోట ప్రాయాలి. ❐

సూర్యకాంతితో అందం-ఆరోగ్యం

భూమండలములో సకల ప్రాణికోటికి జీవదాత ఆ సూర్యభగవానుడు. అనాది నుండి సూర్యభగవానుని కొలవటం హిందువుల ఆచారం. మన పూర్వీకులు ప్రాతఃకాలాన్నే సూర్యనమస్కారములు, సాయంకాలం సంధ్యావందనం ఆచరించేవారు. కాని నేటి బిజీలైఫ్‌లో ఈరోజు ఎంతమంది సూర్యోదయం చూస్తున్నారు. ఒకవేళ లేచినా ఆఫీసులకు వెళ్లటానికి పరుగులే సరిపోతుంది. దైవముగా కాని, మండే అగ్నిగోళముగా గాని కొలవబడి పిలువబడుచున్న సూర్యుని గురించి, ఆ కిరణాల వలన ఎటువంటి ప్రయోజనాలో తెలుసుకుందాం.

సూర్యుడి ఘనపరిమాణం రమారమి రెండువేల ఆరువందల ఎనభై రెండు కోట్ల కోట్ల క్యూబిక్ మైళ్లు. సూర్యుడి ఉపరిత వైశాల్యం సుమారు రెండు లక్షల కోట్ల చదరపు మైళ్లు మించి యున్నది. భూమి నుండి దూరం తొమ్మిదికోట్ల ముప్పై లక్షల మైళ్లు. సూర్యగ్రహావ్యాసం ఎనిమిది లక్షల మైళ్లు, సూర్యకాంతి ప్రాణాధారణ శక్తితో నిండి ఉన్నదని, సూర్యకిరణములందు నాలుగువేల తరగతుల శక్తులున్నవని ఖగోళ శాస్త్రజ్ఞుల అభిప్రాయం.

సూర్యగ్రహం ప్రతి ఒక్క క్షణమునకు అరవైకోట్ల టన్నుల హైడ్రోజన్‌ను హీలియంగా మార్చి నలభై ఐదు లక్షల టన్నుల సూర్యకాంతిని ఉత్పత్తి చేస్తున్నది.

సూర్యునిలోని ఈ చైతన్యశక్తి అంతయు అణగారిపోయినచో భూలోకమంతయు సర్వనాశనమైపోవును.

అంతటి అద్భుతశక్తి గల సూర్యభగవానుని అన్ని శక్తులలోను శ్రేష్ఠునిగా భూలోకవాసులమైన మనం కృతజ్ఞతతో ఆరాధించుట వలన సనాతన ధర్మ సాంప్రదాయము కాక, ఆధునిక శాస్త్రపరిశోధనల దృష్ట్యా కూడ ఎంతో అవసరం. మన మానవ లోకానికంతటికి సూర్యుడే ఉచిత వైద్యుడు, చికిత్సకుడు, ఔషధ ప్రదాత, రోగనిరోధకుడు, అన్నిటిని మించిన ఉపకారదాత. అట్టి సూర్యుని కృతజ్ఞతతో మన ప్రయోజనాల కొరకు సేవించుటకు ఏ శాస్త్ర సమ్మతి అవసరం లేదు.

ఉదయం ప్రసరించే కిరణాలలో విటమిన్‌డి ఉన్నది. విటమిన్ డి లోపిస్తే చిన్నపిల్లలు రికెట్స్ వ్యాధికి గురవుతారు. అటువంటి పిల్లల కాళ్లకు వెన్నపూస రాసి లేతసూర్యకిరణాలు తగిలేలా చేస్తే రికెట్స్ వ్యాధి నయమవుతుంది.

సూర్యకిరణాలలో అల్ట్రావయొలెట్ కిరణాలు కూడా ఉన్నాయి. బొల్లి వ్యాధి చికిత్సలో బొల్లి మచ్చలకు మందురాసి మచ్చలమీద సూర్యకిరణాలు ప్రసరింపచేస్తారు. అప్పుడు సూర్యకిరణాలలో ఉన్న అల్ట్రావయొలెట్ కిరణాల మందు కలిసి చర్మంలో మెలనిన్ ఉత్పత్తిచేస్తాయి. అందువల్ల బొల్లిమచ్చలు క్రమేపి రంగు మారతాయి.

ఈ విధానం అల్లోపతి, ఆయుర్వేదంలోనూ ఉంది. మానవచర్మం దిగువభాగంలో "ఎర్గోస్టిరాల్" అనే క్రొవ్వు పదార్థం ఉంటుంది. చర్మానికి సూర్యరశ్మి సోకినపుడు ఈ 'ఎర్గోస్టిరాల్' విటమిన్ డిగా పరివర్తన చెంది రక్తంలోనికి స్వీకరించబడుతుంది. సూర్యరశ్మి వలన రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయి సరిగ్గా ఉంటుంది.



పుట్టిన పసిబిడ్డలకు డి విటమిన్ లోపిస్తే రికెట్స్ వ్యాధి సోకు తుంది కనుక ప్రాతఃకాలాల సూర్యోదయ లేతకిరణాలు పసిబిడ్డ మీద ప్రసరింపచేయాలి. ఈవిధముగా చేస్తే పసిబిడ్డ రికెట్స్ వ్యాధి బారి నుండి తప్పించుకోగలుగుతాడు.

మూడు, నాలుగు సంవత్సరాలు వచ్చేవరకు పసిబిడ్డలకు నువ్వులనూనె కాని, వెన్నకాని, ఆలివ్ ఆయిల్ కాని వంటికి రాసి ఉదయం ఎండలో వదిలివేయటం మంచిది. వాళ్లు హాయిగా అరగంట ఆడుకున్న తరువాత లోపలికి తీసుకువచ్చి గంట తరువాత గోరువెచ్చని నీటిలో స్నానం చేయించండి. సాయంకాలం నీరెండలో ఆడుకోనివ్వండి.

ఈవిధముగా చేస్తే మీ బిడ్డకు కావలసినంత 'డి'విటమిన్ రోగనిరోధకశక్తి లభిస్తుంది. తల్లిగా మీ బిడ్డ పట్ల మీ కర్తవ్యం నెరవేర్చండి. ఎన్ని పనులున్నా మీరు మీ బిడ్డపట్ల అశ్రద్ధ చేయవద్దు.

అందుకే మన పెద్దల కాలంలో మగవారు సూర్యనమస్కారాలు, సంధ్యావందనాలు చేసేవారు. ఆడవాళ్లు ప్రాతఃకాలాన్నే తులసిమొక్కకు ప్రదక్షిణాలు చేసేవారు. ఆస్ట్రేలియా దేశాలలో ఎప్పుడో కాని సూర్యభగవానుని దర్శనం కాదు. ఆఫ్రికా దేశంలో సూర్యభగవానుడు ఎప్పుడూ మండిపోతూనే ఉంటాడు. కాని మనదేశంలో సూర్యభగవానుడు చల్లని చూపులు ఎప్పుడూ ఉంటాయి. మనమే సక్రమముగా ఉపయోగించుకోవటం లేదు. అనేక దేశాలలో ప్రజలు నదీతీరానికో, సముద్ర తీరానికో వరుసలు తీస్తారు. లేకపోతే హాయిగా కుర్చీలోనో, ఇసుకలోనో పడుకుని రిలాక్స్ అవుతారు. ఒంటికి ఆయిల్ మసాజ్ చేసుకుని సూర్యకాంతిలో తిరగడమో, యోగాసనాలు వెయ్యడమో చేస్తున్నారు. కాని మనం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నాం.

కళ్లకు సంబంధించిన సర్వ దోషాలను హరించడంలో సూర్యుని వంటి సహకారి లేడు. అందుకే మన పూర్వీకులు సూర్యనమస్కారాలు, సంధ్యా వందనాలు చేయాలని చెప్పారు.

కొంతమందికి ఎండల్లోకి వెళ్లగానే చర్మం చల్లబడుతుంది. వారికి సన్‌ఎలర్జీ. వారి చర్మంలో ఉండే మెలనిన్ కొన్ని రసాయనిక చర్యల వల్ల సూర్య కిరణాలలో ఉన్న "అల్ట్రావయొలెట్ కిరణాలు" తగలగానే మెలనిన్ ప్రభావం ఎక్కువయ్యి చర్మం నల్లబడుతుంది.

ఇటువంటి వారు మధ్యాహ్నం ఎండల్లోకి వెళ్లకూడదు. ఎందుకంటే మధ్యాహ్నపు ఎండలో "అల్ట్రావయొలెట్ కిరణాలు" ఎక్కువ ఉంటాయి. తప్పనిసరిగా వెళ్లవలసి వస్తే మాత్రం చర్మానికి సన్‌స్కిన్ లోషన్ అప్లయి చేసుకుని వెళ్లాలి.

మరికొందరికి ఎండల్లోకి వెళ్లగానే కళ్లు ఎర్రబారటం లేక పసుపు రంగులోకి మారటం తలనొప్పి, వికారం, వాంతులు కలుగుతాయి. అటువంటివారు ఎండల్లోకి వెళ్లటం ఎండల్లో ప్రయాణం చేయడం మానుకోవాలి.

మజ్జిగ బార్లీ, పళ్లరసాలు, కొబ్బరి నీరు విరివిగా తీసుకోవాలి. సుగంధిపాలు, వట్టి వేళ్ల రోజ్ షర్బత్ కూడా చాలా మంచిది.

ఇప్పుడు చాలామంది స్త్రీలు స్కిన్‌టాన్ అంటే చర్మం నల్లబడితే బ్యూటీపార్లర్‌లో బ్లీచింగ్ చేయించుకుంటున్నారు.

బ్లీచింగ్ వల్ల చర్మం రంగు వస్తుంది. కాదనటం లేదు. కాని మీరు బ్లీచ్ చేయించుకోవాలి. అంటే ఎండ తగ్గిన తరువాత సాయంత్రపు వేళలలో చేయించుకోండి. తరువాత ఐస్‌వాటర్‌తో ముఖాన్ని కడగండి.

అలా కాకుండా బ్లీచింగ్ మధ్యాహ్నపు వేళల్లో చేయించుకుని ఎండలోకి వెళితే దుష్ఫలితాలు ఎదురవుతాయి. కొంతమందికి ముఖం నల్లబడుతుంది. ఇలాంటి వారు బ్లీచ్ సాయంత్రం చేయించుకుంటే మంచిది. చిన్నచిన్న జాగ్రత్తలు పాటిస్తే చాలు సూర్యకాంతి వల్ల అందం, ఆరోగ్యం పొందవచ్చు. ❐

మానసిక చికిత్సే పరిష్కారం

వ్యథ

ఆస్తిలేని భర్తతో ఆనందాలు పంచుకోవచ్చు. అంగవైకల్యం వున్నా ఆత్మీయంగా జీవించవచ్చు. చదువులేకున్నా సంస్కారం వుంటే చాలనుకోవచ్చు. కానీ మతనం కొరవడిన భర్తతో కలకాలం కాపురం చేయడం సాధ్యం కాదని నా అభిప్రాయం. శోభనం రాత్రే చితికిలబడ్డ నా భర్తను మార్చుకోలేక సతమతమవుతున్న నాకు మార్గోపదేశం అవసరం. నా వయస్సు 24 సంవత్సరాలు. బి.టెక్ పూర్తి చేసి, హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తున్నాను. మూడునెలల క్రితం భాగ్యనగరంలోనే ఉద్యోగం చేస్తున్న 30ఏళ్ల సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌ను వివాహం చేసుకున్నాను. పెళ్లయిన వారానికి పురోహితులు శోభనానికి ముహూర్తం పెట్టారు. మొదటి రాత్రి మహోన్నత మాధుర్యాలను అందిస్తుందని ఆశించాను. అయితే గదిలోకి అడుగుపెట్టగానే జ్వరం, వాంతులు, విరేచనాలతో సతమతవుతున్న భర్తను చూసి ఖంగుతిన్నాను. పిండి వంటలు, స్వీట్లలో కల్తీవల్లనో, ఆహారం పడకపోవటం వల్లనో అలా జరిగిందని సరిపెట్టుకున్నాను. నా పెద్దలకు చెప్పి డాక్టరు వద్దకు తీసుకెళ్లి చికిత్స చేయించాం. డాక్టరు కూడా ఆహారలోపం లేదా తీవ్రమైన అలసట వల్ల ఇలా జరిగి వుంటుందని చెప్పారు. మరుసటి రోజు రాత్రి జ్వరం, వాంతులు, విరేచనాలు పూర్తిగా తగ్గిపోయాయి. అయితే అతనికి లేనిపోని భయం, అనుమానాలు ఆవహించాయి. అన్నంలో ఎవరో విషం కలిపి వుంటారని, అది తింటే చనిపోతానని తినడం మానేశాడు. చాలా బలవంతం చేస్తే పాలు మాత్రం తాగారు. రెండు రోజులైనా అతని ప్రవర్తనలో మార్పు రాకపోయేసరికి ఏదో కీడు జరిగిందని భావించి మంత్రగాళ్లను ఆశ్రయించాం. వాళ్లు ఏవో పూజలు చేసి, మంత్రాలు వేసి, తాయత్తులు కట్టారు. తొమ్మిది రోజుల్లో మామూలు మనిషవుతాడని చెప్పారు. అప్పటికీ ఆయనలో ఎలాంటి మార్పు రాకపోవడంతో మళ్లీ డాక్టర్ల వద్దకు వెళ్లాం. వారు రకరకాల పరీక్షలు చేసి ఎలాంటి శారీరక లోపం లేదని తేల్చారు. మానసిక వైద్యుల సలహా తీసుకోవడం మంచిదని సూచించారు. వారు చెప్పినట్లే ఒక సైకియాట్రిస్టును కలిసాం. ఆయన పరీక్షించి ఏదో ఫోబియాతో బాధపడుతున్నారని చెప్పి, మందులు ఇచ్చారు. నెల రోజులు మందులు వాడినప్పటికి అతనిలో ఎలాంటి మార్పు రాలేదు. మందుల వల్ల మత్తుగా వుంటూ ఆఫీసు పని కూడా సరిగా చేయలేకపోవడంతో మందులను పూర్తిగా ఆపేశాం. మాకు తెలిసిన వారి సూచన మేరకు పచ్చకామెర్లుగా భావించి నాటుమందులు వాడాం. అవి కూడా ఏమాత్రం పనిచేయలేదు. ఈ రకాల వైద్యప్రక్రియలు, మంత్రాలు పని చేయకపోవడంతో స్నేహితురాలి సలహా ప్రకారం ఒక సైకాలజిస్టును కలిసాం. అతను అన్ని వివరాలు విశ్లేషించిన తరువాత మావారిలో శృంగార సామర్థ్యం పట్ల తలెత్తిన విపరీత భయమే ఇందుకు కారణమని చెప్పారు. మొదటి రాత్రిని గూర్చి అతిగా ఊహించుకుని ఆందోళన చెందడం వల్ల ఇలా జరిగిందని చెప్పాడు. అతనిలో కలిగిన భయం, చెలరేగిన ఆందోళన వల్ల విపరీతమైన ఒత్తిడికి గురయ్యారని వివరించారు. తీవ్రస్థాయి ఒత్తిడివల్ల జ్వరం, వాంతులు, విరేచనాలు అయి వుంటాయని చెప్పారు. అలాగే శృంగారం పట్ల పెంచుకున్న ఫోబియా అనుమానాలు అపోహాలకు దారితీసి వుంటుందని చెప్పారు. కొద్దిరోజులు కౌన్సెలింగ్, రిలాక్సేషన్ పద్ధతులు, హిప్నోథెరపీ ద్వారా మావారి సమస్యను పూర్తిగా నయం చేయవచ్చని చెప్పారు. డాక్టర్లు మందులు, మంత్రాలతో నయం కాని సమస్య మాటలతో తగ్గుతుందా అన్న అనుమానం నన్ను వెంటాడుతున్నది. అసలు నా భర్తలో మగతనం పెంచి, సుఖమయ జీవితం సాగించడం సాధ్యమేనంటారా? లేక ఇప్పుడే విడాకులు తీసుకుంటే మేలంటారా? సెలవియ్యగలరు. -శ్రీలత, కమ్మం

అమ్మా! మీ భర్త సమస్యను పూర్తిగా నయం చేయవచ్చు. మీ భర్తలో ఎలాంటి శారీరక లోపం లేదని డాక్టర్ల పరీక్షల్లో తేలిందంటున్నారు. పైగా శోభనం గదిలోకి అడుగుపెట్టిన తరువాతనే అతనికి జ్వరం వచ్చింది. అలాగే వాంతులు, విరేచనాలు అయ్యాయి. సహజంగానే ఇలాంటి పరిస్థితుల్లో ఫుడ్ పాయిజినింగ్ జరిగి వుంటుందని భావిస్తుంటాం. మనం అందించే వివరాలను బట్టి డాక్టర్లు వైద్యం చేస్తారు. మందులు వాడినా తగ్గనప్పుడు మరిన్ని పరీక్షలు చేసి సైకియాట్రిస్టును కలవమని సలహా ఇచ్చి వుంటారు. మీరందించిన సమాచారాన్ని బట్టి ఆయన భయం, ఆందోళన, ఫోబియాగా గుర్తించి వాటిని తగ్గించేందుకు మందులు ఇచ్చి వుంటారు. శరీరంలోని హార్మోన్ల లోపం, రసాయనాల అసమతుల్యతను సరిదిద్దడానికి మందులు ఉపయోగపడతాయి. అయితే ఆలోచన లోపాలకు మందులు మాత్రమే సరిపోవు. ప్రతికూల భావాలు, ఆలోచనలు నాడీ వ్యవస్థను, హార్మోన్లను ప్రభావితం చేస్తాయి. ఆలోచనలను సరిదిద్ది, తగిన మందులు వాడితే మానసిక సమస్యల నుంచి త్వరగా బయటపడవచ్చు. కొన్ని సందర్భాలలో మాటలతోనే మనోధైర్యం కల్పించి ఫోబియాలను దూరం చేయవచ్చు. అది పరిస్థితులను బట్టి వుంటుంది. మీ వారిలో శృంగారం పట్ల అపోహలు వుండవచ్చు.



ఆత్మన్యూనతతో తనను తాను తక్కువ చేసుకుని భయం పెంచుకుని వుండవచ్చు. లేదా 'పెర్ఫామెన్స్ యాంగ్జైటీ' అంటే చేయబోయే పనిపట్ల పెంచుకున్న ఆందోళన పెంచుకుని వుండవచ్చు. అలాగే దీర్ఘకాలిక ఒత్తిడికి గురవుతూ వుండవచ్చు. వివిధ కారణాల వల్ల శోభనం రాత్రి చతికిలబడి జ్వరం కొనితెచ్చుకున్నారు. ఆయనకు కౌన్సెలింగ్, కాగ్నిటివ్ బిహేవియర్ థెరపి (సి.బి.డి) ధ్యానం, హిప్నాటిజం చేయిస్తే సరిపోతుంది. అలాగే వాకింగ్, వ్యాయామాలు, యోగ సాధన కూడా ఉపయోగపడుతుంది.

అనుభవజ్ఞులైన సైకాలజిస్టు పర్యవేక్షణలో వివిధ పద్ధతులు ఆచరించడం ద్వారా మీవారిని పూర్తిగా మార్చవచ్చు. ఒకవేళ అవసరమనిపిస్తే సైకాలజిస్టు సూచన మేరకు సెక్స్ సైకాలజిస్టు సలహాలు తీసుకోవడం మంచిది. ఇప్పటి జీవనశైలి, ఇతర కారణాల వల్ల పలువురు యువకులు ఇలాంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు. అందుకే అమెరికాలాంటి అభివృద్ధి చెందిన దేశాలలో 'ప్రీమ్యారిటల్ కౌన్సెలింగ్' ప్రాచుర్యం పొందుతున్నది. కాబట్టి విడాకుల భావన దూరం పెట్టి, మంత్రతంత్రాలకు స్వస్తి చెప్పి, మానసిక చికిత్సతో భర్తను మార్చుకోండి. **- డాక్టర్ ఎన్.బి.సుధాకర్ రెడ్డి,** సైకాలజిస్ట్



అవాంఛిత రోమాలకు...

కొంతమంది స్త్రీలలో కాళ్లు చేతులపై ఉండకూడని చోట వెంట్రుకలు పెరుగుతాయి. ఇటువంటి వారు హరి దళం మోదుగ పుల్లలు కాల్చిన బూడిదను సమభాగాలుగా తీసుకుని అరటిదుంప రసంతో మర్దన చేసి పైన రాస్తుంటే వెంట్రుకలు ఊడిపోయి తిరిగి పుట్టవు.

అదేవిధంగా గుర్తించని హార్మోన్ల ప్రభావం వల్ల బహిష్టులు ఆగి ఆగి వస్తుంటే మీ శరీర బరువు పెరుగుతుంది. ఒళ్లు పెరిగితే బరువు మాత్రమే కాదు, ఆకృతి కూడా వికారంగా మారుతుంది.

ఈ సమస్యను అధిగమించడానికి 5తులాల నీరుల్లిపాయను ముక్కలు చేసి ఒక లీటరు నీళ్లలో కలిపి కాచి మూడవ వంతు నీరు మిగులునట్లుగా కాచి వడపోసుకుని అందులో బెల్లం కలుపుకుని మూడు వారాల పాటు తాగితే బహిష్టు సక్రమమై శరీరం చక్కగా ఉంటుంది. ❐



పత్రం సమర్పయామి

ఆధ్యాత్మికం

సాయిబాబా దాసగణు అను భక్తునితో 'డాకూరు నాధుని దంకాపురి, పండరీనాధుని పండరి రణఛోడరాయుని ద్వారకానగరు ఈ షిరిడీయే' అన్నారు. ద్వారకానాధుడయిన ఆ సాయినాధుని ఎలా ఆరాధించాలి అనేది ప్రశ్న. శ్రీకృష్ణుడు భగవద్గీత 9వ అధ్యాయం, 26వ శ్లోకంలో 'అర్జునా! ఏ భక్తుడైనను, పత్రముగాని, ఫలముగాని, పుష్పముగాని, నీరుగాని సమర్పించుచున్నాడో, అట్టి భక్తుడు ప్రేమతో అర్పించిన ఆ పత్రం, పుష్పముగా, ఫలాదులను ప్రేమతో అంగీకరించుచున్నాను' అన్నాడు. పత్రమును రుక్మిణీదేవి, పుష్పమును గజేంద్రుడు, ఫలమును శబరి, నీటిని రంతీదేవుడు సమర్పించి చరితార్థులైనారు. సాయి సాహిత్యంలో అలాగే సమర్పించిన వారున్నారు. సాయి సాహిత్యమంటే, కేవలం హేమాడ్‌పంత్ రచించిన శ్రీసాయి సచ్చరితగాని, గుణాజీ, ప్రత్తినారాయణరావులు చేసిన సంక్షిప్త అనువాదములు మాత్రమే కావు. సాయి సాహితీనందనవనంలో మరాఠీ వృక్షాలే కాదు, తెలుగు, ఆంగ్లభాష, ఇతర భాషల కల్పతరువులు కూడా ఉన్నాయి. సరస్వతి సకల భాషలలో కటాక్షిస్తున్న ఫలాలే అవి.

సాయిబాబాకు పత్రాలు అంటే ఆకులు చాలా ప్రీతిపాత్రంగా కనిపిస్తున్నాయి. ఒకసారి సాయిబాబా గణేశ్ శ్రీకృష్ణ కపర్దే అనే భక్తునితో తాను చాల కష్టపడ్డానని, నెలల తరబడి ఆహారం లేకుండా ఉన్నానని చెప్పారు.

అయితే సాయిబాబాకు ఆ ఆహారం లేదా? చుట్టు పక్కల ఉన్న వేపచెట్లు సాయిబాబా నిరాహారిగా ఉండటం ఇష్టం లేదు, అవి చూస్తూ ఊరుకోలేదు, ఆకులురాల్చాయి. ఆ వేపాకులను తిని సాయి, తన జీవాన్ని నిలుపుకున్నారు. సగుణ మేరునాయక్ అనే మరో భక్తునితో సాయిబాబా 'ఏమిటి? ఒకటి రెండు రోజుల ఉపవాసానికి నీవు తట్టుకోలేవా? నేను 12 సంవత్సరాలు వేపాకులు తిని జీవించాను' అన్నారు. ఆహారంగా ఎవరికి ఉపయోగపడని ఆ వేపాకులు తమకు తాము సాయికి సమర్పించుకుని, ఆయనకు ఆహారమయ్యాయి. తమకుతాము అర్పించుకొనుట పూజకు అంటే భక్తికి పరాకాష్ట అవుతుంది. సాయిబాబా మాటలను బట్టి ఆయన అనేక ప్రదేశాలలో సంచరించారని తెలుస్తుంది. తిరిగి తిరిగి షిరిడీ గ్రామం చేరారు. ఊరి పొలిమేరలలో ఒక వేపచెట్టు కన్పించింది. చాలాకాలం సాయి ఆ వేపచెట్టు నీడనే ఉన్నారు. సాయినాధునకు కృతజ్ఞతా భావం చాలా ఎక్కువగా ఉండేది. తనకు ఆహారం ఒసగిన వేప ఆకులను మరువలేదు. నీడను ఇచ్చిన షిర్డీ వేపచెట్టును మరువలేదు. ఆకుల చేదును విరిచేశారు సాయి. ఆకులు మాధుర్యమయ్యాయి. **- యం.పి.సాయినాధ్**



వాముతో వాతాపి జీర్ణం

◆ దీనికి ఘాటు వాసన, రుచి ఉంటుంది. ఇది జీర్ణశక్తిని పెంచుతుంది. మలబద్ధకం తొలగిస్తుంది. వెన్నెముకకు బలం చేకూరుస్తుంది. గుండెల్లో ఇతర చోట్ల చేరిన గాలిని బయటకు నెట్టివేస్తుంది.

◆ వామును తింటే అపాన వాయువులు, పులిత్రేన్పులు మొదలైన వాటిని పోగొడుతుంది.

◆ వాము, ఇంగువ, మిరియాలు, అల్లం, యాలకులను కలిపి పొడి చేసుకుని కడుపులోకి తీసుకుంటే జీర్ణశక్తి పెరిగి ఆకలిని పెంచుతుంది.

◆ వాము, ఉప్పు, కలిపి పొడి చేసుకుని అన్నంలో కలుపుకుని తినవచ్చు. కూరల్లో వాడుకోవచ్చు. వాము వాటరుని తాగితే విరేచనాలు, వాంతులు, అజీర్తి సంబంధ వ్యాధులు నోటి అరుచిని పోగొడుతుంది. ❐

పాలు,గంజితో మునగకూర

కావలసినవి: గంజి-కప్పు



పాలు-అరకప్పు, మునక్కాడలు-చిన్నవి ఆరు
బియ్యం- ఒకకప్పు(రెండు గంటల ముందు నానబెట్టుకోవాలి)
తెల్లనువ్వులు-ఒక టేబుల్‌స్పూన్
కొబ్బరిముక్క-చిన్నది పచ్చిమిర్చి-రెండు
ఉప్పు-తగినంత, నూనె-రెండు చెంచాలు
తాలింపుదినుసులు-చెంచా
ఎండుమిర్చి-రెండు
ఉల్లిపాయలు-రెండు
కరివేపాకు, కొత్తిమీర-కొద్దిగా

తయారుచేసే విధానం

నానబెట్టుకున్న బియ్యం, నువ్వులు, కొబ్బరి, పచ్చిమిర్చి తీసుకుని మిక్సీలో మెత్తగా చేసుకోవాలి. మునక్కాడల్ని పొడుగ్గా ముక్కలుగా కోసుకుని ఉడికించి పెట్టుకోవాలి. ఇప్పుడు బాణలిలో నూనె వేడిచేసి తాలింపు దినుసులు కరివేపాకు, ఎండుమిర్చి వేయించాలి. అందులో ఉల్లిపాయ ముక్కలు కూడా వేయాలి. అవి కూడా వేగాక ఉడికించిన మునక్కాడల్ని నీళ్లతో సహా వేసేయాలి. ఐదు నిమిషాలయ్యాక ముందుగా రుబ్బి పెట్టుకున్న బియ్యం మిశ్రమం చేర్చి బాగా కలపాలి. రెండు నిమిషాలయ్యాక గంజి చేర్చి మూత పెట్టేయాలి. కూర కొద్దిగా చిక్కగా అయ్యాక పొయ్యి కట్టేసి పాలు పోసి కలపాలి. చివరగా కొత్తిమీరతో అలంకరించుకుంటే సరిపోతుంది. ఈ కూర అన్నంలోకి కమ్మగా ఉంటుంది. ❐

వారఫలం

మేషం: కొన్ని ఆపదలకు అవకాశం. రుణయోగం, సంతాన చర్చలు చేస్తారు. ప్రమోషన్స్‌కు అవకాశం. అనుకున్నది సాధించలేకపోవుట మిమ్మల్ని బాధిస్తుంది. దీర్ఘకాలిక సమస్యల నుండి బయటపడతారు. సోదరుల నుండి ధనలాభం పొందుతారు.

వృషభం: ఉద్యోగ సౌఖ్యం, వృత్తియందు ధనలాభాలను పొందుతారు. చేపట్టిన పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తిచేస్తారు. బంధువుల సహాయ సహకారాలు అందుకుంటారు. వివాదాలకు, కోపతాపాలకు దూరంగా ఉండడం మంచిది.

మిథునం: శత్రువులపై విజయాన్ని పొందుతారు. ధర్మరక్షణ, శారీరక శ్రమలకు గురవుతారు. వ్యాపార ద్వేషాలు పెరిగేందుకు అవకాశం. కుటుంబ సభ్యులతో ఏర్పడిన వివాదాలు తొలగుతాయి.

కర్కాటకం: శారీరక బాధలకు అవకాశం. వృత్తి బాధలు, రుణబాధలకు అవకాశం. కీర్తి, ప్రమోషన్స్‌కు అవకాశం. వ్యవహారంలో విజయాన్ని పొందుతారు. భాగస్వామ్య వ్యాపారాలలో మంచి లాభాలు పొందుతారు.

సింహం: యత్న కార్యసిద్ధి, ఉద్యోగంలో ప్రమోషన్స్‌ను పొందుతారు. ధనలాభాలను పొందుతారు. రాజభయములు. దూరపు బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

కన్య: వ్యతిరేకతలు, ఆరోగ్య భంగం, స్థాన చలనం. ఆర్థిక వ్యవహారాలలో తొందరపాటు వద్దు. ముఖ్యమైన పనులలో నిదానం అవసరం. కోపతాపాలకు, విందువినోదాలకు దూరంగా ఉండటం మంచిది.

తుల: విలాస జీవనములు, విద్యార్థులకు అధిక శ్రమకు అవకాశం. కీర్తి, ప్రమోషన్స్ పొందుతారు. ఆధ్యాత్మిక భావాలు కలిగి ఉంటారు. వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు.

వృశ్చికం: ఉద్యోగులకు ధనలాభాలు, ఆరోగ్యం బాగుంటుంది. గౌరవాభివృద్ధిని పొందుతారు. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది. కొత్త పనులు చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు.

ధనుస్సు: కుటుంబ సౌఖ్యాలను పొందుతారు. వ్యాపారంలో ధన లాభాలను పొందుతారు. యాత్రా సందర్శన చేస్తారు. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తిచేస్తారు. దీర్ఘకాలిక సమస్యలు తీరి ప్రశాంతత పొందుతారు. అనుకోని ఆహ్వానాలు అందుకుంటారు.

మకరం: వృత్తి వ్యాపార ఉద్యోగాదులందు లాభాలను పొందుతారు. కుటుంబ గౌరవ వృద్ధిని సాధిస్తారు. బంధువుల నుండి ఎదురైన సమస్యలను అధిగమిస్తారు. చేపట్టిన పనులు నిదానంగా పూర్తి చేస్తారు.

కుంభం: వ్యాపారంలో లాభాలను పొందుతారు. ఆకస్మిక సంఘటనలు. సంఘంలో మీకు తగిన గౌరవం పొందుతారు. ధనప్రాప్తియోగం. వ్యక్తులు పరిచయమై కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

మీనం: నూతన ఆలోచనలు కలిసి వస్తాయి. వ్యాపారంలో లాభాలను పొందుతారు. గౌరవాన్ని పొందుతారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది. కుటుంబ సభ్యుల సహాయ సహకారాలు అందుతాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



హార్ట్‌ని టచ్ చేసే మూవీ

బెల్లంకొండ శ్రీనివాస హీరోగా ద్వారకా క్రియేషన్స్ బేనర్‌పై బోయపాటి శ్రీను దర్శకత్వంలో మిర్యాల రవీందర్‌రెడ్డి నిర్మించిన చిత్రం జయ జానకి నాయక. ఈ సినిమా ఆగస్టు 11న విడుదల కానుంది.. ఈసందర్భంగా దర్శకుడు బోయపాటి శ్రీనుతో జరిపిన ఇంటర్వ్యూ విశేషాలు..



హార్ట్‌ఫుల్ మూవీ:
ఈచిత్రం ప్రతి ఒక్కరి గుండెను టచ్ చేసే సినిమా.. హార్ట్‌ఫుల్ మూవీ.. నేను నా మొదటి సినిమా భద్రను మంచి లవ్, ఫ్యామిలీ ఎమోషన్స్, యాక్ష్ ఇలా అన్ని ఎలిమెంట్స్ కలగలిపి బ్యూటిఫుల్ లవ్‌స్టోరీగా ఎలా చేశానో అలాంటి లవ్‌స్టోనీ జయజానకి నాయక.. ఇందులో కూడ అద్భుతమైన ఫ్యామిలీ ఎమోషన్స్, యాక్షన్ ఎలిమెంట్స్ అన్ని ఉంటాయి.. కొత్తగా ఉండాలనే ఆలోచనలతోనే టైటిల్ విషయంలో కొత్తగా ఉండేలా ప్లాన్ చేసుకున్నాను.. నేను ఇప్పటి వరకుచేసిన ఆరు సినిమాలు డిపరెంట్‌గా ఉంటాయి.. ఈ చిత్రం 'భద్ర' స్టైల్‌లో ఉంటుంది. అలాగే నా స్టయిల్‌లో యాక్షన్ పార్ట్‌కూడ ఉంటుంది.. కథలో భాగంగానే పాటలు, ఫైట్స్‌అన్నీ చక్కగా అమిరాయి.

ఇచ్చిన మాట కోసం చేసిన సినిమా
మనకొక క్యారెక్టర్ ఉండాలి..మన మాటకు ఒక విలువ ఉండాలి.. అలా సరైనోడు తర్వాత బెల్లంకొండ శ్రీనివాస్‌తో సినిమా చేస్తానని మాటిచ్చాను.. ఆ మాటకోసం ఈ సినిమా చేశాను.. అలాగని ఏదోసినిమా చేయాలని కాకుండా నేనుచేసిన ఆరు సినిమాలకంటే ఓ పాయింట్ ఎక్కువగానే ఈసినిమాను తెరకెక్కించాను.

వయసుకు తగ్గ డైలాగ్స్: లెజెండ్ తర్వాత బన్నీతో సరైనోడు సినిమా చేసే సమయంలో మీకెలా సరిపోతుందని చాలా మంది అన్నారు..అయితే సరైనోడు సినిమాను బన్నీ లాంగ్వేజ్‌కు తగినట్టుగానే తెరకెక్కించాను.. అలాగే బెల్లంకొండ శ్రీనివాస్ బాడీ లాంగ్వేజ్‌కు తగినట్టుగాన ఈసినిమాను తెరకెక్కించాను..డైలాగ్స్ కూడ తన వయసుకు తగ్గట్టే ఉంటాయి.

శ్రీను లాంటివాడు మన ఇంట్లో ఉండాలనుకుంటారు: శ్రీను రా మెటీరియల్.. ఈసినిమా కోసం 25-30 కిలోల బరువు పెరిగాడు.. తర్వాత 17 కిలోల వరకు తగ్గి మేకోవర్ అయ్యాడు.. సినిమా చూసిన తర్వాత బెల్లంకొండ శ్రీనివాస్ వంటి యువకుడు మన కుటుంబంలో ఉండాలని ప్రతిఒక్కరూ కోరుకుంటారు.

మెసేజ్ ఇస్తున్నాను: నేను ఇప్పటి వరకు చేసిన ప్రతి సినిమాలో ఏదో ఒక మెసేజ్ ఇస్తూనే వచ్చాను.. అలాగే ఈసినిమాలో అమ్మాయిలకు సంబంధించి మంచి మెసేజ్ ఉంటుంది.. నిజమైన ప్రేమేంటి? మనం అమ్మాయిలను ఎలా కాపాడుకోవాలని ఈసినిమాలో చూపించాను.

బడ్జెట్‌ను మించి బిజినెస్ అయ్యింది:
మేకింగ్‌లో ఎక్కడా కాంప్రమైజ్ కాలేదు.. అందుకే బడ్జెట్ ఎక్కువైంది.. అయితే ఇది ముందగానే అనుకున్నదే.. అలాగే బిజినెస్ బడ్జెట్‌ను మించి అయ్యింది.. ఎందుకంటే నేనే సినిమాచేసేటపడు ప్రేక్షకులు, డిస్ట్రిబ్యూటర్స్ నా సినిమా ఎలా ఉంటుందో నని ఓ ఎక్స్ పెక్టేషన్స్‌తో ఉంటారు.. ఆ అంచనాలకు తగ్గకుండా సినిమా చేయాలను కుంటున్నాను చేస్తాను.అలాగే ప్రతి సినిమాను మొదటి సినిమాలా ఫీలై చేస్తాను.

నిర్మాత చాలా గ్రేట్:
ఈసినిమాకు నిర్మాత మిర్యాల రవీందర్‌రెడ్డి డబ్బు పెట్టాడని కాదుకానీ, తనకి సినిమాలంటే ఫ్యాషన్.. నన్ను కలిసిన రోజు ఒక మాట అన్నాడు..సార్.. నేనుజీవితంలో చెప్పుకునే సినిమా ఒకటి చేయాలి.. తెలుగు ప్రేక్షకులకు దగ్గరవ్వాలి.. డబ్బుతో నాకు సంబంధం లేదు.. అని చెప్పాడు. తన మాట ప్రకారం ఎక్కడ ఎంత అవసరమో అంతగా ఖర్చుపెట్టి చేసిన సినిమా ఇది.

తదుపరి చిత్రాలు:
ప్రస్తుతం చిరంజీవి గారు 'ఉయ్యాలవాడ నరసింహారెడ్డి' సినిమా చేయబోతున్నారు.. తర్వాత ఏ సినిమాచేస్తారో తెలియదు కానీ,, ఆయనకు కథ రెడీ చేసేశాను.. రెండు నెలలు ఇంకా టైమ్ తీసుకుని ఇంకా బాగా వచ్చేలా రాసుకుంటున్నాను.. అలాగే మహేష్‌గారికి తగ్గ కథ కూడ రెడీ .. ఇప్పటి వరకు ఆయన చేయని జోనర్ మూవీ.. ఆయన డేట్స్ ఎక్కువగా కావాల్సి ఉంటుంది.. అలాగే వచ్చే ఏడాది జూన్, జూలై కంతా బాలయ్యబాబుతో సినిమా స్టార్ చేసేస్తాను.

లక్నోలో భారీ షెడ్యూల్

సూపర్‌స్టార్ మహేష్, సూపర్‌డైరెక్టర్ కొరటాల శివ కాంబినేషన్‌లో డివివి ఎంటర్‌టైన్‌మెంట్స్ ఎల్‌ఎల్‌పి బేనర్‌పై సూపర్‌హిట్ చిత్రాల నిర్మాత డివివి దానయ్య ఓ భారీ చిత్రాన్ని నిర్మిస్తున్న విషయం తెలిసిందే.. ఈచిత్రం తాజా షెడూ ్యల్ ఆగస్టు11 నుంచి 22 వరకు లక్నోలో జరుగుతుంది.. ఆగస్టు 9 సూపర్‌స్టార్ మహేష్‌బాబు పుట్టిన రోజుర సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ లక్నోలో జరిగే షెడ్యూల్‌కి సంబంధించిన వివరాలు తెలియజేశారు.. సూపర్‌స్టార్ మహేష్ , హీరోయిన్ కైరా ఆద్వానీ, ప్రకాష్‌రాజ్‌లతోపాటు ప్రముఖ తారాగణం పాల్గొనే కీలక సన్నివేశాలతోపటు పీటర్ హెయిన్స్ సారథ్యంలో ఓ భారీ యాక్షన్ ఎపిసోడ్ చిత్రీకరిస్తున్నారు.. ఈచిత్రాన్ని జనవరి 11న సంక్రాంతి కానుకగా విడుదలచేయటానికి సన్నాహాలు చేస్తున్నారు. దేవిశ్రీప్రసాద్ సంగీతం, రవికె. చంద్రన్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు.. నిర్మాత డివివి దానయ్య, దర్శకత్వం కొరటాల శివ.

'రావోయి మా ఇంటికి' గీతాలు



తెలుగు, హిందీ, మలయాళ భాషల్లో పలుచిత్రాలకు సంగీతం అందించిన సాకేత్ సాయిరామ్ దర్శకుడిగా తెరకెక్కిస్తోన్న చిత్రం 'రావోయి మా ఇంటికి' బ్లాక్ పెప్పర్ స్క్రీన్స్ పతాకంపై డాలీభట్ నిర్మిస్తున్నారు.. శ్రీధర్, కావ్యాసింగ్ , అవంతిక, హీరో, హీరోయిన్లుగా నటిస్తు న్నారు. .సాకేత్ సాయిరామ్ కీలకపాత్ర పోషిస్తూ సంగీ తం కూడ అందిస్తున్నారు. ఈచిత్రం ఆడియో వేడుక బుధవారం హైదరాబాద్ ఫిలిం ఛాంబర్‌లో సినీ ప్రముఖుల సమక్షంలో జరిగింది. ముఖ్యఅతిథిగా దర్శక,నిర్మాత తమ్మారెడ్డి భరధ్వాజ తొలి సిడిని ఆవిష్కరించి సీనియర్ దర్శకుడు రేలంగి నరసింహారావుకు అందజేశారు. అనంతరం తమ్మారెడ్డి భరధ్వాజ మాట్లాడుతూ, సాకేత్ నా చిత్రంతోనే సంగీత దర్శకుడిగా పరిచయం అయ్యారని, మంచి మ్యూజిక్ డైరెక్టర్ అన్నారు. పాటలు, సినిమా విజయం సాధించి అందరికీ మంచి పేరు తీసుకురా వాలని అన్నారు. దర్శకుడు సాకేత్ సాయిరామ్ మాట్లా డుతూ, 30శాతం థ్రిల్లర్, 70శాతం కామెడీ అంశాలతో తెరకెకి ్కంచిన సినిమా అన్నారు. కాన్సె ప్ట్‌ను నమ్ముకుని తెరకెక్కించామన్నారు. కథేహీరో, ప్రతి పాత్రలోనూ వైవిధ్యం ఉంటుం దన్నారు. మొత ్తం 5 పాటలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో హీరో శ్రీధర్, హీరోయిన్ అవంతిక, ఎగ్జిక్యూటివ్ నిర్మాత కె.దిలీప్ కుమార్‌రెడ్డి, అమృత్ పులి, డికె గోయిల్ తదితరులు పాల్గొన్నారు.

మెగా ఆశీస్సులతో సాయిధరమ్‌తేజ్ చిత్రం

మెగా హీరో సాయిధరమ్‌తేజ్ కథానాయ కుడిగా, లావణ్యత్రిపాటి కథానాయికగా సికె ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రై లిమిటెడ్ పతాకంపై వివి వినాయక్ దర్శకత్వంలో ప్రొడక్షన్ నెం 4గా హీరోసాయిధరమ్‌తేజ్ తల్లి శ్రీమతి విజయదుర్గ స్క్రిప్టును అందించారు. ఇప్పటి వరకు చేసిన సినిమాలతో ఎనర్జిటిక్‌గా పేరు తెచ్చుకున్న సాయిధరమ్‌తేజ్ పవర్‌ఫుల్ సినిమాలకు చిరుమానా అన్పించుంటున్న వివి వినాయక్ మొదటి కాంబినేషన్‌లో రూపొందుతున్న మరో పవర్‌ఫుల్ ఎంటర్



సి.కల్యాణ్ నిర్మిస్తున్న భారీ చిత్రం బుధవారం ఉదయం ప్రారంభమైంది.. మెగాస్టార్ చిరంజీవి యూనిట్‌కు ఆల్‌దిబెస్ట్ అంటూ అం దించిన ఆశీస్సులతో ఈచిత్రన్ని ప్రారం భిం చారు.. హీరో సాయిధరమ్‌తేజ్‌పై తీసిన తొలిషాటక్‌కు ప్రముఖ రచయిత పరుచూరి వెంకటేశ్వరరావు క్లాప్ ఇవ్వగా మరో ప్రముఖ రచయిత సత్యానంద్ కెమెరా స్విచ్చాన్ చేశారు.. ఈచిత్రానికి కథ, మాటలు అందించిన ఆకుల శివ ఫస్ట్ షాట్‌కు డైరెక్టు చేశారు. టైనర్ ఇది.. ఈచిత్రం రెగ్యులర్ షూటింగ్ సెప్టెంబర్ మొదటి వారంలో ప్రారంభం అవుతుంది. సాయిధరమ్‌తేజ్ లావణ్య త్రిపాఠి జంటగా నటించే ఈచిత్రంలో ప్రముఖ తారాగణం ముఖ్యపాత్రలు పోషిస్తారు.. ఈచిత్రానికి కథ, మాటలు: ఆకుల శివ, సినిమాటోగ్రఫీ: విశ్వేశ్వర్, ఎడిటింగ్: గౌతం రాజు, ఆర్ట్: బ్రహ్మ కడలి. మేకప్: బాషా కాస్ట్యూమ్స్: వాసు స్టిల్స్: శ్రీను , ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్స్: జిజికె రాజు, సతీష్ కొప్పినీడి, కోడైరెక్టర్స్: సూర్యదేవర ప్రభాకర్ నాగ్, పుల్లారావు, కొప్పినీడి, సహనిర్మాతలు: సివి రావు, వత్స నాగరాజు, నిర్మాత : సి.కళ్యాణ్, స్క్రిప్టు, దర్శకత్వం: వివి వినాయక్.

చూసిన వాళ్లకు షాకే!



బాలీవుడ్‌బ్యూటీ స్టార్ హీరోయిన్ అనుష్కశర్మ తనసినిమాల్లోనే కాదు బయట పార్టీలకు వెళ్లినా సింపుల్‌గానే వెళ్తుంది.. స్టార్‌హీరోయిన్ అనే ఆలోచన లేకుండా మాట్లాడుతుంది.. తాజా ఒక మ్యాగజైన్ కోసం హుందాగా ఇలా ఫోజ్ ఇచ్చి తనలోని కొత్త కోణాన్ని బయటపెట్టింది.. రెట్రోల లుక్‌తో ఇలా అదరగొట్టే స్టైల్‌తో కన్పించింది.. వెల్వెట్ సూట్‌లతో ఫ్యాన్సీ జాకెట్‌లు వేసుకుని ఫొటో షూట్ చేసింది.. ఈ డ్రెస్సుల్లో కొత్తగా కన్పించటమే కాకుండా తనలో ఉండే గర్వాన్ని , పవర్‌ను పూర్తిగా చూపించి చూసే వాళ్లకుషాక్ ఇచ్చిందంటున్నారు.. అమ్మడు తన ప్రొడక్షన్‌లోనిర్మించబోతున్న పరి సినిమా పనుల్లో బిజీగా ఉంది..ఇదే కాకుండా రణభీర్ కపూర్ హీరోగా చేస్తున్న సంజయ్ దత్ బయోపిక్‌లో కూడ నటిస్తోంది.

పక్కాహిట్ అని ఆరోజే డిసైడయ్యా



14 రీల్స్ బేనర్ అంటే తెలుగు సినిమాకు ఓ బ్రాండ్ ఉంది.. కమర్షియల్ నిర్మిసూ ్తనే ఇన్నోవేటివ్ థాట్స్‌ను ఎంకరేజ్ చేయటంలో ముందుంటుంది.. ఇపుడు యూత్‌స్టార్ నితిన్ కథానాయకుడిగా హను రాఘవపూడి దర్శకత్వంఓల లై చిత్రాన్ని వెంకట్ బోయిన్‌పల్లి సమర్పణలో14 రీల్స్ పై రామ్ ఆచంట, గోపీ ఆచంట, అనీల్ నిర్మించిన సంగతి తెలిసిందే.. ఈనెల 11న ఈచిత్రం ప్రేక్షకుల ముందకు రానుంది.. బుధవారం హైదరాబాద్‌లో హను రాఘవపూడి పాత్రికేయులతో మాట్లాడారు.ఆయన మాటల్లోనే.

ఆయన నటించిన చిత్రాలన్నీ చూశాను.. ఆయనతో కలిసి ఓసినిమాల చేయాలని అప్పటి నుంచి ఉండేది.. ఇన్నాళ్లకు అది వీలైంది.. నేను భయపడుతూనే కథను ఆయనకు విన్పించాను.. ఆయనకు నచ్చటంతో చేస్తానని వెంటనే ఒకే చేశారు.. అయనలా అన్న రోజునే సినిమా హిట్ అవుతుందనే నమ్మకం బలంగా కల్గింది.. ఆయన క్యారెక్టర్ చాలా స్టైలిష్‌గా ఉంటుంది.. సినిమాకు హైలెట్ పాయింట్ అవుతుంది.

భారీగానే ఖర్చు:
కథకు తగ్గట్టు , నితిన్ మార్కెట్ వేల్యూను అనుసరించే సినిమా మేకింగ్ చేశాం.. అనిల్‌గారు ప్లానింగ్ అర్భుతం.. రేపుసినిమాను తెరపై చూస్తూ 70 కోట్ల సినిమా చూస్తున్నట్టు అన్పిస్తుంది.. నిర్మాతలు నా కెంతోస్వేచ్ఛ నిచ్చారు.. అది తెరపై కనబడుతుంది.. ఇది రివేంజ్ డ్రామామూవీ అని చెప్పొచ్చు. కానీ రీవెంజ్‌పార్ట్ నా ప్రతి సినిమాలో లవ్ కామన్‌గా ఉంటుంది.. ఆపాయింట్‌తోనే మిగతా కథను అల్లుకుంటూ ప్రేమలో ఒక్కొక్కరిది ఒకో స్టైల్ ఉంటుంది. ఆ స్టైల్‌లో నా క్రియేటివిటీని వాడి డిఫరెంట్‌గా కథ రాసుకుంటూ లైసినిమా చేశాను.. అయితే ఇందులో యాక్షన్ కూడ ఉంటుంది..అది భారీస్థాయిలోనే ఉంటుంది..

అమెరికాలో షూటింగ్:
మన దేశంలో బోలెడన్ని లొకేషన్స్ ఉన్నాయి. కానీ అవి సరిపోవని అన్పించింది.. కథ డిమాండ్ మేరకు అమెరికాలో ఎక్కువ షూటింగ్ చేశాం.. లొకేషన్స్ అన్నీ కథకు బాగా కుదిరాయి.. అందుకే సినిమా అంత బ్యూటిఫుల్‌గా వచ్చింది.. మొత్తం 95 రోజుల్లో షూటింగ్ పూర్తిచేశాం..

అర్జున్‌ను విలన్‌గా .. అర్జున్‌గారంటే చిన్ననాటి నాకు ఎంతో ఇష్టం.. ఉంటుంది.

దర్శకుడిగా ఎంజాయ్ చేస్తున్నాను..
సినిమా హిట్ అయితే పొంగిపోవటం, ఫ్లాప్ అయితే కుంగిపోవటం తెలియదు.. స్థిరత్వంతో ఉంటాను.. అందుకు కారణం నా స్నేహితులు, నా చుట్టూ ఉన్న వాతావరణం.

తదుపరి చిత్రాలు:
నానితో ఓ సినిమా ప్లాన్ చేస్తున్నాను.. ఆర్మీ బ్యాక్‌డ్రాప్‌లో సాగే కథ ..లడక్‌లోసినిమా రన్ అవుతుంది.. కాబట్టి వచ్చే మే వరకు షూటింగ్ చేయలేం.. అలాగే నాని కూడ ఇతర సినిమాలతో బిజీగా ఉన్నాడు.. ఈ గ్యాప్‌లో మరోసినిమా చేయటానికి ప్లాన్ చేస్తున్నాను.

న్యూ ఫొటో లుక్
- రాధికా ఆప్టే



పునర్వ్యవస్థీకరణ దిశగా 'టాటాగ్రూప్'



ముంబయి,ఆగస్టు 9: భారత్‌లోనే అతిపెద్దగ్రూప్ బిజినెస్ సంస్థ లున్న పారిశ్రామికదిగ్గజం టాటా గ్రూప్‌కు ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆరునెలల్లోపే కంపెనీ ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్ గ్రూప్ పెద్ద వ్యాపారాలపై దృష్టి సారించారు. అంతేకాకుండా వినియోగరంగ వ్యాపారం, ఆర్థికసేవలరంగాన్ని మరింత విస్తరించేయోచనలో ఉన్నారు. అలాగే కొన్ని చిన్న యూనిట్లను విలీనంచేయడం లేదా విక్రయించడం వంటివి చేపట్టారు. కంపెనీ గ్రూప్‌సంస్థల సీనియర్ ఎగ్జిక్యూటివ్‌ల వ్యాఖ్యలను బట్టిచూస్తుంటే టాటాగ్రూప్‌లోని వందకుపైగా ఉన్న యూనిట్లలో కనీసం మూడోవంతు యూనిట్లను ప్రక్షాళనచేస్తారనిఅంచనా. చంద్రశేకరన్ ఆయనటీమ్ లాభదాయకతలేని సంస్థలను విక్రయించడం లేదా ఇతర యూనిట్లలో విలీనం చేయడానికి యోచిస్తోంది. 149 ఏళ్ల టాటా కుటుంబంచారిత్రక ప్రాభవం, సామాజిక బాధ్యతగా బిజినెస్ విస్తరణలో ఈప్రక్రియ తప్పదన్న వాదన కూడా వినిపిస్తోంది. టాటాస్టీల్, మోటార్స్, విద్యుత్ కంపెనీలు ఎక్కువగా రుణభారంతో సతమతం అవుతున్నాయి. టాటామోటార్స్‌కు 786.261 కోట్లు, టాటాపవర్ 488.154కోట్లు, టాటాకమ్యూనికేషన్స్ 92.136 కోట్లు, టాటా కెమికల్స్‌కు 50,786 కోట్లు, టాటాస్టీల్ 830.14 కోట్లు రుణభారంతో సతమతం అవుతున్నాయి. 54ఏళ్ల టాటాసన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్ ఆయన సన్నిహితులతో నిర్వహించిన అత్యంత కీలక సమావేశాల్లో ఆఫ్రికాలోని బస్సుల అసెంబ్లింగ్‌వంటి యూనిట్లు చర్చకు వచ్చాయి. వినియోగరంగం,రిటైల్ బిజినెస్‌లను విలీనం చేయాలని, ఇన్‌ఫ్రా సంస్థలను ఒకే గొడుగు కిందకు తీసుకువచ్చి, రక్షణరంగ యూనిట్లను ఏకీకృతంచేయడం, టెక్నాలజీ సంస్థలను కూడా ఒకేసంస్థగా కలపడం వంటివిచేయాలని నిర్ణయించినట్లు సమాచారం. కొన్ని బిజినెస్‌లనుంచి వైదొలగడమే మేలన్న భావనతో కూడా ఉన్నారు. సంక్లిష్టస్థితిలో ఉన్న వ్యాపారాలను సమ్మిళితంచేసి సులువుగా మెరుగుపరిచేచర్యలకు శ్రీకారం చుడుతున్నట్లు మార్కెట్‌నిపుణులు చెపుతున్నారు. అయితే ఇందుకు చట్టపరమైన అనుమతులు కూడా అవసరం అవుతాయి. టాటాగ్రూప్ కంపెనీల్లో అత్యంత విలువలున్న సంస్థలుగా టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, టాటామోటార్స్, టాటాస్టీల్ వంటివి గ్రూప్ మార్కెట్‌విలువల్లో మూడొంతుల వాటాతో ఉంటాయి. టాటామోటార్స్ 1390 కోట్లు, టాటాస్టీల్ 559 కోట్లు, టిసిఎస్ 4,970కోట్లు,టాటాపవర్ 217కోట్లు, టైటాన్ 543కోట్లు, ఇతర వ్యాపారాలు 1081 కోట్లవరకూ ఉన్నట్లు అంచనా. ఇతరకంపెనీలు అంటే టాటాగ్రూఫ్‌లోని 20వరకూ ఉన్న జాబితా కంపెనీలుగా పరిగణించారు. ఆటాకంపెనీల్లో అతిపెద్ద ఆరు కంపెనీలు 90శాతం గ్రూప్‌మార్కెట్ విలువలు, మొత్తం రాబడులు కలిగి ఉన్నట్లు అంచనా. ఇందుకోసం టాటా సన్స్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్ సౌరభ్ అగర్వాల్‌ను ఛీఫ్ ఫైనాన్షియల్ అధికారిగా నియమించింది. ఈ పోస్టు గడచిన ఐదేళ్లుగా ఖాళీగా ఉంది. కెఎంబిర్లా గ్రూప్‌లో కీలక విభాగంనుంచి అగర్వాల్ టాటాసన్స్‌కు వచ్చారు. ఇక శువ మండల్‌ను గ్రూప్ లీగల్ కౌన్సెల్‌గా నియమించారు. భరత్ వాసానినుంచి ఆయన భాధ్యతలు స్వీకరించారు. అలాగే చంద్రశేఖరన్ బ్యాంక్ ఆఫ్ అమెరికానుంచి అంకుర్‌వర్మ, మెటల్‌స, మైనింగ్ డీల్స్‌కోసం నిపుణ్ అగర్వాల్ వంటివారిని నియమించారు. మరింతగా ఉన్నతస్థాయి నియామకాలు అందుతాయని అంచనా. ముఖ్యంగా టాటా గ్రూప్‌ను పునర్వ్యవస్థీకరరించాలన్న లక్ష్యంతో నడుస్తున్నట్లు అంచనా. గ్రూప్ ఆస్తిఅప్పులపట్టీని కూడా ప్రక్షాళనచేసేందుకు చంద్రశేఖరన్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. పనితీరుకుముందు ఫిట్‌నెస్ ముఖ్యం అన్న రీతిలో ఆయన ఉన్నారు.

లాభాలు, నగదు నిల్వలపై కంపెనీలు ఎక్కువ దృష్టిపెడు తున్నాయి. నిర్వహణ మార్జిన్లకంటేముందు లాభదాయకతపెంచాలన్న లక్ష్యం కనిపిస్తోంది. మొత్తం 25 జాబితాఅయిన టాటా కంపెనీల రుణ భారం 2.42లక్షలకోట్లుగా ఉంది. అంతకుముందు సైరస్ మిస్త్రీ ఛైర్మన్‌గా ఉన్న కాలంలో రూ.1.75 లక్షలకోట్లు రుణభారంనుంచి భారీగానే పెరి గింది. టాటాటెలిసర్వీసెస్ 35వేల కోట్ల రుణాన్ని అప్పట్లో ఈ రుణభారం మొత్తంలోచేర్చులేదు. టాటాటెలీపైనే చంద్రశేఖరన్ ఎక్కువ దృష్టిపెట్టినట్లు ప్రస్తుత వాతావరణం స్పష్టంచేస్తోంది. మిస్త్రీ నాలుగేళ్ల పదవీకాలాన్ని ముగించి తాత్కాలిక ఛైర్మన్‌గా రతన్‌టాటాను నియమించిన తర్వాత సెర్చ్‌కమిటీ టిసిఎస్ చంద్రశేఖరన్‌ను టాటాసన్స్‌ఛైర్మన్‌పోస్టుకు సిఫారసు చేసింది. ఎన్‌టిటి డొకొమొ కార్పొరేషన్‌తో ఉన్న 1.2 బిలియన్ డాలర్ల వ్యాజ్యంపరిష్కరించేందుకురతన్‌టాటా ప్రమేయం అనివార్యం అయింది. అందువల్లనే చంద్ర ఈ టెలికాం యూనిట్‌ను ఎక్కువ సమస్యాత్మకంగా ఉన్నట్లు గుర్తించారు. రిలయన్స్‌జియో వచ్చిన తర్వాత ట్యారిఫ్ వార్‌లో టాటాటెలి ఉక్కిరి బిక్కిరి అవుతుననసంగతి తెలిసొందే. వినియోగరంగ ఉత్పత్తులు, రిటైలింగ్, టాటామినరల్ వాటర్‌నుంచి జ్యూయెలరీ, పాదరక్షలు వంటి వాటిని టాటాగ్లోబల్ బేవరేజెస్, టాటాకాఫీ, టైటాన్‌కంపెనీ, ట్రెంట్, టాటాయూనిస్టోర్ లిమిటెడ్ సంస్థలుగా నిర్వహిస్తోంది. ఇక రక్షణరంగంలోని కంపెనీలను కూడా ఒకే సంస్థగా తీర్చిదిద్దాలని అంచనా. టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్, టాటా అడ్వాన్స్‌డ్ మెటీరియల్స్, టాటాపవర్ కంపెనీ, టాటామోటార్స్ వంటివి రక్షణరంగ పోర్టుఫోలియోలో ఉన్నాయి. ఇక టెక్నాలజీ విభాగ సంస్థలన్నింటినీ టిసిఎస్‌పరిధిలోనికి తెస్తారు. టాటాగ్రూప్‌ను కామధేనువుగా టిసిఎస్ కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఇక ఆర్థిక సేవలపరంగాచూస్తే టాటాకేపిటల్ లిమిటెడ్‌సంస్తగా స్వల్ప మొత్తంలో నడుస్తోంది. ఆశించిన స్థాయిలో రిటర్నులు రాని సంస్థలను దీర్ఘకాలిక బాటలో భారీ రిటర్నులు వచ్చే సంస్థల్లో కలపడమే మంచిదన్న భావనలో కొందరు మార్కెట్‌నిపుణులుసైతం టాటాగ్రూప్ ప్రక్షాళన విధానంపై విశ్లేషణ చేస్తున్నారు.

లాభాలు / నష్టాలు

రూ.లలో రూ.లలో

కంపెనీ పేరు	ప్రస్తుత ధర రూ.లలో	మార్పు శాతం
బ్యాంక్ ఆఫ్ ఇండియా	158.45	
కార్పొబ్యాంకు	50.15	
హ్యావెల్స్	497.90	
హిందాల్కో	239.35	
టైటాన్	618.90	
ఒఎన్‌జిసి	165.55	
ఏసియన్ పెయింట్స్	1155.25	
డిఎల్‌ఎఫ్	178.65	
గ్లాక్సో	381.70	
హిందూస్థాన్.జింక్స్	286.40	
భెల్	134.80	

మార్కెట్ నష్టాలు (బిఎస్ఇ)

నాట్కోఫార్మా	830.60
సన్‌ఫార్మా	474.75
ముత్తూట్‌ఫిన్	458.30
బజాజ్ ఫైనాన్స్	1700.90
ఆదానిపోర్ట్సు	396.95
ఐఎల్‌అండ్‌ఎఫ్	83.20
బజాజ్ ఫిన్‌ఎస్‌వి	5113.70
బజాజ్ ఆటో	2883.05
గోద్రెజ్ జెసిపి	922.40
ఇంజనీర్స్ ఇండియా	155.20
ఎస్కార్ట్స్	634.75

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు) (Rs. Per Kg)

ఫామ్‌గేట్	(Farmgate)	77
డ్రెస్స్‌డ్	(Dressed)	91
విత్ స్కిన్	(with skin)	127
స్కిన్‌లెస్	(Skinless)	150

గుడ్ల ధరలు

Ph:040-23234068

నెక్ రేట్లు (9 - 8 - 2017) NECC RATES

వందకు, రూ.లలో	Rs.per 100 eggs	
హైదరాబాద్	330	Hyderabad
(రిటైల్ ధర రూ.3.95		(Retail Price Rs.3.95)
విజయవాడ	340	Vijayawada
గోదావరి	340	Godavari
విశాఖపట్నం	345	Visakha
వరంగల్	332	Warangal
చిత్తూరు	365	Chittoor
చెన్నై	372	Chennai
ముంబయి	375	Mumbai
న్యూఢిల్లీ	347	New Delhi
కోల్‌కతా	367	Kolkata
బెంగళూరు	365	Bangalore
నమక్కల్	365	Namakkal

బులియన్ ధరలు

	8 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	27100	27130
22 క్యారెట్లు (10గ్రా)99.5	27140	27130
వెండి .999 (కేజి)	40071	40308
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29030	28970
22 క్యారెట్లు (10గ్రా)99.5	27150	27090
వెండి .999 (కేజి)	40055	40295
చెన్నయ్		
24 క్యారెట్లు10(గ్రా)	29050	28990
22 క్యారెట్లు	27170	27110
వెండి బార్ (కేజి)	40068	40336
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	29060	29020
22 క్యారెట్లు (10గ్రా)	27180	27140
వెండి (కేజి)	40092	40372
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	28990	29000
22 క్యారెట్లు (10గ్రా)99.5	27110	27120
వెండి .999 (కేజి)	40308	41072
విశాఖపట్నం		
24 క్యారెట్లు10(గ్రా)	28990	29000
22 క్యారెట్లు	27110	27120
వెండి బార్ (కేజి)	40308	41072

జిఎస్‌టి రిటర్నుల దాఖలకు తేదీలు ఖరారు



న్యూఢిల్లీ, ఆగస్టు 9: జిఎస్‌టి అమలులోనికి వచ్చినతర్వాత ప్రభుత్వం తుదివిడత పన్ను రిటర్నులు దాఖలుచేసేందుకు గడువు తేదీలను నిర్ణయించింది. జులై, ఆగస్టురిటర్నులు దాఖలు చేసేవారు జులై నెలకు సంబంధించి సెప్టెంబరు ఆరు పది తేదీల్లోపుదాఖలుచేయాల్సి ఉంటుంది. ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ అధ్యక్షతన సమావేశం అయిన జిఎస్‌టిమండలి జూన్‌నెలలోనే జిఎస్‌టి రిటర్నులు దాఖలుచేసేందుక గడువును పొడిగించింది. తుదివిడత రిటర్నులు జిఎస్‌టిఆర్1,2,3 దాఖలుకు జులై ఆగస్టు నెలలపరంగా మరికొంత గడువు ఇచ్చింది. జిఎస్‌టిఆర్3బి దాఖలు చేయాల్సి ఉంటుంది. స్వీయమదింపుచేసిన పన్ను రిటర్నులు మొత్తం వివరాలతోసరఫరా, ఇన్‌పుట్‌క్రెడిట్ మొత్తం వివరాలను పొందుపరచాల్సి ఉంటుంది. కేంద్ర సెంట్రల్ ఎక్సైజ్ అండ్ కస్టమ్స్ బోర్డు కొత్త తేదీలను ప్రకటించింది. ఉత్పత్తులసరఫరాలకు సంబంధించి దాఖలుచేసే ఇఎస్‌టిఆర్-1 జులై నెలకు సంబంధించి సెప్టెంబరు 1నుంచి ఐదవతేదీలోపు దాఖలుచేయాలి. ఆగస్టునెలకు సంబంధించి 16-20తేదీల్లోపు దాఖలుచేయాలి. జిఎస్‌టిఆర్ వన్ దాఖలుకు అసలు గడువుతేదీ సెప్టెంబరు పదిగా నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఇక ఇన్‌వర్డ్ సరఫరాలకు సంబంధించి జిఎస్‌టిఆర్-2ను జులై నెలలో దాఖలుచేయాల్సినవాటిని సెప్టెంబరు 6-10 తేదీల మధ్యలో దాఖలుచేయాలి. ఆగస్టునెలకు సంబంధించి ఇన్‌వర్డ్ సరఫరాల రిటర్నులు గడువు సెప్టెంబరు 21-25తేదీలమధ్యలో దాఖలుచేయాలని సిబిఇసి వెల్లడించింది. వాస్తవానికి వచ్చేనెల 15వ తేదీలోపే వీటిని దాఖలు చేయాల్సి ఉంది. ఇక జిఎస్‌టిఆర్3జులై రిటర్నులను సెప్టెంబరు 11-15మధ్య దాఖలు చేయాలి, ఆగస్టునెల జిఎస్‌టిఆర్3రిటర్నులు సెప్టెంబరు 26-30తేదీలమధ్యలో దాఖలుచేసుకునే వెసులుబాటు కల్పించింది. వాస్తవానికి నెలవారీగా నివేదించే ఈ జిఎస్‌టిఆర్3ని వచ్చే నెల 20వ తేదీలోపుదాఖలుచేయాలి. జిఎస్‌టి ఆర్-3బి పరంగాచూస్తే జిఎస్‌టినెట్‌వర్క్ పోర్టల్ జులై రిటర్నుల దాఖలునుఈనెల ఐదోతేదీ నుంచే ప్రారంభించింది. గడువుతేదీ జులైనెలకు సంబంధించి ఆగస్టు 20వ తేదీగా నిర్ణయిం చారు. అదే ఆగస్టునెల జిఎస్‌టిఆర్-3బి దాఖలుకు సెప్టెంబరు 20వతేదీ గడువుతేదీగా నిర్ణ యించారు. 71.30లక్షల ఎక్సైజ్,సర్వీస్ ట్యాక్స్ వ్యాట్ చెల్లింపుదారులు జిఎస్‌టిఎన్ పోర్టల్‌కు బదిలీ అయ్యారు. ఇప్పటివరకూ 15 లక్షలకొత్త అస్సెస్సీలుకూడా ఈప్లాట్‌ఫామ్‌పై రిజిస్టరయ్యారు. జిఎస్‌టి అమలులోనికి వచ్చిన తర్వాత అప్పటి వరకూఉన్న వివిధ 17పన్నులు,సెస్‌లను కుదించి ఏకీకృత పన్నుగా చేర్చిన సంగతి తెలిసిందే. అయితే జిఎస్‌టి మొట్టమొదటి రిటర్నులు దాఖలుకు ఆగస్టు 20వ తేదీగడువుగా ప్రకటించింది. జిఎస్‌టి నెట్‌వర్క్ ఛైర్మన్ నవీన్‌కుమార్ మాట్లాడుతూ మొత్తం 34 సేవల సంస్థలు అధీకృత సేవా సంస్థలు బల్క్‌ఫైల్ ఇన్వాయిస్‌లను ఆన్‌లైన్‌లో పంపించినవాటిని ఆమోదించేందుకు పరిశీలిస్తున్నట్లువెల్లడించారు.నెలకు 300 కోట్లకు తగ్గనిఇన్వాయిస్‌లు అందుతాయనిఅంచనా. చివరిరోజున 50శాతం మంది రిటర్నులు దాఖలు చేస్తారని అంచనా. పూర్తిస్థాయి రిటర్నులు సెప్టెంబరు చివరికల్లా పూర్తిచేయాలని ఆదేశాలు జారీ చేసారు. 1.3 మిలియన్ల కొత్తసంస్థలు జిఎస్‌టిలో రిజిష్టరుఅయ్యాయి. మొదటి బ్యాచ్ 34 సేవల సంస్థలు గుర్తింపుపొందాయని, వాటిలో 18 సంస్థలు కార్యకలాపాలు కొనసాగిం చేందుకు అనుమతులున్నాయన్నారు.

బ్యాంక్ ఆఫ్ ఇండియా నికరలాభం రూ.87.71కోట్లు

ముంబయి,ఆగస్టు 9: బ్యాంక్ ఆఫ్ ఇండియా నికరలాభం రూ.87.71 కోట్లుగా నిలిచింది. జూన్30వ తేదీతో ముగిసిన తొలిత్రైమాసికంలో కంపెనీ నికరలాభం నష్టాలనుంచి కోలుకుని లాభాల్లోనికి వచ్చింది. అంతకుముందు ఏడాది ఇదేకాలంలో రూ.741కోట్లుగా ఉంది. మార్కెట్ నిపుణులు వాస్తవానికి 15.38 కోట్లు నష్టం వస్తుందని అంచనావేసారు. వారి అంచనాలు తల్లకిందులయ్యాయి. బ్యాంకు స్థూల రాని బాకీలు మొత్తం అడ్వాన్సుల్లో చూస్తే 13.05 శాతంగా ఉన్నాయి. అంతకుముందు మార్చి త్రైమాసికంలో 13.22 శాతం, గత ఏడాది ఇదే కాలంలోని 13.38శాతంతో పోలిస్తే తక్కువగా ఉన్నాయి. బ్యాంక్ ఆఫ్ ఇండియా షేర్లు ఐదు శాతం పెరిగాయి. త్రైమాసిక ఫలితాల ప్రకటన తర్వాత ట్రేడింగ్ చురుకుగా జరిగింది.

అమెజాన్-ఫ్లిప్‌కార్ట్ బిగ్‌ఫైట్!


ముంబయి,ఆగస్టు 9: ఆన్‌లైన్ ఇ-కామర్స్‌సంస్థలు అమెజాన్‌గ్రేట్ ఇండియాసేల్,ఫ్లిప్‌కార్ట్ బిగ్‌ఫ్రీడమ్ సేల్‌తో భారీ ఆఫర్లు వెలుగులోనికి వచ్చాయి. స్వాతంత్ర్య దినోత్సవాని పురస్కరించుకుని ఈ రెండుసంస్థలు భారీ డిసౌంట్లతో కస్టమర్లకు ఎరవేస్తున్నాయి. ఎలక్ట్రానిక్స్, టెలివిజన్లు, స్మార్ట్‌ఫోన్లు, మరికొని ఇతర కీలక ఉత్పత్తులకు భారీడిస్కౌంట్లుప్రకటించింది.సుదీర్ఘ ప్రజాస్వామ్య భారత్‌లో చారిత్రక డీల్స్‌పేరిట ఫ్లిప్‌కార్ట్ 70 శాతంవరకూ డిస్కౌంట్లు ఇస్తోంది. అధీకృత ఉత్పత్తుల్లోభాగంగా ఫ్లిప్‌కార్ట్ లెనోవోకె5నోట్ స్మార్ట్‌ఫోన్‌ను ఆకర్షణీయ ధరలకు అందిస్తోంది. 50శాతం డిస్కౌంట్ స్మార్ట్‌వాచ్‌లపై అందిస్తోంది. గ్జియామి రెడ్‌మినోట్4 సేల్‌ను 72 గంటల పాటునిర్వహిస్తూ అదనంగా రూ.1000 ఆఫర్ ఇస్తోంది.అమెరికా ఇకామర్స్‌దిగ్గజం భారత్ అమెజాన్ ఇండియాకూడా 35శాతం ఆఫర్లు ఇస్తోంది. హెడ్‌ఫోన్లపై 40శాతం, బ్లూటూత్‌హెడ్‌సెట్లు, పవర్‌బ్యాంకులపై ఇస్తోంది గరిష్టంగా ఫ్యాషన్, గృహోపకరణాలు వంటి వాటిపై 70శాంవరకూ ఇస్తోంది. ఎలక్ట్రానిక్ ఉపకరణాలపై 50శాం వరకూ ప్రకటించింది. ఇక సాఫ్ట్‌వేర్ ఉత్పత్తులపై 75శాతం, ట్యాబ్‌పిసిలు, కెమేరాలపై 45శాతం, 35శాతం ప్రింటర్లు, క్యాట్రిడ్జిలపై అందిస్తోంది. హెచ్‌డిఎఫ్‌సి డెబిట్, క్రెడిట్‌కార్డులపై ఫ్లిప్‌కార్ట్ కస్టమర్లకు పదిశాతం అదనపు డిస్కౌంట్ ఇస్తోంది. అమెజాన్‌పే, ఎస్‌బిఐ డెబిట్, క్రెడిట్ కార్డులపై 15శాతం క్యాష్ బ్యాక్‌అందిస్తోంది. అమెజాన్‌ప్రైమ్ సభ్యులు కొన్నిఅధీకృత డీల్స్‌లో భారీ డిస్కౌంట్లుపొందుతారు.ఇమెయిల్ గిఫ్ట్‌కార్డులపై ఐదుశాతం క్యాష్‌బ్యాక్, క్లియర్‌ట్రిప్‌నుంచి 20శాతం గిఫ్ట్‌కార్డులు అందిస్తోంది.

బులియన్ కళకళ

న్యూఢిల్లీ, ఆగస్టు 9: బంగారంధరలు మరోసారి రూ.29,500కుచేరాయి. పదిగ్రాముల బంగారం ధరలు రూ.200 పెరిగి బులియన్ మార్కెట్‌లో భారీ అంచనాలు అందుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్ల ధోరణులు, స్థానిక జ్యూయెలర్లనుంచి డిమాండ్‌పెరగడంతో వెండిధరలు కూడా కిలో ఒక్కింటికి రూ.39వేలకు చేరుకుంది. కిలోకు రూ.1130చొప్పున పెరిగింది. పారిశ్రామిక యూనిట్లు, నాణేల తయారీదారుల నుంచి ఎక్కువ కొనుగోళ్లు చేయడమే ఇందుకుకీలకం. అమెరికా, ఉత్తరకొరియా ఉద్రిక్తతలుకూడా ఈ ధరలు పెరుగుదలకు కొంత దోహదంచేసాయి. అంతర్జాతీయంగా కూడా పసిడి మార్కెట్ ఔన్స్ ఒక్కింటికి 1267.70 డాలర్లుగా నిలిచింది. వెండిధరలు 1.03శాతంపెరిగి 16.61 డాలర్లుగా నిలిచింది. స్థానిక జ్యూయలెర్లు రిటైలర్ల డిమాండ్ తట్టుకునేందుకు వీలుగా స్పాట్‌మార్కెట్లు కొంతమేర పెరిగాయి.దేశరాజధాని పరిసర మార్కెట్లలో 99.9 కేరట్లు, 99.5 కేరట్ల స్వచ్ఛమైన బంగారందరలు రూ.200 చొప్పున పెరిగి రూ.29,500, రూ.29,400గా నిలిచింది. సవర్లఓ చూస్తే ఎనిమిది గ్రాముల బంగారం ధరలు రూ.24,500గా నిలిచింది. బంగారంతోపాటు వెండిధరలు కూడా రూ.1130కి పెరిగి కిలో ఒక్కింటికి రూ.39,500గా నిలిచాయి. వారం వారం పంపిణీకిందచూస్తే రూ.585కి చేరి రూ.37,795కి చేరాయి. ఇక వెండినాణేలు కూడా ప్రతి వందనాణేల కొనుగోళ్లకు రూ.72వేలు, విక్రయాలకు రూ73వేలు చొప్పున పెరిగాయి.

మూడోరోజూ నష్టాలే

ఆర్థికరంగం, హెల్త్‌కేర్ పతనం



ముంబయి,ఆగస్టు 9: స్టాక్ మార్కెట్లపరంగా సెన్సెక్స్,నిఫ్టీ వరుసగా మూడోరోజు నష్టాలుమూటగట్టుకున్నాయి. ఆర్థికరంగం, హెల్త్‌కేర్‌స్టాక్స్ దిగజారడం, ఉత్తరకొరియా అమెరికాలపరంగా ఉద్రిక్తతలకు తావిచ్చే దోరణులు వెల్లడికావడంతో ప్రాంతీయ మార్కెట్లపై ప్రభావంచూపింది. 30షేర్ బిఎస్ఇ సెన్సెక్స్ 216 పాయింట్లు దిగజారి 31,797 పాయింట్లకు చేరింది. 50షేర్‌ఎన్‌ఎస్ఇ నిఫ్టీసూచీ 70పాయింట్లు దిగజారి 9908. పాయింట్లకు చేరింది. బిఎస్ఇ విభాగ సూచీల పరంగా హెల్త్‌కేర్‌సూచీ 4.01శాతం దిగజారింది. ఆటోరంగం 1.79శాతం, కేపిటల్‌గూడ్స్ 1.34శాతం, ఇన్‌ఫ్రారంగం 1.17శాతం దిగజారితే ఐటి సూచీ మాత్రమే 0.03శాతంపెరిగింది. సెన్సెక్స్‌లో టాప్ ఐదు లాభాల సంస్థల్లో ఒఎన్‌జిసి 1.13శాతం, ఎన్‌టిపిసి 1.11శాతం ఏసియన్ పెయింట్స్ 0.82 శాతం, ఇన్ఫోసిస్ 0.61శాతం, కోటక్ బ్యాంకు 0.47 శాతం, లాభాల్లో ఉన్నాయి. నష్టాలపరంగా సన్‌ఫార్మా 5.49శాతం, ఆదాని పోర్టులు 4.32శాతం, టాటామోటార్స్ 3.51శాతం, సిప్లా 3.24శాతం, డా.రెడ్డీస్ 2.94శాతం క్షీణించాయి. ఆసియా మార్కెట్లు అమెరికా స్టాక్ ఫ్యూచర్లు కూడా ఎక్కువ దెబ్బతిన్నాయి. ఉత్తరకొరియా అధ్యక్షుడు తాజాగా గ్వామ్ ప్రాంతంలో దాడికిసైతం వెనుకాడమని ప్రకటించడం అమెరికా అధ్యక్షుడు ఉత్తరకొరియాకు చేసిన హెచ్చరికల నేపథ్యంలో ఉద్రిక్తతలు స్టాక్ మార్కెట్లపై తీవ్ర ప్రభావమే చూపించాయి. అయితే దేశీయమార్కెట్లలో ఈ తగ్గుదల పరిమితంగానే ఉంటుందని నిపుణుల అంచనా. సన్‌ఫార్మా షేర్లు ఐదుశాతం దిగజారాయి. గడచిన నాలుగేళ్ల కనిష్టస్థాయికి పడిపోయాయి. తారో ఫార్మా జూన్‌త్రైమాసిక నికరలాభాలు సగానికిపైగా పడిపోయి54.5 మిలియన్ డాలర్లుగా ఉన్నట్లు అంచనా. నిఫ్టీ ఫార్మా సూచీ 2.2శాతం దిగజారింది.

నిఫ్టీ బ్యాంక్‌సూచీ కూడా 0.5శాతం దిగజారింది. అమెరికా స్టాక్స్ మంగళవారం అతితక్కువగా ట్రేడ్ అయ్యాయి. ఇన్వెస్టర్లు భద్రతారంగాలవైపు దృష్టి పెట్టారు. ట్రంప్ ఉత్తర కొరియా హెచ్చరికలపై తీవ్రంగా స్పందించడమే ఇందుకుకీలకం. డౌజోన్స్ పారిశ్రామిక సగటు 33.8పాయింట్లు దిగజారి 22,085.34 పాయింట్లవద్ద స్థిరపడింది. ఎస్‌అండ్‌పి 500 జాబితాపరంగా 0.24శాతం లేదా 5.99పాయింట్లు క్షీణించి 2474.92 పాయింట్లవద్ద నిలిచింది.నాస్‌డాక్ కాంపోజిట్ 13.31పాయింట్లు దిగజారి 6370.46 పాయింట్లవద్ద స్థిరపడ్డాయి. ఇక మార్కెట్లలో మొత్తంగా చూస్తే బిఎస్ఇలో 1976 కంపెనీల స్టాక్స్ దిగజారితే కేవలం 604 కంపెనీల షేర్లు మాత్రమే స్వల్పలాభాలతో పెరిగాయి. మొత్తం 114 కంపెనీల షేర్లు స్థిరంగా నిలిచాయి. ఇక బిఎస్ఇ మిడ్‌క్యాప్ 1.6శాతం, స్మాల్‌క్యాప్‌సూచీలు 1.8శాతం చొప్పున క్షీణించాయి.

జీరో నిల్వ ఖాతాదారులకు డెబిట్‌కార్డులు



న్యూఢిల్లీ, ఆగస్టు9: ప్రైవేటురంగంలోని కోటక్ మహీంద్ర బ్యాంకు జీరోబ్యాలెన్స్ ఖాతాలకు సైతం డెబిట్‌కార్డులు జారీచేస్తున్నట్లు ప్రకటించింది. మొదటిసంవత్సరం కస్టమర్లకు రూ.99కే వీటిని అందిస్తున్నది. సెప్టెంబరు 15వ తేదీ వరకూ ఈస్కీం అమలులో ఉంటుందని ప్రకటించింది. డెబిట్‌కార్డు కొనుగోలుచేసిన వారికి 811 అకౌంట్ ఖాతాదారులకు వార్షికఫీజు రూ.299గా ప్రకటించింది. 811 పేరిట కోటక్‌ప్రకటించిన ఈస్కీం భారీ వృద్ధిని నమోదుచేసింది. 2016 నవంబరు 8వ తేదీ పెద్దనోట్ల రద్దు ప్రకటించిన తర్వాత కస్టమర్లుజీరోబెలెన్స్ ఖాతాను మొబైల్ అప్లికేషన్‌సాయంతోప్రారంభించేందుకు నిర్ణయించింది. భారత 70వ స్వాతంత్ర్యోదినోత్సవం సందర్భంగా ప్రత్యేక డెబిట్‌కార్డును కస్టమర్లకు అందుబాటులోనికి తెచ్చింది. 811 ఖాతాదారులకు ఆగస్టు ఎనిమిదినుంచి సెప్టెంబరు 15వ తేదీలోపు ఈ కార్డుసౌకర్యం పొందవచ్చని కోటక్ వెల్లడించింది.

డొల్ల కంపెనీల్లో ఝున్‌ఝున్‌వాలా వాటాలు!



ముంబయి,ఆగస్టు9: సెబీ నిషేధం విదించిన 331 డొల్లకంపెనీల్లో ఒక పేరుపొందిన కంపెనీలో ఏస్ ఇన్వెస్టర్ రాకేష్ ఝున్‌ఝున్‌వాలా పెట్టుబడులున్నాయి. ప్రకాష్ ఇండస్ట్రీస్, పార్శ్వనాథ్ డెవలపర్స్, జె.కుమార్ ఇన్‌ఫ్రాప్రాజెక్ట్స్, గ్యాలంట్ ఇండియా ఇతర సంస్తలు వంటి వాటిలో రాకేష్ పెట్టుబడులు ఉన్నట్లు నిపుణులు అంచనా.

వీటిలోప్రకాష్ ఇండస్ట్రీస్‌లో ఝున్‌ఝున్‌వాలా ఒకటిశాతం వాటాలు కలిగి ఉన్నారు. ఈ కంపెనీ వాటాలు ఆకాశానికి ఎగిసాయి. మూడు రెట్లుకుపైగా పెరిగాయి. ఒక్కసోమవారం రోజే వాటాధరలు రూప.139.15గా నిలిచాయి. అయితే రాకేష్ ఈ కంపెనీలో తన వాటాలను తగ్గిస్తున్నారు. సెబీ గణాంకాలను చూస్తే ఏస్ ఇన్వెస్టర్ కంపెనీలో 2.21శాతం వాటాలు కొనుగోలుచేసారు. జూన్ మాసాంతానికి ఆయన తనవాటాను 50 శాతానికి పైగా తగ్గించారని అంచనా. ఝున్‌ఝున్‌వాలా 1.01శాతం గడచిన జూన్ నెలాఖరునాటికి ఈ కంపెనీలో వాటాలు కలిగి ఉన్నారు. బిఎన్‌పి పరిభాస్ ఆర్బిట్రేజ్ సంస్థ 3.3శాతం వాటాలున్నాయి. వాస్తవానికి హెచ్‌డిఎఫ్‌సి మ్యూచువల్ ఫండ్‌రిలయన్స్ మ్యూచువల్ ఫండ్,యుటిఐ మ్యూచువల్‌ఫండ్, డిఎస్‌పి బ్లాక్‌రాక్, బిర్లా సన్‌లైఫ్ మ్యూచువల్‌ఫండ్ వంటివి 1.3శాతంచొప్పున జెకుమార్ ఇన్‌ఫ్రాప్రాజెక్టుల్లో పెట్టుబడులుపెట్టాయి. హెచ్‌డిఎఫ్‌సి 3.72శాతం, యుటిఐ 2.65శాతం వాటాలున్నాయి.

భారతీయ మ్యూచువల్‌ఫండ్స్ ఈకంపెనీలో 11శాతానికిపైగా పెట్టుబడులుపెట్టాయి. న్యాయ సలహాలు తీసుకుని సెబీని సంప్రదిస్తామని కంపెనీ ప్రకటించింది. కంపెనీ షేర్లు ఈ ఏడాది 40శాతంపెరిగాయి.

మా కంపెనీ ట్రాక్‌రికార్డు పటిష్టంగా ఉందని, సెబీ వాదనల్లో వాస్తవంలేదని ప్రకటించింది. ఇక రియాల్టీ బిల్డర్ పార్శ్వనాథ్ డెవలపర్స్ తమ కంపెనీ డొల్లకంపెనీ కాదని, ఇది కేవలం ఊహాజనితమేనని వాదిస్తోంది. కంపెనీపట్ల సెబీ పక్షపాతంతో వ్యవహరిస్తోందని, ఎలాంటి ఆధారాలు లేకుండా ఎలాప్రకటిస్తారని ప్రశ్నిస్తోంది. ఫిడిలిటీ సెక్యూరిటీఫండ్ కంపెనీలో 4శాతం వాటాలున్నాయి. ఈకంపెనీవాటాలు ఈఏడాది 84శాతం పెరిగాయి. వారంప్రారంభంలోట్రేడింగ్ రూ.23.85కు చేరాయి. స్టాక్ గురుగా పేర్కొంటున్న ఝున్‌ఝున్‌వాలా తాజా పెట్టుబడులు మార్కెట్లలో తీవ్ర చర్చకు దారితీశాయి.

అంబీ వ్యాలీని వేలం వేయకండి!

'సుప్రీం'లో సహారా పిటిషన్



న్యూఢిల్లీ, ఆగస్టు 9: సహారాగ్రూప్‌పరిధిలోని అంబీవ్యాలీ వేలం పాటలను నిలిపివేయాలని కోరుతూ సహారా యాజమాన్యం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలుచేసింది. పూణెసమీపంలోని విలాసవంతమైన అంబీవ్యాలీని సహారాసెబీ వివాదంలో వేలం వేయాలని ఆదేశాలు జారీ అయిన సంగతి తెలిసిందే. సెబీ వివాదానికి సంబంధించి కొంతసొమ్ము జమచేస్తున్నందున ప్రస్తుతం వేలం నిలిపివేయాలంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు సత్వరమే విచారణకు స్వీకరిస్తుందని అంచనావేస్తున్నారు. గతనెలలోనే సుప్రీంకోర్టు బాంబే హైకోర్టు లిక్విడేటర్‌ను సహారా అంబీవ్యాలీ స్థిరాస్తులను వేలం వేసే ప్రక్రియను ప్రారంభించాలని కోరింది. సహారాను రూ.1500 కోట్లు మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీకి డిపాజిట్‌చేయాలని ఆదేశించింది. సెప్టెంబరు ఏడవ తేదీలోపు ఈప్రక్రియ పూర్తిచేయాలన ఇసూచించింది. 8900 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించిన అంబీవ్యాలీ సహారా కీలకప్రాజెక్టుగా నిలుస్తోంది. ఒక ఎయిర్‌పోర్టు కూడా ఈ వ్యాలీలో నిర్మించారు. ఈ ఏడాది ఏప్రిల్‌లోనే సుప్రీంకోర్టు ఈ విలాసవంతమైన స్థిరాస్థి ప్రాజెక్టును వేలంవేయాలని సూచించింది. ఈ స్థిరాస్థి మార్కెట్ విలువలు రూ.39వేల కోట్లుగా ఉంది. గడచిన జులై 25వ తేదీ విచారణలో సహారా ఛీఫ్ న్యాయవాది ఈ వేలం విధానాన్ని వ్యతిరేకించారు. అంతేకాకుండా మిగిలిన సొమ్ము చెల్లించేందుకు 18నెలల గడువు ఇవ్వాలని కోరారు. అసలు సొమ్ము 9వేల కోట్లు చెల్లించాల్సి ఉన్నందున వ్యవధికోరారు. అంతేకాకుండా సహారా ఛీఫ్ సుబ్రతారాయ్ పెరోల్‌ను సైతం సర్వోన్నత న్యాయస్థానం అక్టోబరు 10వ తేదీ వరకూ పొడిగించింది. కోర్టు రాయ్‌కు నాలుగు వారాల పెరోల్‌ను 2016 మే ఆరవ తేదీ మంజూరుచేస్తూ ఆయన తల్లిఅంత్యక్రియలకు హాజరయ్యేందుకు వీలుకల్పించింది. అప్పటి నుంచి కోర్టు పేరోల్‌ను పొడిగిస్తూనే వచ్చింది. 2014 మార్చినెలలో అరెస్టు అయిన రాయ్ సహారా రెండుగ్రూప్‌కంపెనీలు సహారా ఇండియా రియల్‌ఎస్టేట్ కార్పొరేషన్, సహారా హౌసింగ్ ఇన్వెస్ట్ మెంట్‌కార్పొరేషన్‌లు 2012 కోటర్ల ఆర్డరును పాటించలేదని,ఇన్వెస్టర్లనుంచి వసూలు చేసిన సొమ్ము 24 వేలకోట్లను తిరిగి వారికి వాపసు ఇవ్వడంలో నిబంధనలు, ఉత్తర్వులు ఉల్లంఘించాయని సెబీ కోర్టుధిక్కారపిటిషన్‌ను దాఖలుచేసింది. లక్షలాదిమంది సన్నచిన్న ఇన్వెస్టర్లు బాండ్లరూపంలో సహారా పెట్టుబడులకు ఆకర్షితులయ్యారు. అయితే సెబీ ఈ బాండ్ల విధానం అంతా అక్రమమని ప్రకటించింది.

చీకటిశక్తులు చెలరేగుతున్నాయ్

లోక్‌సభలో కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా ఆందోళన
క్విట్ ఇండియాని వ్యతిరేకించిన వారికి ఇక్కడ ప్రాధాన్యం
దేశం అపసవ్య దిశలో నడుస్తోందని ఆగ్రహం

న్యూఢిల్లీ, ఆగస్టు 9: దేశంలో చట్టవ్యతిరేకశక్తులు చెలరేగిపోతున్నాయని, అవి ద్వేషపూరిత, విభజన రాజకీయాలను ప్రేరేపిస్తున్నాయని ఆరోపించారు కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ. బుధవారం క్విట్ ఇండియా ఉద్యమ వజ్రోత్సవాలను పురస్కరించుకుని ఆమె లోక్‌సభలో మాట్లాడుతూ క్విట్ ఇండియాను వ్యతిరేకించిన గ్రూపులకు అత్యధిక ప్రాధాన్యత లభిస్తుండటంతో, గాంధీజీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ సంపాదించిన స్వాతంత్ర్యం ఇప్పుడు అపసవ్య దిశలో నడుస్తోందని ఆవేదన వ్యక్తం చేసారు. దేశభక్తిమాటున విభజిత మేఘాలను ప్రసరింపచేస్తున్న శక్తులపట్ల అప్రమత్తంగా ఉండాలని పరోక్షంగా ఆరెస్సెస్‌ను దృష్టిలో ఉంచుకుని ఘాటైన వ్యాఖ్యలు చేసారు సోనియా. ప్రజాస్వామ్యదేశం అవతరించి 70 ఏళ్లు గడుస్తున్నా... నేటికీ సమాజంలో అన్నివర్గాల వారు సమన్యాయాన్ని పొందలేకపోతున్నారని ఆందోళన వ్యక్తంచేస్తూ, లౌకికవాదులు, మితవాదులకు తగినప్రాధాన్యత లభించకపోవటమే ప్రధాన ఉదాహరణగా పేర్కొన్నారు సోనియా. ప్రస్తుతం దేశంలో సంఘవ్యతిరేకశక్తులకు అధిక ప్రాధాన్యత లభిస్తోందని, దీంతో చీకటిశక్తులన్నీ ఏకమై ప్రజలపై వారు తమ ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తూ, చెలరేగి పోతున్నాయని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. మన లౌకిక, ఉదారవాద, స్వేచ్ఛాయుత ఆలోచనలకు వీరి కారణంగా పెనుముప్పు వాటిల్లే అవకాశాలున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తూ, క్విట్ ఇండియా స్ఫూర్తిగా వీరిని తరిమికొట్టే బాధ్యతని ప్రజలు తీసుకుని పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారామె. ప్రజల అభిప్రాయ వ్యక్తీకరణకు, బహిరంగ చర్చకు వీలుకాని దిశలో ప్రతీకారం మన దేశాన్ని చుట్టేయటంవల్ల పెనుప్రమాదానికి దారితీస్తుందని, ప్రభుత్వం తగినచర్యలు తీసుకోకుండా ఎన్ని ఉపన్యాసాలు చేసినా ప్రజలకు ఒరిగేదేమీ ఉండబోదని వ్యాఖ్యానించారామె.



ఎమ్మెల్యే పదవికి అమిత్‌షా రాజీనామా

గవర్నర్ రమణ్‌లాల్ ఓరాకు లేఖ అందజేత



గాంధీనగర్, ఆగస్టు 9 : భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు తాజాగా రాజ్యసభకు ఎన్నికకావటంతో తన శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేసారు. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలలో శాసనసభకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఆయన మంగళవారం జరిగిన రాజ్యసభ ఎన్నికలలో బిజెపి అభ్యర్థిగా పోటీకి దిగి విజయం సాధించిన విషయం విదితమే. దీంతో ఆయన తన శాసనసభ్యత్వాన్ని వదులుకోవటం అనివార్యమైంది. ఈ క్రమంలోనే బుధవారం ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి విజయ్ రూపానీతో పాటు పలువురు శాసనసభ్యులు, బిజెపి మంత్రులు వెంటరాగా గుజరాత్ రాజ్‌భవన్‌లో గవర్నర్ రమణ్‌లాల్ ఓరాను కలుసుకుని తన రాజీనామాను అందించారు. తక్షణమే తన రాజీనామాను ఆమోదించాలని ఈ సందర్భంగా గవర్నర్‌ను అమిత్‌షా కోరారు. కాగా ఈ నెల 19న కొత్తగా ఎన్నికైన రాజ్యసభ సభ్యులు పదవీ ప్రమాణం చేసే ఆస్కారం ఉంది. త్వరలో జరగనున్న కేంద్ర మంత్రిమండలి విస్తరణలో అమిత్‌షాకు చోటు కల్పించే ఆస్కారం ఉన్నట్లు బిజెపి వర్గాలు చెప్తున్నాయి.

పుల్వామాలో ఎన్‌కౌంటర్

ఎదురుకాల్పుల్లో ముగ్గురు తీవ్రవాదులు హతం
కాశ్మీర్ లోయలో సాగుతున్న భద్రతా బలగాల గాలింపు

జమ్ము, ఆగస్టు 9: ఉగ్రవాదులు ఏమూలనున్నా దేశం నుంచి తరిమికొట్టాలన్న ఏకైక లక్ష్యంగా ముందుకు సాగుతున్న భారత భద్రతా దళాలల చేతిలో బుధవారం మరో ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. పూల్వామా జిల్లాలో బుధవారం మధ్యాహ్నం నుంచి ట్రాల్ ఏరియా గులాబ్ బాగ్ ప్రాంతంలో సెర్చ ఆపరేషన్ చేయాలని నిర్ణయించిన భద్రతా దళాలు 182 రాష్ట్రీయ రైఫిల్స్, ప్రత్యేక పోలీసుల సహాయంలో గాలింపు ప్రారంభించారు. ఈ క్రమంలో సమీపంలోని ఓ ఇంటి నుంచి ఒక్కసారిగా ఉగ్రవాదులు సిఆర్‌పిఎఫ్ బలగాలపై కాల్పులు జరపటంతో వెనువెంటనే అప్రమత్తమై ఎదురుకాల్పులు ప్రారంభించామని సైనిక అధికారి ఒకరు మీడియాకు చెప్పారు. ఈ ఘటనలో ముగ్గురు తీవ్రవాదులు అక్కడికక్కడే మరణించారని, వీరంతా జకీర్ మూఐసా అన్సార్ ఫజ్వాతుల్ వర్గానికి చెందిన వారని వివరించారు. మృతి చెందిన ఉగ్రవాదులను జహీర్‌అహ్మద్, మహ్మద్ అష్రాఫ్‌దార్, ఇషాక్ అహ్మద్‌లుగా గుర్తించినట్లు అధికారి మీడియాకు తెలిపారు. ఉగ్రవాదుల ఏరివేతలో భాగంగా దక్షిణ కాశ్మీర్ ప్రాంతమంతా గాలిం పు చర్యలు ముమ్మరం చేసామని, తాజా ఎన్‌కౌంటర్‌లో ఉగ్రవాదుల శవాలతోపాటు వారి నుంచి పలు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.



జిఎస్టీ అమలుతో అభివృద్ధిలో వేగం తగ్గొద్దు

ఉన్నతాధికారులతో సమీక్షలో సిఎస్ ఎస్పీ సింగ్

హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త: గత నెల నుంచి జీఎస్టీ అమలులోకి వచ్చిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో వివిధ శాఖల ద్వారా అమలువుతున్న అభివృద్ధి కార్యక్రమాల వేగం తగ్గకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్ ఉన్నతాధికారులను ఆదేశించారు. బుధవారం సచివాలయంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు ఎస్కే జోషి, సురేశ్ చందా, చిత్రా రామచంద్రన్, బీపీ ఆచార్య, బీఆర్ మీనా, ముఖ్య కార్యదర్శులు రజత్‌కుమార్, సోమేష్ కుమార్, సునీల్ శర్మ, రామకృష్ణారావు, సివి ఆనంద్, కార్యదర్శులు నవీన్ మిత్తల్, శివశంకర్, జగదీశ్వర్‌లతో జీఎస్టీపై అవగాహన, వివిధ అభివృద్ధి పనులపై పడే ప్రభావంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు అవగాహన సమావేశాన్ని నిర్వహిస్తున్నామనీ, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, ఇరిగేషన్ ప్రాజెక్టులు, డబుల్ బెడ్‌రూం ఇళ్ల లాంటి వినూత్న అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల కోసంపెద్ద ఎత్తున ఖర్చు చేస్తున్నామనీ, పనులు గడువులోగా పూర్తి కావాలనీ, జీఎస్టీ వలన పడే ప్రభావాన్ని అంచనా వేసుకోవాలని సూచించారు. జీఎస్టీకి సంబంధించి నియమ, నిబంధనలను జారీ చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం కొనసాగుతున్న అభివృద్ధి పనులకు సంబంధించి ప్రభుత్వం మెమోను జారీ చేసిందనీ, దాని ప్రకారం నడచుకోవాలని పేర్కొన్నారు. ఎక్కడ కూడా పనులు ఆగకుండా చూడాలనీ, దీనిపై సంబంధిత ఏజెన్సీలకు కూడా అవగాహన కల్పించాలని కోరారు. దీనికోసమై ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక సమావేశం నిర్వహించాలన్నారు. జీఎస్టీ అమలుతో అటు ప్రభుత్వానికి, ఇటు ప్రజలకు ఎక్కడా ఇబ్బంది కలుగకుండా చూడాలన్నారు. వ్యాట్, జీఎస్టీకి మధ్య ఉన్న తేడాలపై ముఖ్య కార్యదర్శి సోమేష్ కుమార్ అధికారులకు అవగాహన కలిగించారు. జీఎస్టీ వలన ద్రవ్యోల్బణం తగ్గుతుందనీ, సరళీకృతమైన టాక్స్ ఉంటుందన్నారు. జీఎస్టీ వలన వివిధ శాఖలపై పడే ప్రభావాన్ని వివరించారు.

తెలంగాణ, ఎపిల్లో బిసిలు రాజకీయశక్తిగా ఎదగాలి

జనతాదళ్ జాతీయ అధ్యక్షుడు శరద్‌యాదవ్

న్యూఢిల్లీ, ఆగస్టు 9, ప్రభాతవార్త: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో బిసిలు రాజకీయశక్తిగా ఎదగాలని ఇందుకు ప్రత్యేక రాజకీయ పార్టీ పెట్టాలని జనతాదళ్ జాతీయ అధ్యక్షులు శరద్‌యాదవ్ కోరారు. ఏపి, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన బిసి నాయకులు బుధవారం ఆయనను కలిసి పార్లమెంటులో బిసిబిల్లు పెట్టాలనీ, చట్టసభల్లో బిసిలకు యాభైశాతం రిజర్వేషన్లు పెట్టాలని కోరుతూ చర్చలు జరిపారు. ఈసందర్భంగా శరద్‌యాదవ్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో బిసిల చైతన్యం బాగా ఉందని దీనిని రాజకీయశక్తిగా మార్చాలని సూచించారు. బిసి ప్రజలలో కృష్ణయ్యకు మంచి ఛరిస్మా ఉందని, ఆయన నాయకత్వంపై ప్రజల్లో విశ్వాసం, ఆదరణ ఉందని, దీనిని రాజకీయశక్తిగా మార్చకపోతే చరిత్ర క్షమించదని కృష్ణయ్యను ఉద్దేశించి శరద్‌యాదవ్ పేర్కొన్నారు. ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాల్లో జరిగిన సామాజిక సమీకరణలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల్లో జరగాలని శరద్‌యాదవ్ తెలిపారు. బిసిలు రాజకీయశక్తిగా ఎదగకపోతే బిసిలను రాజకీయపార్టీలు గుర్తించవని, భయపడవన్నారు. సంఘాలు, ఉద్యమాలకు భయపడవని, ఓట్లకు మాత్రమే భయపడతారని, ఈవాస్తవాన్ని గుర్తించకుండా మీరు ఎన్ని ఉద్యమాలు చేసిన ప్రయోజనం లేదని శరద్‌యాదవ్ పేర్కొన్నారు. ఈచర్చల్లో ఆర్.కృష్ణయ్య, గుజ్జకృష్ణ, శంకరరావు, వై.సత్యనారాయణ, మల్లేష్ యాదవ్, వెంకట్, బిక్షపతి, అభిలాష్ యాదవ్, ఆర్.నరేష్, గుజ్జ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



శరద్‌యాదవ్‌ను కలిసిన ఆర్.కృష్ణయ్య తదితరులు

సమాజ్‌వాదీకి మరో షాక్

- సీనియర్ నేత, ఎమ్మెల్సీ అశోక్ బాజ్‌పేయ్ ఔట్
- పార్టీకి, పదవికి రాజీనామా చేసినట్లు ప్రకటన
- నేతాజీ పరిస్థితే తనకూ వస్తుందని ఆందోళన
- నేడో, రేపో బిజెపిలో చేరేఅవకాశం

లక్నో, ఆగస్టు 9: సమాజ్‌వాదీలో రాజీనామాల పర్వం కొనసాగుతునే ఉంది. ఇప్పటి వరకు ముగ్గురు శాసనమండలి సభ్యులు ఆ పార్టీకి రాజీనామా చేయగా బుధవారం సమాజ్‌వాది పార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ అశోక్‌బాజ్‌పేయ్ తన పదవికి, పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించడంతో అఖిలేష్ యాదవ్ వర్గం ఉలిక్కిపడింది. ఇప్పటి వరకు జరిగిన పరిణామాలన్నీ తనని చాలా కలచివేసాయని, పార్టీ శ్రేయస్సు దృష్ట్యా, ప్రజలను కూడా ఇబ్బందులు పెట్టకూడదని మౌనంగా ఇన్నాళ్లు భరించానని ఈ సందర్భంగా అశోక్‌బాజ్‌పేయ్ మీడియాకు చెప్పారు. గత కొన్ని రోజులుగా పార్టీని ఏర్పాటు చేసిన వ్యవస్థాపక అధ్యక్షుడు ములాయం సింగ్ యాదవ్‌కి సైతం పార్టీలో గౌరవం దక్కకుండా పోతోందని, ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో ఆతనికి పార్టీలోఎ లాంటి విలువ లేదన్నది స్పష్టమవుతోందని వ్యాఖ్యానించారాయన. రెండు పర్యాయాలు నాకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చిన నేతాజీని పక్కకు నెట్టడం, పార్టీలో స్తబ్ధత నెలకొందని, ఈ నేపథ్యంతో రేపటి రోజున తనకూ ఇలాంటి పరాభవం రాదన్న గ్యారెంటీ ఏదీ లేదని, తన అనుచరుల సూచనతో పార్టీని వీడాలని భావించి రాజీనామా చేస్తున్నట్లు చెప్పారు. పార్టీలో ఏ నేతతో తనకు ఎలాంటి ఇబ్బందులూ లేవని, అయితే చీలిక అనంతరం పరిణామాలు పనిచేసేలా తనని ఉంచడంలేదని, అందువల్లే పార్టీ తనకిచ్చిన పదవి నుంచి వైదొలగుతున్నానని, స్పీకర్ ఫార్మెట్‌లో తన రాజీనామా లేఖని పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్‌కు వంపినట్లు బాజ్‌పేయ్ చెప్పారు. ఇప్పటికే సమాజ్‌వాది పార్టీకి చెందిన శాసనసభ మండలి సభ్యులు, బక్కల్ నవాజ్ యశ్వంత్ సింగ్, సరోజినీ అగర్వాల్‌లతో పాటు బిఎస్పీ శాసనమండలి సభ్యుడు ఠాకూర్ జైవీర సింగ్‌లు తమ సభ్యత్వాలకు రాజీనామా చేసి బిజెపిలో చేరిపోయిన విషయం విదితమే. తాజా పరిస్థితులలో బాజ్‌పేయ్ సైతం బిజెపివైపు అడుగులేవ వేసే ఆస్కారం ఉందని యుపి రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.



అప్పిలేట్ ట్రిబ్యునల్‌కు చేరిన 'డొల్ల' వివాదం

ముంబయి, ఆగస్టు 9: స్టాక్‌ఎక్ఛేంజిల పర్యవేక్షణ సంస్థ సెబీ డొల్ల కంపెనీంటూ 331 కంపెనీలపై నిషేధం విధించడంపై వాటిలో కొన్ని కంపెనీలు సెక్యూరిటీస్ అప్పిలేట్ ట్రిబ్యునల్‌లో సవాల్ చేసాయి. దీనిపై అప్పిలేట్‌ట్రిబ్యునల్ స్టాక్ మార్కెట్ల క్రమబద్ధీకరణసంస్థ సెబీని అన్ని షెల్ కంపెనీల వాదనలను వినాలని వాటి విజ్ఞప్తులను పునఃపసరిశీలించాలని సూచించింది. ఆ తర్వాత మాత్రమే ఆర్డర్లు జారీచేయాలని కోరింది. శాట్ సెబీకి సహజన్యాయసూత్రాలను పాటించాలని సూచించింది. ఏ న్యాయసూత్రాల ఆధారంగా సెబీ ఈ కార్యాచరణకు ఉపక్రమించిందో తెలియజేయాలని శాట్ సెబీని కోరింది. బిఎస్ఇ ఎన్ఎస్ఇ మెట్రోపాలిటన్ స్టాక్‌ఎక్ఛేంజిలను 331 జాబితా అయిన కంపెనీలు డొల్లకంపెనీలుగా ఉన్నాయని వాటిని వెంటనేట్రేడింగ్ నిలిపివేయాలని ఆదేశించింది. దీనితో ఇక నెలలో ప్రతిసోమవారం మాత్రమే వివిధ ఆంక్షల మధ్య వీటి ట్రేడింగ్ నడుస్తుంది. అంతేకాకుండా తమను డొల్ల కంపెనీల కేటగిరీలో చేర్చడంపై కొన్ని కీలక కంపెనీలు అభ్యంతరాలు వ్యక్తంచేశాయి. జెకుమార్ ఇన్‌ఫ్రా, పార్శ్వనాథ్ డెవలపర్స్, కవిట్ ఇండస్ట్రీస్ సెబీ ఉత్తర్వులను శాట్‌లో సవాల్‌చేసాయి. అయితే దీనిపై సెబీకూడా స్పందించి ఇదే తుది కార్యాచరణ కాదని, ముగింపునకు ఇంకా రాలేదని, సెబీ శాట్‌కు నివేదించింది. మొదటిసారి చర్యలు తీసుకుంటున్నట్లు షెల్‌కంపెనీలుగా కార్పొరేట్ వ్యవహారాలశాఖ పంపించిన జాబితాను పరిశీలించిన తర్వాతనే చర్యలకు ఉపక్రమించినట్లు సెబీ వివరించింది. జెకమార్ ఇన్‌ఫ్రా తన పిటిషన్‌లో సెబీ మాందర్శకాలు ఏకపక్షంగా ఉన్నాయని వెంటనే వాటిపై స్టే ఉత్తర్వులు ఇవ్వాలని కోరింది. సెబీ ఉత్తర్వులు ఏకపక్షంగాను, తమ ప్రతిష్టను కించపరిచేవిగా ఉన్నాయని వాదించింది. తిరిగి గురువారం శాట్ ఈ కంపెనీల వాదనలను వింటామని స్పష్టం చేసింది. సెబీ ఇందుకు సంబంధించి త్వరలోనే ఒక నోటిఫికేషన్ జారీచేసుత ఒదని ముందుగా గుర్తించిన కంపెనీలను తమ వివరణ ఇవ్వాలని ప్రస్తుతం ఉన్న వాటి స్థితిగతులపై సమగ్ర నివేదికలు కూడా అందచేయాలని కోరే అవకాశం ఉందని మార్కెట్‌నిపుణుల అంచనా. అలాగే కంపెనీలు తమ వాదనకు తగిన ఆధారాలతో నివేదికలు అందించాలనికూడా సెబీకోరే అవకాశం లేకపోలేదు.

పెద్ద నోట్ల రద్దుతో పెరిగిన పన్ను వసూళ్లు!

రూ.1.90 లక్షల కోట్ల ఆదాయం

న్యూఢిల్లీ, ఆగస్టు 9: పెద్ద నోట్ల రద్దు పుణ్యమా అని మరికొందరిని పన్నులచెల్లింపురంగంలోనికి తెచ్చింది. దీనితో ప్రత్యక్ష పన్నుల వసూళ్లు ఈ ఏడాది ఇప్పటివరకూ 19శాతంపెరిగినట్లు ఆర్థికశాఖ ప్రకటించింది. వ్యక్తిగతంగా గతంలోకంటే ఐటి రిటర్నులు దాఖలుచేసేవారి సంఖ్య గణనీయంగాపెరగడమే ఇందుకు కీలకం. 2.5 లక్షలకంటే ఎక్కువ జమ అయిన డిపాజిట్లపై ఐటిశాఖ పరిశీలన చేయడం, జన్‌ధన్ ఖాతాల డిపాజిట్లపై కూడా నిఘా పెంచడంతో మరికొంతమంది పన్నుల చట్రంకిందికి వచ్చారు. ప్రత్యక్షపన్నుల వసూళ్లు వ్యక్తిగత, కార్పొరేట్ పన్నులపరంగా 1.90 లక్షల కోట్లకు ఏప్రిల్‌జూలై మధ్యకాలంలో వచ్చినట్లు అధికారిక ప్రకటన వెలువడింది. రిఫండ్ నికరంగా మొత్తం బడ్జెట్ అంచనాల్లో 19.5శాతంగా ఉన్నట్లు ఆర్థికశాఖ ప్రకటించింది. కార్పొరేట్ ఆదాయపు పన్ను 7.2శాంపెరిగింది. వ్యక్తిగత ఆదాయపు పన్ను 17.5శాతంపెరిగింది. ఇక రీఫండ్‌ల సర్దుబాటు వంటివి నికరంగా కార్పొరేట్ ఆదాయపు పన్ను వసూళ్లు 23.2శాతంగా ఉంది. వ్యక్తిగత ఆదాయపు పన్ను వసూళ్లు 15.7కోట్లుగా ఉన్నట్లు తేలింది. పన్ను రీఫండ్‌లు ఏప్రిల్ జూలై మధ్యకాలంలో 5.1శాతంగా ఉంది. గత ఏడాది కంటే కొంత తక్కువగా న్నాయి. అంతకుముందు ఇదేవారంలో ప్రభుత్వం పన్నురిటర్నులు దాఖలైన సంఖ్యను ప్రకటించింది. ఒక్కఏప్రిల్ జూలై నెల మధ్యకాలంలోనే రూ.61,920 కోట్లుగా ఉన్నాయి. పన్ను రిటర్నులు 2.83 కోట్లు వరకూ దాఖలయ్యాయి. అంతకుముందు ఏడాది 2.27కోట్లకంటే మరింతగాపెరిగాయి. 24.7శాతం వృద్ధినమోదైంది. అంతకుముందు ఏడాది 9.9శాతం మాత్రమే ఉన్న ఈ వృద్ధికి పెద్దనోట్ల రద్దేకారణమని అంచనా. వ్యక్తిగత రిటర్నుల దాఖలు కూడా 25.3శాతంపెరిగి 2.79కోట్లకు చేరాయి. కొత్త పన్ను చెల్లింపుదారులు అనేకమంది పన్నుల చట్రం పరిధిలోకి తెచ్చినట్లు సిబిడిటి వెల్లడించింది. గత ఏడాది ప్రత్యక్ష పన్నుల వసూళ్లు 8,49,818 కోట్లుగా ఉన్నాయి. అంతకుముందు సంవత్సరంతో పోలిస్తే 14.5 శాతం పెరిగాయి. 2013-14 ఆర్థిక సంవత్సరం తర్వాత ఇదే అత్యంత గరిష్ట స్థాయిలో పెరుగుదల అని సిబిడిటి వెల్లడించింది.

కోటక్ మహేంద్ర బ్యాంకుకు రూ.6.50 కోట్ల టోకరా

సిసిఎస్‌కు చిక్కిన మోసగాడు

హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త: వ్యాపార విస్తరణకోసం ఓ ప్రైవేటు బ్యాంకు నుంచి ఆరున్నర కోట్ల రూపాయల రుణం తీసుకున్న ఒక వ్యాపారి ఆ రుణాన్ని మరో వ్యాపరంలోకి మళ్లించడంతో పాటు తీసుకున్న రుణాన్ని ఎగ్గొట్టిన వైనం ఇది. దీనిపై బాధిత బ్యాంకు సిసిఎస్‌కు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసిన సిసిఎస్ పోలీసులు సదరు నేరగాడిని అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. సిసిఎస్ డిసిపి అవినాష్ మొహంతి దీనికి సంబంధించిన వివరాలను బుధవారం మీడియాకు వెల్ల డించారు. నగరంలోని పంజగుట్టకు చెందిన వ్యాపారి సుభాష్‌కుమార్ కేడియా (44) తన వ్యాపార విస్తరణకు అదే ప్రాంతంలోని కోటక్ మహేంద్ర బ్యాంకు నుంచి రెండేళ్లక్రితం ఆరున్నర కోట్ల రూపాయల రుణం తీసుకున్నాడు. మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం ముప్పిరెడ్డిపల్లి గ్రామంలో కెబి రోలింగ్ మిల్స్ పేరిట ఓ కంపెనీ ని నిర్వహిస్తున్న కేడియా ఇక్కడ వ్యాపార విస్తరణ కోసం ఈ రుణాన్ని తీసుకున్నాడు. అయితే రుణం తీసుకున్న తరువాత కేడియా దీనిని మరో దానికి వాడడంతో పా టు రుణం తిరిగి చెల్లించలేదు. ఈ విషయాన్ని ఆలస్యంగా గుర్తించిన బ్యాంకు అధికారులు దీనిపై కేడియాను నిలదీయగా అతని నుంచి సరైన సమాధానం లేకుండా పోయింది. దీంతో దీనిపై బ్యాంకు అధికారులు సిసిఎస్ పోలీసులకు ఇటీవలే ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు కేడియాపై ఐపిసి 420, 406 సెక్షన్ల కింద కేసు లు నమోదు చేసిన సిసిఎస్ పోలీసులు బుధవారం అతన్ని అరెస్టు చేసి నాంపల్లి కోర్టులో హాజరు పరిచారు. దీనిపై విచారించిన కోర్టు నిందితుడికి రెండు వారాల రిమాండు విధించగా అనంతరం అతన్ని చంచల్‌గూడ జైలుకు తరలించారు.

మా కోటా మాకివ్వండి

- మరాఠాల 59వ నిరసన ప్రదర్శన - లక్షలాది మందితో నిండిన ముంబై రోడ్లు
- విద్యా, ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్

న్యూఢిల్లీ, ఆగస్టు 9: ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలంటూ లక్షలాది మంది మరాఠాలు ముంబై నగర వీధులలో భారీ మౌన ప్రదర్శన నిర్వహించారు. బుధవారం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రత్యేక వాహనాలలో ముంబాయ్‌కి చేరుకున్నారు. ఉదయం 11 గంటలకు జీజామాతా ఉద్యానవనం నుంచి ప్రాంతానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మరాఠాలంతా నోటికి నల్లగుడ్డలు కుట్టుకుని తమ నిరసన ప్రదర్శనగా ఆజాద్ మైదాన్ వైపు బయలుదేరారు. నారిమాన్, ముంబై కోట తదితర వ్యాపార, వాణిజ్య ప్రదేశాలలోని మరాఠాలు రోడ్లపైకి వచ్చి విద్య, ఉద్యోగాలలో తమకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలన్నది మరాఠాల డిమాండ్. ఇప్పటికే 57 పర్యాయాలుగా రాష్ట్రంలోని మరాఠాలు మౌన ప్రదర్శలను చేస్తున్నప్పటికీ ప్రభుత్వాలు పట్టనట్లు వ్యవహరిస్తున్నాయని ఈ ప్రదర్శనకు సారథ్యం వహిస్తున్న మరాఠా క్రాంతి మోర్చా నేతలు ఆగ్రహం వ్యక్తం చేసారు. తమకు రాజకీయాలతో పనిలేదని, రాష్ట్రంలోని మరాఠాలంతా ఏకతాటిపై నడుస్తున్నారని, ప్రస్తుతం తమ డిమాండ్ రెండు వారాల్లోగా నెరవేర్చనిపక్షంలో తమ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని మోర్చానేతలు చెప్పారు. ఆజాద్ మైదాన్‌లో నిర్వహించే భారీ ప్రదర్శనకు వేలాదిమంది ప్రజలు ఛత్రపతి శివాజీ దుస్తులను ధరించి ప్రజలకోసం ప్రభుత్వం అంటూ నినాదాలు వినిపించారు. రాజకీయ పార్టీల నేతలను ఎవరినీ అనుమతించడం లేదని స్పష్టం చేయటంతో రాజ్యసభ సభ్యుడు ఛత్రపతి సంభాజీ రాజే తను పార్లమెంట్ సభ్యుడిగా ఈ సమావేశానికి రాలేదని, మరాఠాల కుటుంబంలో సాధారణ సభ్యుడిగానే వచ్చినందున తనని అనుమతించాలని సమావేశ నిర్వాహకులను కోరారు. మరోవైపు మరాఠాల పోరాటానికి తన మద్దతు ఉంటుందని బాలీవుడ్ నటుడు రితేష్ దేశ్‌ముఖ్ ట్విట్టర్‌లో ప్రకటించారు. ఏక్ మరాఠా, లఖ మరాఠా అంటూ సుప్రసిద్ధ నినాదాన్ని ఆయన ట్వీట్ చేసారు.



మతశక్తులపై ఉమ్మడి పోరాటాలు అవసరం

లాలూకు అసదుద్దీన్ సూచన

హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త: మతశక్తులను దెబ్బతీయడానికి ఉమ్మడిగా పోరాడాల్సిన అవసరం ఉందని ఎంఐఎం అధినేత, పార్లమెంట్ సభ్యుడు అసదుద్దీన్ ఓవైసి అన్నారు. బిజెపి అంతు చూసేదాక నిద్రపోనన్న లాలూ ప్రసాద్ యాదవ్ వ్యాఖ్యలపై ఓవైసీ స్పందిస్తూ ఒంటరిగా ఆ పనిచేయలేరని అన్నారు. ఇందుకు ఉమ్మడి పోరాటాలు అవసరమని అన్నారు. సీమాంచల్ రాష్ట్రాన్ని ఏరా ్పటు చేస్తే ఎంఐఎం లాలుతో కలిసిపోరాడుతుందని అన్నారు. బుధవారం ఆయన ఓ జాతీయ మీడియా సంస్థతో మాట్లాడుతూ పై విధంగా వ్యాఖ్యానించారు. 'లాలూజీ మతతత్వ శక్తులతో మీరు ఒంటరిగా పోరాడలేరు. నిజంగా వారిని అడ్డుకోవాలంటే ఆ పనిని మరింత బలంగా చేయాలి, అని లాలూ ప్రసాద్ యాదవ్‌కు సూచించారు. సీమాంచల్ రాష్ట్ర ఏర్పాటుకు లాలూ ప్రసాద్ సహకరిస్తే ఆర్జేడీతో కలిసి పనిచేసేందుకు ఎంఐఎం సిద్ధంగా ఉందని అన్నారు. బీహార్ నుంచి సీమాంచల్‌ను వేరు సేస్తే అక్కడి ముస్లింల జీవితాల్లో మార్పు వస్తుందని అసదుద్దీన్ ఆశాభావం వ్యక్తం చేశారు. 2015 బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో సీమాంచల్ ప్రాంతం నుంచి ఎంఐఎం పెద్ద సంఖ్యలో అభ్యర్థులను పోటీకి దింపిన విషయం తెలిసిందే. అప్పటి ఎన్నికల్లో మహా ఘట్‌బంధన్ (ఆర్జేడీ, జెడియూ, కాంగ్రెస్ కూటమి) విజయం సాధించి అధికారంలోకి వచ్చింది. కాగా ఇటీవల మహా ఘట్‌బంధన్ కూలిపోయింది. అందుకు కారణమైన బిజెపిపై పోరాటాన్ని ఉధృతం చేస్తానని లాలూప్రసాద్ యాదవ్ శపథం చేసిన విషయం తెలిసిందే. ఓవైసీ ప్రకటనపై లాలూ ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

వాహన రిజిస్ట్రేషన్‌లో ఆధార్ తప్పనిసరి

ఇ-చలాన్ తరహాలో రవాణా శాఖ వెబ్‌సైట్లో వాహన విక్రయ సమాచారం

హైదరాబాద్, ఆగష్టు 9 ప్రభాతవార్త: రాష్ట్రంలో వాహనాల రిజిస్ట్రేషన్, బదిలీల్లో ఆధార్ అనుసంధానం తప్ప నిసరి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటి వరకు 95 లక్షల వాహనాల్లో బదిలీలు కొనుగోలుదారు పేరుమీద బదిలీ కాకుంటే ప్రమాదాలలో బీమా వర్తిం చదని, ప్రమాదం ఒకరు చేస్తే జరిమానా బాధ్యలు మరొకరవు తున్నారు. దీంతో ఈ విషయంపై దృష్టి సారించిన రవాణా శాఖ మంత్రి డా. పట్నం మహేందర్‌రెడ్డి బుధవారం సచివాలయంలో వాహన యాజమాన్యహక్కుల బదిలీలో ఉన్న సమస్యలపై రవాణా, పోలీ సు అధికారులతో సమీక్షించా రు. ఆటోలు, లారీలకు ఫైనాన్స్ ఇస్తున్న కంపెనీలు కిస్తీ చెల్లింపు సరిలేకుంటే వాహనాలను లాక్కొని ఇతరులకు అందిస్తున్నా అధికారికం గా బదిలీ చేయని విషయం గుర్తిం చాలని, వాహనాల కొను గోలు, అమ్మకాలు, రిజిస్ట్రేషన్, బదిలీల్లో ఆధార్ నమోదు తప్పనిసరి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అమ్మకందారు అమ్మిన వాహనాన్ని బదిలీ కాకుంటే బీమా ఇబ్బందులు, రిజిస్ట్రేషన్, బదిలీ జరిమానాలు పెంపుపై అవగాహన పెంచాలన్నారు. పోలీసుల-చాలన్‌లో వాహనాల కొనుగోలు, అమ్మకం దారు ఫోన్ నెంబర్‌తో సహా వివరాలు ఉన్నట్లైతే రవాణాశాఖ వెబ్‌సైట్‌లోనూ వివరాలుండాలని సూచిం చారు. జరిమానా రోడ్డు భద్రత నిబంధనలు అతిక్రమించి వారిపై వేసే పాయింట్స్‌లో వస్తున్న ఇబ్బందులు ధిగమించాలని అన్నారు. దేశంలోని అన్నిరాష్ట్రాల కంటే ప్రమాదరేటు, మరణాలు తెలంగాణలో తక్కువ ఉన్నాయని, హైదరాబాద్‌లో ప్రమాదాలు 33% తగ్గాయని, 73% మరణాలు తక్కువగా నమోదు అయ్యాయని ప్రమాద రహిత తెలంగాణ కోసం ప్రజలకు అవగాహన కల్పిస్తూనే చట్టాలు, నిబంధనలు కఠినంగా అమలు చేద్దామని ఈ సందర్భంగా సిపి మహేందర్‌రెడ్డి వివరించారు. ఈసమావేశంలో రవాణాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సునీల్‌శర్మ, సిపి మహేందర్‌రెడ్డి, ట్రాఫిక్ డిసిపి రంగనాథ్, రవీందర్, అశోక్, జేటీసీ పాండురంగనాయక్, రఘునాథ్, డిటిసీ ప్రవీణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మతతత్వం, నిరంకుశత్వం పెరిగింది: పిసిసి చీఫ్ ఉత్తమ్



హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త: దేశంలో మతతత్వం, నిరంకుశత్వం పెరిగిపోయిందని తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ప్రజల ప్రజాస్వామ్య హక్కులు యధేచ్ఛగా కాలరాయబడుతున్నాయని చెప్పారు. దళితులు, గిరిజనులు, మైనార్టీ, మహిళలు నిత్యం అణిచివేతకు గురవుతున్నారని, వాటి పక్షాన కాంగ్రెస్ పార్టీ పోరాటాలు చేస్తుందని ఆయన తెలిపారు. 75 క్విట్ ఇండియా వేడుకల సందర్భంగా బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో పార్టీ జెండాను ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఎగురవేశారు. అనంతరం టిపిసిసి ఉపాధ్యక్షులు మల్లు రవి, కిసాన్ కాంగ్రెస్ కమిటీ ఛైర్మన్ కోదండరెడ్డి, సేవాదళ్ ఛైర్మన్ జనార్ధన్‌రెడ్డితో కలిసి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్విట్ ఇండియా దినోత్సవం సందర్భంగా పార్లమెంట్‌లో ప్రసంగం చేసిన ప్రధాని స్వాతంత్ర్య పోరాటం చేసి 14 ఏళ్ల జైల్లో ఉన్న మొట్టమొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూను ప్రస్తావించకపోవడం శోచనీయమన్నారు. క్విట్ ఇండియా ఉద్యమంలో నెహ్రూ పాత్ర మరవ లేనిదని చెప్పారు.

కెసిఆరే ప్రాజెక్టులను అడ్డుకుంటున్నారు

ప్రతిపక్షాలకు అపాయింట్‌మెంట్ ఇవ్వని సిఎం: చాడ



హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి కెసిఆరే ప్రాజెక్టులను అడ్డుకుంటున్నారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్ రెడ్డి విమర్శించారు. ముఖ్యమంత్రి ఆహంభావంతో ప్రతిపక్షాలపై అక్కసు వెళ్లగక్కుతున్నారని అన్నారు. కమ్యూనిస్టులకు కాలం చెల్లిందని మాట్లాడడం సరికాదన్నారు. కెసిఆరే చట్టాలను ఉల్లంఘించి ప్రాజెక్టులకు అడ్డంకులు సృష్టిస్తున్నారని దానిపై సమాధానం అడిగితే ప్రతిపక్షాలపై మండిపడుతున్నారని అన్నారు. దేశంలో ప్రతిపక్షాలకు అపాయింట్‌మెంట్ ఇవ్వని ఏకైక ముఖ్యమంత్రి కెసిఆరేనని అన్నారు. ముఖ్యమంత్రి స్థాయిని మరిచి మాట్లాడుతూన్నారని, గతంలో ఆయన కాంగ్రెస్ పార్టీ నుండి వచ్చిన విషయం మరచిపోవద్దన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల విషయంలో మొండి వైఖరి ఎందుకని అఃలపక్షం వేయడంలో భయమెందుకని ఆయన ప్రశ్నించారు. పాలమూరు, మేడిగడ్డ, రంగారెడ్డి ప్రాజెక్టుల విషయంలో ఆలసత్వం ఎందుకో ప్రజలకు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పాలమూరు ఎత్తిపోతల పథకంలో ఇంకా సందిగ్ధత తొలగలేదని, రాష్ట్రం విడిపోయినపుడు 94 కోట్ల వ్యయం ఉండే ప్రాజక్టులకు ఇపుడు ఇంకా దాని పరిధి పెంచారని అన్నారు. మహబూబ్‌నగర్‌లో వెయ్యి కోట్లు ఖర్చుపెడితే వేల ఎకరాలు బాగుపడుతాయని దీనిపై సర్కారుకు సూచన ఇచ్చినా స్పందన లేదని అన్నారు. కమ్యునిస్టులను విమర్శించే కెసిఆర్ స్వయంగా కమ్యూనిస్టు దేశాలలో భూ సంస్కరణలు బాగా అమలు అవుతున్నాయని స్టేట్‌మెంట్ ఇస్తున్నారన్నారు. ప్రాంతీయ పార్టీలు ప్రజలను పట్టిపీడిస్తున్నాయని, ఎర్ర జెండా లేని తెలంగాణను ఊహించలేమని కెసిఆర్ అన్న మాటలు గుర్తుకు తెచ్చుకోవాలన్నారు.

'ప్రమోషన్లలో బిసి ఉద్యోగులకు రిజర్వేషన్లు'

హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త: దేశంలోని జనాభాలో 50% బిసిలు ఉండగా, 53 లక్షల ఉద్యోగుల్లో కేవలం 3లక్షల 70వేల మంది మాత్రమే బిసీలున్నారని, ఉద్యోగ ప్రమోషన్‌లలో రిజర్వేషన్లు కల్పించి తమ ప్రాతినిధ్యం పెంచాలని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. బుధవారం ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ఓబిసి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ప్రదర్శనలో హాజరైన ఆయన మాట్లాడుతూ బిసీలకు రిజర్వేషన్లు కల్పించాలని మండల్ కమీషన్ నుండి నాచప్పన్ కమిటీ వరకు సిపార్సులు చేసినా అమలుకు నోచుకోలేదని, తక్షణం రాజ్యాంగాన్ని సవరించి ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల మాదిరిగా బిసి ఉద్యోగులకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేసారు.బిసీలపై విధించిన క్రిమిలేయర్‌ను ఎత్తివేయాలని, ఎస్సీ, ఎస్టీ యాక్ట్‌నుండి బిసిలను మినహాయించాలని, బిసి బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాల్ని డిమాండ్ చేశారు.

సిఎం హామీల అమలుకు రూ.34.30కోట్లు మంజూరు

హైదరాబాద్ ఆగస్టు 9, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి జిల్లాల పర్యటనలో భాగంగా అక్కడ వివిధ అభివృద్ధి పనులు పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ పనులను పూర్తి చేసేందుకు రూ.3430.48 లక్షలను విడుదల చేస్తూ ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ బి.పి.ఆచార్య బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 8న మేడ్చల్ జిల్లా పర్య టనలో భాగంగా లక్ష్మాపూర్, కేశవరం, మూడి చింతలపల్లి గ్రామాల్లో పనులకు హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా ఇప్పటికే లక్ష్మాపూర్, కేశవరం గ్రామాలకు కొంత మేర నిధులు విడుదల చేశారు.మిగిలిన పనుల కోసం రూ.500లక్షలను విడుదల చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే లింగాపూర్‌తండా, ముడిచింతల పల్లిలో నిర్వహించిన గ్రామసభలో ఇచ్చిన హామీల పనుల కోసం రూ.2929.94లక్షలను విడుదల సిఎం హామీల అమలుకు రూ.34.30కోట్లు మంజూ రుల చేశారు.

రెవెన్యూ శాఖలో బదలీలు

పలువురు డిప్యూటీ కలెక్టర్లకు పోస్టింగులు

హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త: రెవెన్యూ శాఖలో పలువురు అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బీఆర్ మీనా బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. వెయిటింగ్‌లో ఉన్న పలువురు డిప్యూటీ కలెక్టర్లను ఆయా జిల్లాలలో ఖాళీగా ఉన్న పదవులలో నియమించారు. ప్రస్తుతం సర్వశిక్ష అభియాన్ అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టరుగా డిప్యుటేషన్‌పై ఉన్న స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ ఎ.భాస్కరరావును అదే పదవిలో 2018 మార్చి వరకు కొనసాగడానికి అవకాశం కల్పించారు. అలాగే, పోస్టింగ్ కోసం వెయిటింగ్‌లో ఉన్న డిప్యూటీ కలెక్టర్ వి.రమాదేవిని ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ కమిషనర్ కార్యాలయంలో అసిస్టెంట్ సెక్రటరీగా, ఆర్.రెంటకల్యాణిని మైనార్టీ శాఖలో,సిహెచ్ వెంకటేశ్వర్లును మైనార్టీ శాఖలో, డిప్యూటీ కలెక్టర్ వి.రాములును మెదక్ జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్‌గా, ఆర్.దశరథను మెదక్ జిల్లా డీఆర్‌డీఏ ప్రాజెక్టు మేనేజర్‌గా ,ఎం.శంకర్‌ను మెదక్ జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారిగా నియమించారు. అలాగే, జి.ప్రభాకర్‌ను ఆదిలాబాద్ జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్‌గా, ఆర్ఎస్ చిత్రను ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు ఎస్డీసీగా, సిదం దత్తును ఆదిలాబాద్ జిల్లా మైనార్టీ వెల్ఫేర్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్‌గా, కె.శివరాంను సంగారెడ్డి జిల్లా జాతీయ పెట్టుబడులు తయారీ సంస్థ ఎస్డీసీగా, పి.ధర్మాచంద్రరెడ్డిని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా న్యాయ అధికారిగా, వి.లచ్చిరెడ్డిని మంచిర్యాల జిల్లా ఆర్డీవోగా, ఈఎస్ అనురాధను టీఎస్‌ఈడబ్లుఐస్ జనరల్ మేనేజర్‌గా, ఎన్.మధుసూధన్‌రావును పీఆర్‌డి అధికారిగా నియమిస్తున్నట్లు ఆ ఉత్తర్వులలో పేర్కొన్నారు.

బాసర అమ్మవారి విగ్రహం మాయంపై వీడని ఉత్కంఠ

- ఆలయ ప్రధాన అర్చకుడు, రుత్విక్కు సస్పెన్షన్
- సూపరింటెండెంట్ ఫిర్యాదుతో కేసు నమోదు

హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త: బాసర అమ్మవారి ఉత్సవ విగ్రహం మాయమైన వ్యవహారం రోజుకో మలుపు తిరుగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ ఘటన వెలుగు చూసి మూడు రోజులు గడుస్తున్నప్పటికీ అసలు అమ్మవారి విగ్రహం ఎక్కడ ఉంది ? అనే విషయంపై ఇంకా స్పష్టత రాలేదు. బాసర అమ్మవారి విగ్రహాన్ని ఆలయం దాటించినట్లుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆలయ ప్రధాన అర్చకుడు సంజీవ్ కుమార్, రుత్విక్కుడు ప్రణవ్ శర్మను సస్పెండ్ చేస్తున్నట్లు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఎ.ఇంద్రకరణ్‌రెడ్డి ప్రకటించారు. దీంతో పాటు ఆలయ సూపరింటెండెంట్ ఫిర్యాదు మేరకు వీరిద్దరిపై పోలీసు కేసు కూడా నమోదైంది. అయితే, బాసర అమ్మవారి ఉత్సవ విగ్రహం మాయమైన ఘటనకు సంబంధించిన విషయంపై సమగ్ర దర్యాప్తు నిర్వహించిన ఆలయ కార్యనిర్వహణాధికారి సుధాకర్‌రెడ్డి ఈ మొత్తం వ్యవహారంపై దేవాదాయ శాఖ కమిషనర్ శివశంకర్‌కు పూర్తి స్థాయి నివేదిక ఇచ్చారు. ఈ ఘటనకు బాధ్యులుగా ఆలయ ప్రధాన అర్చకుడు సంజీవ్ కుమార్, రుత్విక్కుడు ప్రణవ్ శర్మలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు. ఆలయ ప్రధాన అర్చకుడు సంజీవ్ కుమార్ వచ్చి అడిగితేనే తాను ఉత్సవమూర్తిని ఇచ్చాననీ, పూజాదికాల కోసమేనని భావించి అతనికి విగ్రహం అప్పగించినట్లు లిఃత పూర్తకంగా తెలిపారు. అయితే, అతను విగ్రహాన్ని ఆలయం దాటించిన విషయం తెలుసుకుని తిరిగి తనకు అప్పగించాలని ప్రయత్నించగా అందుకు నిరాకరించానని చెబుతున్నారు. ఇదిలా ఉండగా అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఆలయం దాటించాడన్న ఆరోపణలతో సస్పెన్షన్‌కు గురైన ఆలయ ప్రధానార్చకుడు సంజీవ్‌కుమార్ తీవ్రమైన గుండె నొప్పితో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. దేవాదాయ శాఖ అధికారులు పేర్కొంటున్న విధంగా అమ్మవారి విగ్రహం మాయం కాలేదనీ, తన ఆధీనంలోనే ఉందని సంజీవ్ కుమార్ స్పష్టం చేశారు. ఆలయ ఈవో తనపై వ్యక్తిగత కక్ష పెంచుకుని గత రెండు నెలలుగా మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆరోపించారు. అమ్మవారి విగ్రహాన్ని ఎక్కడికీ తరలించలేదనీ, ఒకవేళ అదే జరిగితే ఆలయ సిబ్బంది చూస్తారనీ, ఆలయ పరిసరాలలో ఉన్న సీసీ కెమెరాలలోనూ రికార్డు అవుతుందనీ, దీని ఆధారంగా తనపై చర్యలు తీసుకోవచ్చని స్పష్టం చేశారు. ఆలయ పర్యవేక్షకుడు తనపై చేసిన ఆరోపణలను నమ్మి ఈవో కూడా ఏకపక్షంగా తనపై చర్యలు తీసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, ఆసుపత్రిలో ఉన్న సంజీవ్‌కుమార్ ఈ వివాదం నుంచి బయటపడేందుకు తనకు పరిచయం ఉన్న రాజకీయ పార్టీల నేతలతో పైరవీలు సాగిస్తున్నట్లు సమాచారం.

ఆర్డీఎస్ పనుల వివాదాన్ని పరిష్కరించండి

కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ మంత్రులకు హారీష్‌రావు లేఖ

హైదరాబాద్ ఆగస్టు 9, ప్రభాతవార్త: రాజోలిబండ డైవర్షన్ స్కీం(ఆర్డీఎస్) పనుల వివాదాన్ని పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ఇరిగేషన్ మంత్రి హరీష్‌రావు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల ఇరిగేషన్ మంత్రులు ఎంబి.పాటిల్, దేవినేని ఉమామహేశ్వరరావుకు బుధవారం లేఖలు రాశారు. తాము చేపట్టిన ప్యాకేజీ పనులపై పలు అభ్యంతరాలు చెబుతూ అడ్డుకోవడం వల్ల ఆగిపోయాయన్నారు. వీటిని ఆపవద్దని పనుల జరిగేలా చూడాలని ఇప్పటికే చాలా సార్లు కోరామన్నారు. అభ్యంతరాలు, అవాంతరాలను చర్చించుకుని పరిష్కరించుకుందామని పేర్కొన్నారు. మీరు హైదరాబాద్‌కు వచ్చినా సరే, లేదంటే ఈ నెల చివరి వారంలో మీరే రెండుతేదీలు నిర్ణయించి ఎక్కడ సమావేశం ఏర్పాటు చేస్తే అక్కడి వచ్చి పాల్గొంటానని లేఖలో తెలిపారు.

తాగునీటి అవసరాలపై సానుకూలంగా స్పందించిన కర్ణాటక

హైదరాబాద్ ఆగస్టు 9, ప్రభాతవార్త: తాగునీటి అవసరాలకు తీర్చేందుకు కృష్ణా జలాలను విడుదల చేసే అంశంపై కర్ణాటక సానుకూలంగా స్పందించింది. హైదరాబాద్,సికింద్రాబాద్ జంటనగరాలతో పాటు నల్గొండ జిల్లాలోని ఫ్లోరైడ్ బాదిత ప్రాంతాల వారి తాగునీటి అవసరాల కోసం 15టిఎంసీల నీటిని విడుదల చేయాలని తెలంగాణ ఇరిగేషన్ మంత్రి హరీష్‌రావు కర్ణాటక ఇరిగేషన్ మంత్రి ఎంబి.పాటిల్‌కు మంగళవారం లేఖ రాసారు. ఈ లేఖను నాగార్జునసాగర్ సిఇ ఎస్.సునీల్ బుధవారం బెంగళూర్‌లో ఆ రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి పాటిల్‌ను కలుసుకుని ఆయనకు అందచేశారు. ప్రస్తుతం నాగార్జునసాగర్ ప్రాజెక్టు పుట్టంగండి నుంచి వీటికి తాగునీటిని తీసుకుంటున్నామని లేఖలో తెలిపారు. సాగర్‌లో 510అడుగుల నీటి మట్టం వరకు మాత్రమే నీటిని తీసుకునే అవకాశం ఉందని లేఖలో పేర్కొన్నారు. అయినా అవసరాల దృష్ట్యా అంతకంటే దిగువకు తోడి తీసుకుంటున్నామన్నారు.

అవినీతి తిమింగలం పట్టివేత

50వేల లంచం తీసుకుంటూ పట్టుబడ్డ పంచాయితీరాజ్ ఎఇ

మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 9, ప్రభాతవార్త: మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం మామిడిపల్లి గ్రామ పంచాయితీకి చెందిన గ్రామ పంచాయితీ భవన నిర్మాణానికి రూ. 12 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఈ భవన నిర్మాణం 2017 ఏప్రిల్ 18వ తేదీన పూర్తి కావడంతో పంచాయితీ రాజ్ శాఖకు సదరు కాంట్రాక్టర్ అప్పగించారు. అయితే ఏ కాంట్రాక్ట్ పనులు చేపట్టిన నరేందర్‌రెడ్డి, విశ్వజిత్ రెడ్డిలు జిల్లాలోని కోటపల్లి మండలం బొబ్బరిచెలక గ్రామానికి చెందిన వారు కాగా బిల్లు కోసం పంచాయితీ రాజ్ ఏ ఈ ఖుర్షీద్ అన్వర్‌కు దరఖాస్తు చేసుకున్నారు. దీంతో మొదటి విడతగా అంటే పార్ట్ వన్ బిల్లు కింద రూ. 3లక్షల 54వేల 064చెల్లించగా మిగిలిన రూ. 8లక్షల 46వేల 380బిల్లు కోసం ఎంబీ రికార్డును వివరాలతో సహా సదరు ఏఈ ఖుర్షీద్ అన్వర్‌కు అందజేశారు. ఇందుకు ఏఈ ఖుర్షీద్ అన్వర్ బిల్లు మంజూరుకు మొత్తం బిల్లుకు 6శాతం కింద రూ. 50వేల లంచం డిమాండ్ చేశారు. దాదాపు 4నెలలుగా బిల్లు రాకపోవడంతో నిత్యం తిప్పుతుండటంతో చేసేది లేక ఏఈ డిమాండ్ మేరకు రూ. 50వేల లంచం ఇచ్చేందుకు అంగీకరించారు. అయితే ఇందుకు ముందుకుగా గత్యంతరం లేక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఏసీబి అధికారులను సంప్రదించారు. ఈ మేరకు మంచిర్యాల ఐబి చౌరస్తాలోని డ్రీమ్జ్ బేకరీలో లంచం డబ్బులు తీసుకునేలా ఒప్పందం జరిగింది. కాగా అందిన సమాచారం మేరకు ఏసీబి అధికారులు బేకరి వద్దకు చేరుకొని నిరీక్షిస్తున్న సమయంలో కాంట్రాక్టర్లు నరేందర్‌రెడ్డి, విశ్వజిత్‌రెడ్డిలు ఏఈ ఖుర్షీద్ అన్వర్‌కు రూ. 50వేలు ఇస్తుండగా ఏసీబి అధికారులకు రెడ్ హ్యాండడ్‌గా దొరికారు. దాడిలో రూ. 50వేల నగదును స్వాధీనం చేసుకొని సీజ్ చేయగా నాఫ్తలిన్, హైడ్రోజన్ కెమికల్ కలిపిన నీటిని స్వాధీనం చేసుకున్నారు. ఏఈని బుధవారం ఉదయం కోర్టులో రిమాండ్ చేస్తామని ఏసీబి డీఎస్సీ పాపాలాల్ తెలిపారు. కాగా దాడుల్లో ఏసీబి డీఎస్సి బి. పాపాలాల్‌తో పాటు సీఐలు సీహెచ్ వేణుగోపాల్, పి. కాశయ్య, హెడ్‌కానిస్టేబుళ్లు మసూద్, పోశెట్టిలు పాల్గొన్నారు.

17న టిఎస్ఎంసెట్ (బైపిసి) ఫైనల్ ఫేజ్‌కు వెరిఫికేషన్

హైదరాబాద్, ఆగస్టు 9 ప్రభాతవార్త: టిఎస్ఎంసెట్ (బైపిసి) ఫైనల్ ఫేస్ అడ్మిషన్ కౌన్సెలింగ్ నోటిఫికేషన్‌ను బుధవారం విడుదల చేశారు. ఈనెల 17న సర్టిఫికేట్ వెరిఫికేషన్..18 వరకు ఆప్షన్ల నమోదుకు అవకాశం కల్పించారు. ఈనెల 20 తుది విడత సీట్ల కేటాయింపు చేయనున్నారు.

టెన్త్, ఇంటర్ దూరవిద్య పరీక్ష ఫీజుకు 16 నుంచి 21 వరకు గడువు పెంపు

హైదరాబాద్, ఆగస్టు 9 ప్రభాతవార్త: రాష్ట్రంలో టెన్త్, ఇంటర్మీడియట్ దూరవిద్య వార్షిక పరీక్షల ఫీజు గడువును తత్కాల్ కింద ఈనెల 16 నుంచి 21వ తేదీ వరకు పొడిగించినట్లు డైరెక్టర్ తెలిపారు. ఈస్కీం కింద రూ.500లను టెన్త్ పరీక్షకు.. రూ.1000 ఇంటర్‌కు అదనంగా సాధారణ ఫీజుకు కలిపి చెల్లించాలని ఆయన సూచించారు. ఇతర వివరాలకు స్థానిక స్టడీ సెంటర్లలో కోఆర్డినేటర్లను సంప్రదించవచ్చని తెలిపారు.

శ్రీరాంసాగర్ కెనాళ్ల ఆధునీకరణకు రూ.863.77కోట్లు

హైదరాబాద్ ఆగస్టు 9,ప్రభాతవార్త: శ్రీరాంసాగర్ ప్రాజెక్టుల కెనాళ్ల ఆధునీకరణకు రూ.863.77కోట్లను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ మేరకు రూ.86377.44లక్షలకు పరిపాలనా అనుమతులను ఇస్తూ ఇరిగేషన్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎస్‌కె.జోషి బుధవారం ఉత్తర్వులు జారీచేశారు. ఈ నిధులతో ఎస్సారెస్పీ ప్రధానకాలువ కాకతీయకాలువ మొదటి నుంచి చివరి వరకు(జీరో కిలోమీటర్ నుంచి 284కిలోమీటర్ వరకు) ఆధునీకరిస్తారు. ఉప కాల్వల మర్మతులు పూర్తి చేస్తారు. చివరి ఆయకట్టు వరకు నీటి ప్రవాహం ఎలాంటి ఆటంకం లేకుండా పూర్తి సామర్థ్యంతో పోయేలా పనులు చేస్తారు. ఈ కాలువ ద్వారా కరీంనగర్,వరంగల్ జిల్లాలతో పాటు నల్గొండలోని కొంత భాగం వరకు కూడా సాగు, తాగునీరందిస్తారు. అలాగే నిజామాబాద్ జిల్లాకు నీరందించే లక్ష్మి కెనాల్, ఆదిలాబాద్ జిల్లాకు నీరందించే సరస్వతి కెనాల్‌లతో సదర్‌మాట్ ఆనకట్ట నిర్వహణ పనులను ఈ నిధులతో పూర్తి చేస్తారు. ఈ పనుల పూర్తి చేస్తే ఎస్సారెస్పీ స్టేజీ-1కింద 13.70లక్షల ఎకరాలకు సాగునీరందించవచ్చని అధికారులు తెలిపారు.

తెలంగాణ ఫుడ్ కమిషన్ ఏర్పాటు

హైదరాబాద్,ఆగస్టు 9, ప్రభాతవార్త: ప్రభుత్వం రాష్ట్ర ఫుడ్ కమి షన్‌ను ఏర్పాటు చేసింది. తిరుమల రెడ్డిని కమిషన్ చైర్ పర్సన్‌గా నియ మించింది. జాతీయ ఆహార భద్రతా చట్టం 2013 ప్రకారం రాష్ట్ర ఫుడ్ కమిషన్‌ను ఏర్పాటు చేశారు. ఈ మేరకు ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. కమిషన్ సభ్యులుగా వోరగంటి ఆనంద్ (ఎస్‌సి), భానోతు సంగులాల్ (ఎస్‌టి), గోవర్ధన్ రెడ్డి (ఓసి), రంగినేని శారద (ఓసి), ఎం.భారతి (ఓసి) లను నియమించారు. చైర్ పర్సన్, సభ్యులకు పే, అలవెన్స్‌లను ఖరారు చేశారు.

పథకాలు గిరిజనులకు అందాలి'

హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త: గిరిజనులకోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు వారికి అందేలా కృషి చేస్తున్నామని గిరిజన సహకార సంస్థ (జిసిసి) చైర్మన్ మోహన్ గాంధీ నాయక్ అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా బుధవారం గిరిజన సంక్షేమ శాఖ కమిషనరేట్‌లో ఉద్యోగులు ఆదివాసి దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిసిసి చైర్మన్ మోహన్ గాంధీనాయక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆశయాలను నెరవేర్చేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో ఆయా ప్రాంతాల్లో ఉన్న గిరిజనుల తాండాలు, గూడేలు, పెంటలను దర్శించడం జరిగిందని ఈ సందర్భంగా దృష్టికి వచ్చిన గిరిజనుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని ఆయా గిరిజనులకు ప్రభుత్వ పథకాల ఫలితాలు అందేటట్లు చూస్తున్నామన్నారు. శాఖలో పనిచేస్తున్న ఉన్నతాధికారులు ఇందుకోసం నిజాయితీగా పనిచేయాలని హితువు పలికారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో ఇప్పటికే 6 శాతం ఉన్న గిరిజన రిజర్వేషన్లను 9 శాతానికి పెంచుతూ అసెంబ్లీలో తీర్మానం చేసి గిరిజన సంక్షేమం పట్ల నిబద్ధతను ప్రకటించుకున్నామన్నారు.

వార్త, హైదరాబాద్, గురువారం, ఆగస్టు 10, 2017

అక్షర్ పటేల్‌కు తుది జట్టులో స్థానంపై ఉత్కంఠ

నాకు అవకాశం ఇవ్వరా: కుల్దీప్



శ్రీలంకతో మూడో టెస్టుకి రవీంద్ర జడేజా స్థానంలో కుల్దీప్ యాదవ్‌కి స్థానం దక్కుతుందని నిన్నటివరకు ప్రచారం జరిగినా, తాజాగా మరో స్పిన్నర్ అక్షర్ పటేల్‌ని వెంటనే శ్రీలంకలో ఉన్న భారతజట్టుతో కలవమని ఆదేశాలు రావడంతో వీరిమధ్య పోటీ ఏర్పడింది. ఆస్ట్రేలియాతో ఈ ఏడాది మార్చిలో ముగిసిన చివరి టెస్టులో సుదీర్ఘ ఫార్మట్‌లోకి ఆరంగేట్రం చేసిన కుల్దీప్ యాదవ్, నాలుగు వికెట్లతో భారత్ విజయంలో క్రియాశీలకంగా వ్యవహ రించాడు. ఒక వేళ అక్షర్ పటేల్‌కు తుదిజట్టులో అవకాశం దక్కుతుందా, నాకు దక్కుతుందా అని నేను ఆసక్తిగా ఎదురుచూస్తున్నా. తొలి టెస్టు ఆడే సమ యంలో కూడా నేను ఇదే భావనకు లోనయ్యాను. ఒక వేళ ఈటెస్టుకి ఎం పికైతే నేను పడ్డ కష్టానికి ప్రతిఫలం దక్కినట్లవుతుంది. అక్షర్‌ని తీసుకుంటారా లేక నన్ను ఎం పిక చేస్తారనే విషయంపై ఇంకా స్పష్టత రాలేదు. కానీ, నేను మాత్రం నెట్స్‌లో బౌలింగ్ ప్రాక్టీస్ చేస్తున్నాను అని కుల్దీప్ యాదవ్ వివరించాడు.



కొలంబో: శ్రీలంకతో భారత్ మూడో టెస్టు ఆగస్టు 12న ప్రారంభం కానుంది. ఇప్పటికే 2-0తో సిరీస్ కైవసం చేసుకొని మూడో టెస్టు గెలిచి క్లీన్‌స్వీప్ చేయాలని భారత యోచిస్తుంది. అయితే రెండో టెస్టులో నిబంధనలు ఉల్లంఘించినందుకుగాను టీమిండియా ప్రధాన స్పిన్నర్ రవీంద్ర జడేజాపై ఐసిసి ఒక మ్యాచ్ సస్పెన్షన్ వేటు వేసిన విషయం తెలిసిందే. దీంతో మూడు టెస్టులో జడేజా స్థానంలో అక్షర్ పటేల్‌కు చోటు కల్పించినట్లు సీనియర్ సెల క్షన్ కమిటీ ప్రకటించింది. రెండో టెస్టులో శ్రీలంక బ్యాట్స్‌మెన్ పుష్పకుమార వైపు జడేజా ప్రమాదకరంగా బంతిని విసరడాన్ని అంపైర్లు తీవ్రంగా పరి గణించారు. దీంతో ఐసిసి జడేజాపై ఓ టెస్టు మ్యాచ్ నిషేధం విధించింది. దీం తో అతని స్థానంలో అక్షర్ పటేల్‌ను సీనియర్ సెలక్షన్ కమిటీ ఎంపిక చేసినట్లు బిసిసిఐ వెల్లడించింది. దీంతో చివరి టెస్టు కోసం ఎంపిక చేసిన 15మంది జట్టు సభ్యుల్లో అక్షర్ పటేల్ చోటు దక్కించుకున్నాడు. మరోవైపు కులదీప్ యాదవ్ ఇప్పటికే భారత జట్టుతో ఉన్నాడు. ఈ ఇద్దరిలో ఎవరో ఒకరికి తుది జట్టులో స్థానం దక్కనుంది. 11 మందితో కూడిన తుదిజట్టులో చోటు దక్కించుకుంటాడో లేదోచూడాలి. 23ఏళ్ల అక్షర్ పటేల్ ఇప్పటివరకు భారత్ తరుపున 30వన్డేలు, 7 టీ20లు ఆడినప్పటికీ టెస్టు ఆరంగేట్రం చేయలేదు. ముక్కోణపు సిరీస్‌లో భాగంగా దక్షిణాఫ్రికాలో జరిగిన ఫైనల్లో భారతజట్టు విజయం సాధించింది. ఈటోర్నీలో నాలుగు మ్యాచ్‌లు ఆడిన అక్షర్ పటేల్ 7 వికెట్లు తీశాడు.



కడుపునొప్పితో

కల చెదిరింది

కలుషిత ఆహారంతో ఈవెంట్లకు దూరమైన అథ్లెట్

లండన్: ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్‌లో పోటీ పడే అవకాశం రావడం ఎంతో గొప్ప. ఈ ఛాంపియన్ సిప్‌లో 100మీటర్లు, 200 మీటర్లు పరుగు ఈవెంట్లు ఎంతో ప్రత్యేకం. కేవలం 10 నుంచి 20 సెకన్లలో ముగిసిపోయే ఈ పరుగు కోసం అథ్లెట్లు ఎంతో కష్టపడుతుంటారు. పగలు, రాత్రి తేడా లేకుండా ఇందులో పాల్గొనేందుకు ఎంతగానో శ్రమిస్తుంటారు. అయితే ఈరేసుకి సిద్ధమై, అనారోగ్యం కారణంగా పోటీకి దూర మైతే ఆ బాధను వర్ణించడం కష్టం. బోట్స్‌వానాకు చెందిన అథ్లెట్ ఐజాక్ మక్వాలా పరిస్థితి ప్రస్తుతం ఇలానే ఉంది. దీంతో అతడు 200 మీటర్లు, 400 మీటర్ల పరుగు పందెంలో పోటీ పడలేకపోయాడు. మక్వాలా రేసు బరిలో ఉంటే రెండు పోటీల్లో ఉంటే పతకం సాధించేవాడని ఆదేశ క్రీడాభిమానులు భావించారు. అయితే నిర్వాహకుల నిర్లక్ష్యం కారణంగా ఎంతో విలువైన ప్రపంచ అథ్లెటిక్స్‌లో పతకాలు కోల్పోయానని మక్వాలా తీవ్ర ఆవేదన చెందుతున్నాడు. మక్వాలాతో పాటు అదే హోటల్ బస చేసిన మరో 30 మంది క్రీడాకారులు కలుషిత ఆహారం తిని అనారోగ్యం పాలయ్యారు. వీరిలో బోట్స్‌వానా, జర్మనీ, కెనడా, ఐర్లాండ్, ప్యూర్టోరికా అథ్లెట్లు ఉన్నారు. వీరిలో కొందరు పోటీలకు దూరంకాగా మరికొందరికి అనారోగ్యం పాలైన అథ్లెట్లకు ప్రస్తుతం చికిత్సని అందిస్తున్నారు.

డిప్యూటీ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన పివి సింధు



అమరావతి: భారత బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పివి సింధు బుధవారం ఆంధ్రప్రదేశ్‌లో డిప్యూటీ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. బుధవారం ఉదయం 11గం.లకు విజయవాడలోని గొల్ల పూడిలో ఉన్న సిసిఎల్‌ఎ కార్యాలయానికి చేరుకున్న సింధు ఉద్యోగంలో చేరుతున్నట్లు కమి షనర్‌కు రిపోర్ట్ చేశారు. అనంతరం ఐఎఎస్ అధికారి జగన్నాథం సమక్షంలో డిప్యూటీ కలెక్టర్‌గా సింధు సంతకం చేశారు. ఈసందర్భంగా సింధుకు సిసిఎల్‌ఎ ఉద్యోగులు ఘన స్వాగతం పలికారు. అయితే, ఆమెకు ఎలాంటి పనులు అప్పగిస్తారనేది ఇంకా తెలియాల్సి ఉంది. కొద్ది రోజుల్లోనే దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. రియో ఒలింపిక్స్‌లో భారత్‌కు రజత పతకం సాధించిన సింధుకు ఏపి ప్రభుత్వం గ్రూప్-1 ఉద్యోగం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇటీవలే సింధును డిప్యూటీ కలెక్టర్‌గా నియమిస్తూ సిఎం చంద్రబాబు నాయుడు నియామక పత్రాన్ని కూడా అందజేసిన సంగతి తెలిసిందే. అయితే బుధవారం మంచిరోజు కావడంతో సింధు విధుల్లో చేరింది. డిప్యూటీ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన సింధు మీడియాతో మాట్లాడారు. డిప్యూటీ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తనకు మద్దతుగా నిలిచిన ఇరు రాష్ట్రాల సిఎంలకు సింధు కృతజ్ఞతలు తెలిపారు. గోపిచంద్ అకాడమీలో మంచి శిక్షణ పొందుతున్నానని, రాబోయే ప్రపంచ ఛాంపియన్ షిప్స్‌లో బాగా ఆడి విజయం సాధిస్తానని సింధు తెలిపారు.

బోల్ట్ ఫ్లాపయినా జమైకాకు స్వర్ణం



లండన్: ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్‌లో స్ప్రింట్ కింగ్ ఉసేన్ బోల్ట్ నిరాశ పరిచినా మహిళా స్ప్రింటర్ ఎలైన్ థాంప్సన్ ఫ్లాపయినా, జమైకా స్వర్ణం సాధించింది. బోల్ట్, థాంప్సన్ షోతో తీవ్ర నిరాశకు గురైన జమైకా క్రీడాభి మానులకు ఒలింపిక్ ఛాంపియన్ ఒమర్ మెక్‌లాడ్ ఉత్తేజాన్నిచ్చాడు. 110మీటర్ల హార్డిల్స్‌లో మెక్‌లాడ్ స్వర్ణం సాధించి జమైకా పసిడి ఖాతాను తెరిచాడు. మెక్‌లాడ్ 13.04సెకన్లలో లక్ష్యాన్ని చేరుకుని స్వర్ణం దక్కించుకున్నాడు. రష్యా అథ్లెట్ సెర్జీ షుబెం కోవ్ 13.14 సెకన్లలో గమ్యాన్ని చేరుకుని రజతం సాధించాడు. ఇక హంగేరి స్ప్రింటర్ బలాజస్ బాజి (13.28 సెకన్లు) కాంస్యం సాధిం చాడు. కాగా, 2011 ఛాంపి యన్‌షిప్ 100మీటర్ల పరుగును మినహాయిస్తే 2008 ఒలింపిక్స్ నుంచి ఏ ప్రపం చస్థాయి టోర్నీలోనూ ఉసేన్ బోల్ట్ స్వర్ణం కోల్పోలేదు. అయితే ప్రస్తుత ప్రపంచ అథ్లెట్ ఛాంపియన్‌షిప్ 100 మీటర్ల పరుగుతో మాత్రం కాంస్యానికి పరిమిత మయ్యాడు. అతడితో పాటు మహిళల 100 మీటర్ల పరుగులో ఫేవరెట్ అయిన ఎలైన్ థాంప్సన్ సైతం స్వర్ణం సాధించలేకపోయింది. దీంతో జమైకా అభిమా నులు తీవ్ర నిరాశకు గురయ్యారు. ఎప్పుడూ ప్రపంచ ఛాంపియన్‌షిప్ ఆరంభంలోనే పసిడి పతకాలతో పట్టికలో ముందుండే జమైకా ఈసారి వెనుక బడిపోయింది. అయితే ఎట్టకేలకు ఒమర్ మెక్‌లాడ్ జమైకాకు పసిడి దాహం తీర్చాడు.

నాకు డబ్బులివ్వండి: అజహారుద్దీన్



న్యూఢిల్లీ: తనకు పరిహారం, బాకీలు చెల్లిం చాలని హైదరాబాదీ క్రికెటర్, టీమిండియా మాజీ సారథి మహ్మద్ అజారుద్దీన్ బిసిసిఐని కోరినట్లు సమాచారం. బిసిసిఐ తాత్కాలిక అధ్యక్ష, కార్యదర్శులు సికె ఖన్నా, అమితాబ్ చౌదరీ, బిసిసిఐ పాలక బృందానికి అజహర్ లేఖ రాసినట్లు తెలుస్తోంది. మాజీ సారథులకు అందజేస్తున్న ఏక కాల ప్రయోజనం, తనకు చెల్లించాల్సిన ఇతర మొత్తాలతో చెల్లించాల్సిన పరిహారం ప్యాకేజీని పరిశీలించాలని కోరారు. మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణలను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు 2012లో కొట్టేసినా అతడిపై బోర్డు నిషేధం తొలగించలేదు. ఈ కారణంగానే హైదరాబాద్ క్రికెట్ సంఘం ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆయన్ను రిటర్నింగ్ అధికారి నిరాకరించారు. అజహార్ వినతిని బిసిసిఐ సర్వసభ్య సమావేశంలో చర్చిస్తామని సీనియర్ అధికారి ఒకరు సమాచారం అందించారు. హైకోర్టు ఊరట నిచ్చిన తర్వాత అజహర్‌కు వ్యతిరేకంగా బోర్డు కోర్టు మెట్లక్కలేదని అంటే ఆయనపై నిషేధం దాదాపుగా లేనట్లేనన్నారు. అజహర్‌కు పరిహారం చెల్లించే అవకాశాలున్నాయని పేర్కొన్నారు.

పాకిస్తాన్ క్రికెట్ బోర్డు అధ్యక్షుడిగా నజామ్ సేథీ



కరాచి: పాకిస్తాన్ క్రికెట్ బోర్డు అధ్యక్షుడిగా నజామ్ సేథీ ఎన్నికయ్యారు. నేటి నుంచి ఆయన మూడు సంవత్సరాల పాటు ఈ పదవిలో కొనసాగనున్నారు. షహర్యార్ ఖాన్ స్థానంలో సేథీ బాధ్యతలు చేపట్టారు. ఈరోజు ఉదయం నిర్వహించిన సమావేశంలో పిసిబి బోర్డు గవర్నర్లు సేథీని కొత్త అధ్యక్షుడిగా ఎన్నుకున్నట్లు వెల్లడించారు. సేథీ నియామకం పట్ల పలువురు మాజీ పాక్ ఆటగాళ్లు సంతృప్తి వ్యక్తం చేశారు. పాకిస్తాన్ క్రికెట్ లీగ్‌ను విజయవంతం చేయడంలో సేథీ కీలక పాత్ర పోషించారని వసీం అక్రమ్ తెలిపాడు. అధ్యక్ష పదవికి సేథీ పేరును ఆ దేశ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ నామినేట్ చేశారు. అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం సేథీ...షరీఫ్‌కి ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటివరకు బోర్డులో గవర్నర్‌గా ఉన్న సేథీ స్థానంలో అరీఫ్ ఇజాజ్ వచ్చి చేరాడు.

క్రికెట్‌లో వింత...బంతి వికెట్లను తాకినా బెయిల్ పడలేదు



న్యూఢిల్లీ: కరేబియన్ సూపర్ లీగ్ టీ20 టోర్నీ ఆసక్తికరంగా సాగుతోంది. టోర్నీలో భాగంగా ట్రిన్‌బాగో నైట్ రైడర్స్-సెయింట్ లూసియా స్టార్స్ మధ్య మంగళవారం జరిగిన మ్యాచ్‌లో ఓ ఆశ్చర్యకరమైన సన్నివేశం చోటు చేసుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన నైట్ రైడర్జ్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 120 పరుగులు చేసింది. 121 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన స్టార్స్ జట్టు తడబడటంతో నైట్‌రైడర్స్ జట్టు 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. స్టార్స్ జట్టు బ్యాటింగ్ చేసే క్రమంలో 7వ ఓవర్‌లో స్పిన్నర్ క్యారీ పెర్రీ వేసిన బంతిని ఆండ్రూ ఫ్లెచర్ ఎదుర్కొన్నాడు. ఆ బంతి బ్యాట్‌కి తాకకుండా నేరుగా వెళ్లి వికెట్లను తగిలి బౌండరీ లైన్ తాకింది. కానీ బెయిల్స్ కింద పడలేదు. బంతి తాకి వికెట్లకు అమర్చిన లైట్లు వెలిగినప్పటికీ బెయిల్స్ కింద పడకపోవడంతో ఆటగాళ్లు అభిమానులు ఆశ్చర్యానికి గురయ్యారు. ఫ్లెచర్ మాత్రం తాను ఔట్ కాలేదని ఊపిరి పీల్చుకున్నాడు. ఆ నాలుగు పరుగులకు అంపైర్ లెగ్ బైస్‌గా ప్రకటించాడు. ఇందుకు సంబంధించిన వీడియోను నిర్వాహకులు సోషల్ మీడియా ద్వారా అభిమానులతో పంచుకున్నారు.

చట్టబద్ధ బెట్టింగ్ బాగుంటుందా: అభిప్రాయాలు కోరుతున్న న్యాయ కమిషన్



ముంబయి: ఇండియాన్ ప్రీమియర్ లీగ్ కొత్త సీజన్ ప్రారంభం అవు తుందంటే చాలా దేశవ్యాప్తంగా క్రికెట్ సందడి మొదలవుతుంది. దాంతో పాటే బెట్టింగ్; గ్యాంబ్లింగ్ భూతాలు కోరలు చాస్తాయి. ఇలాంటి మోసాల్లో చిక్కుకొని కొన్ని వేల కుటుంబాలు ఆర్థికంగా చితికిపోయాయి. కొందరు తమ ప్రాణాలే బలిచ్చారు. ఈనేపథ్యంలో దేశంలో బెట్టింగ్ చట్టబద్ధం చేయడంపై అభిప్రాయాలు తెలియజేయాలని భారత న్యాయ కమిషన్ రాష్ట్ర క్రికెట్ సంఘాలను కోరింది. భారత్‌లో బెట్టింగ్ చట్టబద్ధం చేయడానికి గల అవకాశాలు అధ్యయనం చేయాలని న్యాయ కమిషన్‌ను సుప్రీం కోర్టు ఆదే శించిన నేపథ్యంలో మెంబర్ సెక్రటరీ డాక్టర్ సంజయ్ సింగ్ ఆయా సంఘాలకు లేఖలు రాశారు. బెట్టింగ్ చట్టబద్ధం చేయడంపై మీ అభిప్రాయాలు, సూచనలు, పరిశీల నలు ఉపయోగపడతా యని సంజయ్ సింగ్ లేఖలో పేర్కొన్నారు. బెట్టింగ్,గ్యాంబ్లింగ్ స్వభావాలను పరిశీలించి వాటిని నిబంధనలు రూపొందించడంలో రాష్ట్రసంఘాల అభిప్రాయాలు విలువై నవిగా ఉపయోగపడతాయన్నారు. భారత్‌లో ఎక్కువగా క్రికెట్‌పైనే బెట్టింగ్ జరుగుతోంది. ఐపిఎల్ జరుగుతున్నప్పుడు ప్రభుత్వం, బిసిసిఐ, ఐపిఎల్ నిర్వాహక బృందం, పోలీసులకు బెట్టింగ్ తలనొప్పిగా మారుతున్న సంగతి తెలిసిందే.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/15-17 **Air Surcharge:** Delhi : 40 Ps.